

అనుదినం జనస్వరం

నవతెలంగాణ

ఉమ్మడి నల్లగొండ జిల్లా


సమగ్ర తెలుగు దినపత్రిక

ADVT Feature

పేజీలు : 8 | గురువారం 10 ఆగస్టు 2023 | ప్రత్యేక అనుబంధం



మనసున్న మహరాజు



పైళ్ల శేఖరుడు

- భువనగిరిలో సాధించిన ప్రగతి • అభివృద్ధియే మా గెలుపునకు నాంది
- నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం • నేడు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి జన్మదినం

మనసున్న మహరాజుగా భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ప్రజల గుండెల్లో తనదైన ముద్ర వేసుకున్నారు. ప్రజాప్రతినిధే కాకుండా ఆపదలో ఉన్న వారిని, పేదలకు తానున్నాన్నంటూ ఆర్థిక చేయూతనిస్తూ ఆపద్బాంధవుడిగా ఆదుకుంటున్నారు. నిత్యం పల్లెల్లో పర్యటిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తూ ప్రజల మనిషిగా గుర్తింపు తెచ్చుకున్నారు. అధిక నిధులు తీసుకొచ్చి భువనగిరి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి వైపు తీసుకెళ్తున్నారు. ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా నవతెలంగాణ ప్రత్యేక కథనం...

మిగతా2లో



మనసున్న మహారాజు పైళ్ల శేఖరుడు





నవతెలంగాణ - భువనగిరి

భువనగిరి ఒకప్పుడు కరువు ప్రాంతంగా ఉండేది. ప్రస్తుతం కోనసీమ మాదిరిగా తయారైంది. తాగునీరుకు ఎలాంటి ఇబ్బందులు నియోజకవర్గంలో ఎక్కడ కూడా కనబడడం లేదు. ఫ్లోరైడ్ సమస్య పరిష్కారం కోసం తీసుకొచ్చిన మిషన్ భగీరథ పనులు పూర్తయ్యాయి. గ్రామ గ్రామాన ప్యూరిఫైడ్ వాటర్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు .సాగునీరుకు 90శాతం పనులు పూర్తయ్యాయి 10శాతం పూర్తయితే ఈ నియోజకవర్గంలో అడుగడుగున నీటి వనరులు కనబడుతుంటాయి. మిషన్ కాకతీయ వల్ల చెరువుల్లో పూడికలు తీయడంతో పాటు







కట్టల మరమ్మత్తు చేయడంతో చెరువులన్నీ నిండుకుండలా తయారయ్యాయి .మూసీ కాలుష్యం ప్రక్షాళన జరిగితే ఈ నియోజకవర్గంలో సమస్య అంటూ ఉండదు. స్వాతంత్ర్యం వచ్చినప్పుటి నుండి ఈ ప్రాంతం వివక్ష గురై సాగు, తాగునీరుకు ప్రజలు, రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నేడు నియోజకవర్గం అభివృద్ధి వైపు వేగంగా అడుగులు వేస్తోంది. భువనగిరి నియోజకవర్గ అభివృద్ధిలో స్థానిక ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి చొరవ మనకు స్పష్టంగా కనబడుతోంది. కరోనా సమయంలో అవసరమైన ప్రతి ఒక్కరికీ ఎమ్మెల్యే



సొంత ఖర్చులతో బియ్యం, పౌష్టికాహారం మెడిసిన్ కిట్టు ఇచ్చి వైద్య సేవలు వేగవంతంగా అందే విధంగా కృషి చేశారు. ఆక్సిజన్ సొంత ఖర్చులతో కొనుగోలు చేసి ప్రజలకు అందించిన నాయకుడు పైళ్ల శేఖర్ రెడ్డి. . రైతు బంధు, రైతు బీమా , దళిత బంధు, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలతో పాటు రోడ్లు, నీటిపారుదల మౌలిక సదుపాయాల కల్పనలో యాదాద్రి జిల్లాలో భువనగిరి నియోజకవర్గం అభివృద్ధి వైపు పయనిస్తోంది. అత్యంత నిరుపేదలైన కుటుంబాలలో ఎవరైనా మృతి చెందితే వారికి దహన సంస్కారాల నిమిత్తం రూ.5వేల ఆర్థిక సహాయం అందిస్తున్నారు. సీఎం కసీఆర్ నిర్దేశాల మేరకు, జిల్లా మంత్రి జగదీశ్‌రెడ్డి సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లోనూ అగ్రభాగన నిలబెట్టడానికి తన శాయశక్తుల కృషి చేస్తూ ప్రజలకు అండగా ఉంటూ ముందుకు పోతున్నారు .

నియోజకవర్గంలో నీటిపారుదల .

నృసింహ సాగర్ కింద భువనగిరి నియోజకవర్గం లో 312 చెరువులు నింపడంతో పాటు 23 వేల ఎకరాలకు ఆయకట్టుకు నీరు అందుతాయి. హై లెవెల్ మెయిన్ కెనాల్ ద్వారా నీటి పారుదల జరుగుతుంది. సొంత నిధులతో మూసి ప్రాంతంలో గుర్రపు డెక్క ఆకులను తొలగించారు.

మౌలిక సదుపాయాలు.

నియోజకవర్గంలో 271.21 కిలోమీటర్లు నూతన రోడ్లు వేశామన్నారు. 8762.60 కోట్లు ఖర్చు చేశారు. భువనగిరి పట్టణం తో పాటు పోచంపల్లి పట్టణం రోడ్డు వెడల్పు పనులు పూర్తి అయ్యాయి . వలిగొండ పట్టణంలో రోడ్డు వెడల్పుకు నిధులు మంజూరయ్యాయి

జిల్లా కేంద్రమైన భువనగిరి అభివృద్ధి

మున్సిపాలిటీలలో రాష్ట్రంలోనే అభివృద్ధి కలిగిన మున్సిపాలిటీగా అగ్రభాగాన నిలబెట్టడానికి కృషి చేస్తున్నారు. అభివృద్ధిని రాష్ట్ర అసెంబ్లీలోనే కేటీఆర్ ప్రస్తావించిన విషయం అందరికి తెలిసిందే. రూ. 20 కోట్లతో జిల్లా కేంద్రంలో రోడ్డు వెడల్పు పనులు నిర్వహించారు. 91 లక్షలతో పార్కుల అభివృద్ధి. రైతు బజార్ విస్తరణ, సమీకృత మోడల్ మార్కెట్ యార్డు, వైకుంఠధామాల అభివృద్ధి .జిల్లా కేంద్రం ఆస్పత్రిలో డయాలసిస్ కేంద్రం, ఫిజియోథెరపీ, నవజాత శిశువుల కేంద్రం ఏర్పాటు అయ్యింది. ప్రభుత్వ ఆసుపత్రిలో గతం కంటే ఎక్కువగా కాన్పులు జరుగు తున్నాయి. బస్తీ దవఖాన్లు ఏర్పాటు చేశారు. ఎన్నో ఏండ్లుగా ఉన్న అర్బన్ కాలనీ సుమారు రెండు కోట్లతో రోడ్డు పనులు, రైల్వే స్టేషన్ పక్కన ఉన్న అండర్ గ్రౌండ్ బ్రిడ్జి ప్రజల ప్రయాణాలకు పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. 6,7 వార్డులలో ఇండ్ల మీద ఉన్న 11 కెవి హై టెన్షన్ వైర్లను తొలగించారు. భువనగిరి పెద్ద చెరువు ,రాయగిరి చెరువు, సుందరీకరణ జరిగింది. మెట్ల బావికి పునర్ వైభవం తీసుకొచ్చారు. అర్హులైన లబ్దిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించారు. మిగిలిన వారికి కలిగిన 75 గజాల ఇండ్ల స్థలాలు ఇప్పించడానికి కృషి చేస్తున్నారు ..ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకం కింద నివాస స్థలాలు ఉన్న వారికి 3 లక్షల రూపాయల నగదును అందించేందుకు కృషి చేస్తున్నారు . భువనగిరి మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలో మురుగు కాలువలు, అందమైన సీసీ, బీటీ రోడ్లు, కల్వర్ట నిర్మాణం జరుగుతుందన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు కూడా పూర్తయ్యే దశలో ఉన్నాయి. ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా స్థలాన్ని అభివృద్ధి చేశారు. మిగితా ఆయ క్రీడా మైదానాలు (కోర్ట్ లను) త్వరలోనే పూర్తవుతాయి.

బీబీనగర్ మండలంలో అభివృద్ధి

బీబీనగర్ పారిశ్రామిక ప్రాంతంలో రోడ్లు డ్రైనేజీ కోసం అధిక నిధులు ఖర్చు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మూడవ దశ మెట్రో ట్రైన్ ను ఉప్పల్ నుండి బీబీనగర్ వరకు ప్రణాళిక రూపొందించి అందుకు సంబంధించిన నిధులను మంజూరు చేయించడంలో తన వంతు పాత్ర పోషించారు. బీబీనగర్ చెరువును పటిష్టం చేయడం సుందరీకరణ చేయడం . ఎయిమ్స్ లో వైద్యం పూర్తిస్థాయిలో అందే విధంగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తున్నారు.

పోచంపల్లి అభివృద్ధి

పోచంపల్లి రోడ్డు వెడల్పు తో పాటు మూసి కాలువ ద్వారా చివరి భూముల వరకు నీరు అందేటట్లు చేశారు.. పోచంపల్లి చెరువును త్వరలోనే సుందరీకరణ . నియోజకవర్గంలో అతిపెద్ద పర్యాటక కేంద్రంగా పోచంపల్లిని మరింత అభివృద్ధి చేశారు. చేనేత పరిశ్రమ కోసం అత్యాధునిక సాంకేతిక సహాయం రాష్ట్ర ప్రభుత్వం ద్వారా తీసుకువచ్చారు. ప్రముఖ దేవాలయాలకు రోడ్లు మౌలిక సదుపాయాలు కల్పించారు. పరిశ్రమల కాలుష్యం ద్వారా చెరువులు కలుషితం కాకుండా చర్యలు చేపట్టాం. వలిగొండ పట్టణ అభివృద్ధి మండలంలో పూర్తిస్థాయిలో సాగునీరు అందించడానికి కృషి చేశామన్నారు.

అభివృద్ధి మాత్రమే మమ్మల్ని గెలిపిస్తుంది .
ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధి మమ్మల్ని తిరిగి గెలిపిస్తుందని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా కళ్యాణ లక్ష్మి, రైతు బీమా, నేతన్న భీమా, షాదీ ముబారక్, దళిత, బీసీ, మైనార్టీ బంధు పథకాలను, వికలాంగులకు 4000 పింఛను తీసుకొచ్చారన్నారు. బిడ్డ కడుపులో పడిన దగ్గర నుండి మొదలుకుంటే వృద్ధుల వరకు ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తున్న



సర్కార్ కేసీఆర్ అన్నారు. 60 ఏళ్లలో కనిపించని అభివృద్ధి పదేళ్లలో రెండింతలు చేసిన ప్రభుత్వాన్ని మళ్ళీ ఎన్నుకుంటారని ఆశాభావం వ్యక్తపరిచారు. తను భువనగిరి నియోజకవర్గం లోని భువనగిరిలో పార్కులు రోడ్లు మురుగు కాలువలు సాగు, తాగునీరు చెరువు కట్టల ఆధునీకరణ, మూసి కాల్వ పై బ్రిడ్జి, ఏరియా ఆసుపత్రిలో డయాలసిస్ కేంద్రం, నవజాత శిశు కేంద్రంఏర్పాటు చేసిన ఘనత తమదేనన్నారు. కరోనా కష్టకాలంలో సొంత ఖర్చులతో ప్రజలకు అండగా నిలబడ్డానని తెలిపారు. భువనగిరి మండలం బస్వాపురం గ్రామంలోని నరసింహ ప్రాజెక్టు సాగునీరు సమస్య పరిష్కారంతోపాటు భవిష్యత్తులో అందమైన పర్యాటక కేంద్రంగా మారనున్నదని తెలిపారు.





ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేశా

- నాగిరెడ్డి పల్లి గ్రామ సర్పంచ్ జక్క కవిత రాఘవేందర్‌రెడ్డి

నవతెలంగాణ -భువనగిరి రూరల్

భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సహకారంతో నాగిరెడ్డిపల్లి గ్రామాన్ని అన్ని రంగాలలోనూ అభివృద్ధి చేశామని ఆ గ్రామసర్పంచ్ జక్క కవిత రాఘవేందర్‌రెడ్డి తెలిపారు.ముఖ్యంగా గ్రామంలో మురుగునీరు రోడ్లమీద ప్రవహించకుండా, అండర్‌గ్రౌండ్ డ్రయినేజీ పనులు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చేశామని తెలిపారు. వర్షాకాలం పడితే చిత్తడిగా ఉండే గ్రామాలలోని వీధులలోని రోడ్లను సీసీ రోడ్డు వేసి ప్రజల ఇబ్బందులను తీర్చినట్టు తెలిపారు. గ్రామంలో చీకటి పడితే ఇబ్బందులు కాకుండా వీధిదీపాలు ఏర్పాటు చేశామని తెలిపారు.



గ్రామం జనాభా వివరాలు

నాగిరెడ్డిపల్లి గ్రామంలో 1456 మంది జనాభా ఉండగా పురుషులు 802, మహిళలు 654, మొత్తం ఓటర్లు 1162 మంది, పురుష ఓటర్లు 564, మహిళా ఓటర్లు 508 ఉన్నారు..

గ్రామ అభివృద్ధి కార్యక్రమాల వివరాలు

గ్రామంలో రూ. 80 లక్షలతో సీసీరోడ్ల నిర్మాణం, హెచ్ఎండీఏ నిధులు రూ.45 లక్షలతో అండర్‌గ్రౌండ్ డ్రయినేజీ నిర్మాణం, గ్రామంలో 10 లక్షల రూపాయలతో దేవాలయాల చుట్టూ సీసీ రోడ్లు వేయించినట్టు తెలిపారు.చెత్త సేకరణకు 9.5 లక్షలతో ట్రాక్టర్ ట్రాలీ ట్రాక్టర్‌ను కొనుగోలు చేశామని తెలిపారు.శ్మశానవాటికను రూ.12.6 లక్షలతో నిర్మాణంచేపట్టామని,ఆమ్లేట్ గ్రామం ఏంబావి వద్ద 20 లక్షలతో శ్మశానవాటిక ఏర్పాటుకు నిర్మాణపనులు కొనసాగుతున్నట్టు తెలిపారు.రూ.2.5 లక్షలతో సెగ్రిగేషన్‌షెడ్ ఏర్పాటు, రూ.2.5 లక్షలతో ఏంబావి వద్ద క్రీడాప్రాంగణం ఏర్పాటు, ఎమ్మెల్యే సీడీపీ నిధులతో జక్కలబావి వద్ద రూ.44వేలతో 1.5 హెచ్‌పీ మోటార్ ఏర్పాటు, రూ.10 లక్షలు ఎమ్మెల్యే నిధులతో కమ్యూనిటీహాల్ నిర్మాణం, రూ.6 లక్షలతో ప్రతి స్తంభానికి ఎల్ఈడీ లైట్లు ఏర్పాటు చేశామని తెలిపారు. జెడ్పీటీసీ నిధులు రూ.2లక్షలతో వాటర్‌ట్యాంక్ రిపేర్ చేయించామన్నారు.ఎస్‌డీఎఫ్ నిధులు రూ.25 లక్షలతో రూ.18 లక్షలు ఏంబావి వద్ద శ్మశాన వాటిక నిర్మాణం, రూ.7 లక్షలతో హై టెన్షన్ వైర్ల తొలగింపు కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. నాగిరెడ్డిపల్లి గ్రామం, ఏంబావికి వేరువేరుగా పల్లెప్రకృతివనాల ఏర్పాటు, నర్సరీలో మొక్కల పెంపకం, ప్రకృతివనంలో 2,21,368 రూపాయలతో బోరు మోటర్ ఏర్పాటు తో పాటుగా 3 లక్షలా 26 వేలా 655 రూపాయలతో పల్లె ప్రకృతివనం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు, 4 లక్షలా 17,543 రూపాయలతో గ్రామపంచాయతీ కార్యాలయానికి ప్రహరీ కూడా వాష్‌రూమ్‌లను ఏర్పాటు చేశామని తెలిపారు.

సంక్షేమ పథకాలు వివరాలు

గ్రామంలో రైతుబంధు లబ్దిదారులు 291 మంది ఇప్పటివరకు 3 కోట్లా98 లక్షలా270 రూపాయలు జమయ్యాయని తెలిపారు.రైతుబీమా లబ్దిదారులు ఆరుగురికి రూ.30 లక్షలు జమైనట్టు తెలిపారు. ఆసరా పెన్షన్లు లబ్దిదారులు 155 మందికి గాను ఓల్డ్ ఏజ్ పెన్షన్ 60 మంది, వీడియో పెన్షన్ 55 మంది, వికలాంగుల పెన్షన్ 27, గీత పెన్షన్ ఎనిమిది మంది, ఒంటరి మహిళలు 4, వీవర్స్ ఒకరి చొప్పున మొత్తం ఒక నెలకు 3,39,480 అందిస్తూ ఏడాదికి 40 లక్షలా 73,760 రూపాయలు సంక్షేమపథకాలు అందజేస్తున్నామని తెలిపారు.

కళ్యాణ లక్ష్మి లబ్ధిదారుల వివరాలు 16 మంది..(2019-20)

కాసాని జ్యోతి రూ.1.16 లక్షలు, పిన్నపురాళ్ల రాయల్, ఎలిమినేటి మాధురి, పాకాల శిరీష, కోళ్ల హరి మౌనిక, గాదేమౌనిక, రాళ్లబండి మౌనిక, షేక్ అమీషా, పిన్నపురాళ్ల షర్మిల, సుక్కదీప, ఎడ్ల రజిని, బోయ గిత, ఎలిమినేటి శ్రీలక్ష్మి, కళ్యాణ్ యాదగిరి, చుక్క సంధ్యారాణి, కాసాని దేవి మొత్తం 16 మందికి గాను 16 లక్షలా ఒక వెయ్యి 856 రూపాయలు అందజేశామని తెలిపారు.కేసీఆర్ కిట్టు లబ్దిదారులు 46 మందికి అను ఇప్పటివరకు 5 లక్షలా 75 వేల రూపాయలు అందించినట్టు తెలిపారు. గ్రామంలో ఉన్న రేషన్‌కార్డుల సంఖ్య 336, లబ్దిదారులు 955 మందికి సంక్షేమ ఫలాలు సీఎం కేసీఆర్, భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సహకారంతో అందిస్తున్నట్లు తెలిపారు.

పచ్చదనం కోసం మొక్కలు పెంపకం...

హరితహారం కార్యక్రమంలో భాగంగా హరిత తెలంగాణ లక్ష్యంగా పైళ్ళ శేఖర్‌రెడ్డి సహకారంతో గ్రామంలో మొక్కలు పెంచామని తెలిపారు.

ప్రజల మనిషి పైళ్ల

- ప్రజా సమస్యలపై నిరంతరం దృష్టి
- కౌన్సిలర్,బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు- ఏవీ కిరణ్ కుమార్

నవతెలంగాణ-భువనగిరి

ప్రజా సమస్యలను పరిష్కారమే ధ్యేయంగా నిరంతరం బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం విశేషంగా కృషి చేస్తూ ప్రజలచే శేఖరన్నగా పేరుగాంచిన భువనగిరి ఎమ్మెల్యే భువనగిరి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు అభిరాళంగా కృషి చేస్తున్నారు.నియోజకవర్గంలోని భువనగిరి, వలిగొండ, బీబీనగర్, పోచంపల్లి మండలాలతో పాటు భువనగిరి పట్టణంలోని అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో వారి సమస్యలను తెలుసుకుంటూ ఎప్పటికప్పుడు పర్యటించి ఆ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నారు.1952లో ఏర్పడ్డ భువనగిరి మున్సిపాలిటీ ఎవరూ ఊహించని విధంగా రోడ్డు వెడల్పు కార్యక్రమం చేపట్టడంతో పాటు రోడ్డు మధ్యలో బటర్ఫ్లై లైట్లు ఏర్పాటు చేసి సుందరంగా తీర్చిదిద్దిన ఘనత ఎమ్మెల్యేగారిది .గ్రామీణ ప్రాంతాలకు మూసీ సాగునీరు అందించేందుకు సొంత నిధులు ఖర్చు చేశారు.పట్టణాలలో గ్రామాలలో మౌలిక సౌకర్యాల కల్పన కోసం రోడ్లు,విద్యుత్,డ్రయినేజీలు, సాగు, తాగునీరు అందించేందుకు నిరంతరం పాటుపడుతున్నారు. భువనగిరి మండలంలోని బస్వాపూర్ గ్రామంలో యాదగిరి నర్సింహ ప్రాజెక్ట్ పనులు సందర్భంగా భూ నిర్వాసితులకు భువనగిరి పట్టణం సమీపంలోనే నూతన గ్రామాన్ని అధునాతన వసతులతో నిర్మించడానికి కృషి చేస్తున్నారు.ఇప్పటికే భూ నిర్వాసితులకు లక్కీ డ్రా ద్వారా ఇండ్ల పట్టాలు కేటాయించడంతో పాటు వారికి రావలసిన ప్రభుత్వ సహాయం అందజేశారు. పలు ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరు చేయించారు. పట్టణాన్ని గ్రీన్ సిటీగా మార్చేందుకు రోడ్డు వెడల్పు కార్యక్రమం చేయడంతో పాటు ఇరువైపులా మొక్కలు నాటించారు. పార్కుల అభివృద్ధి జరిగింది.పట్టణంలో ఇండోర్ స్టేడియం అభివృద్ధి చేశారు. క్రీడాకారుల కోసం భువనగిరి జూనియర్ కళాశాల స్థలాన్ని అభివృద్ధి చేశారు. భువనగిరి గుట్ట అభివృద్ధి కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి నిధులు కేటాయింపుకు కృషి చేశారు.భువనగిరి రాయగిరి చెరువులను అభివృద్ధి చేయడంతో పాటు భువనగిరి గుట్టను పర్యాటకకేంద్రంగా దిద్దుతూ ముందుకు పోతున్నారు.ప్రభుత్వం మిత్రులతో పాటు సొంత నిధులను నియోజకవర్గంలో ఖర్చు చేసి వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేశారు.మూసీ కాలువ పొడిగింపునకు నిధులు ఖర్చు చేశారు. పట్టణంలో బస్తీ దవాఖాన ఏర్పాటుకు కృషి చేయడంతో పాటు జిల్లా వైద్యశాల అభివృద్ధి అయ్యేలా చేశారు. భువనగిరి మున్సిపాలిటీలో అభివృద్ధి పనుల కోసం ఎప్పటికప్పుడు పట్టణంలో స్వయంగా గల్లీ గల్లీకి తిరుగుతూ సమస్యను తెలుసుకొని పాలకవర్గానికి ఆదేశాలు ఇస్తూ అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించిన నాయకుడు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి నాయకుడు దొరకడం మా అదృష్టమని ఏవీ కిరణ్ కుమార్ పేర్కొన్నారు.



రైతులకు వరం లాంటిది రైతుబీమా పథకం

- రైతు సమన్వయ సమితి భువనగిరి మండల కన్వీనర్ కంచిమల్లయ్య

నవతెలంగాణ-భువనగిరిరూరల్

రైతుబీమా పథకం రైతులకు భరోసా కల్పిస్తుందని, రైతులకు వారి కుటుంబాలకు ఈ పథకం వరం లాంటిదని రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ కంచి మల్లయ్య అన్నారు. సీఎం కేసీఆర్ రైతులకు రైతుబంధు పథకం అందించడంతోపాటుగా రైతు బీమా అందించడం పట్ల సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు.

రైతు బీమా పథకం లబ్ధిదారుల వివరాలు....

2018 సంవత్సరంలో 43 మందికి గాను 43 మందికి రైతుబీమా పథకం ఒక్కొక్కరికి రెండు లక్షల రూపాయలు చొప్పున రెండు కోట్లా 15 లక్షలు భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సహకారంతో రైతులకు అందజేసినట్టు తెలిపారు. 2019 సంవత్సరంలో 55 మంది రైతులకు 55 మందికి ఈ పథకం ద్వారా రెండు కోట్లా75 లక్షల రూపాయలు అందజేసినట్టు తెలిపారు.2020 సంవత్సరంలో 75 మంది రైతులకు 75 మందికి మూడు కోట్లా75 లక్షల రూపాయలు అందజేసినట్టు, 2021 సంవత్సరంలో 51 మంది రైతులకు 51 మంది రైతులు రైతు బీమా పథకంలో వారి కుటుంబాలకు సహకారం అందించినట్టు తెలిపారు. 2022 - 23 సంవత్సరానికి గాను 31 మంది లబ్దిదారులకు 17 మందికి 85 లక్షల రూపాయలు అందజేశామని, మిగతావి పురోగతిలో ఉన్నట్టు తెలిపారు.



ఎమ్మెల్యే పైళ్ల సహకారంతో ప్రజలందరికీ పథకాలు అందేలా కృషి

- వైస్ ఎంపీపీ పాక వెంకటేశం

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

ప్రజల భాగస్వామ్యంతో ప్రభుత్వ పథకాలు అందరికీ అందేలా కృషి చేస్తూ నియోజకవర్గంలోని ఎక్కువ నిధులు పోచంపల్లి మండలానికి రాబట్టేందుకు ప్రయత్నిస్తున్నామని వైస్ఎంపీపీ పాక వెంకటేశం అన్నారు. మన నియోజకవర్గ ప్రత్యేక సంచిక సందర్భంగా 'నవతెలంగాణ'తో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని ప్రజలు భాగస్వామ్యంతోనే సంక్షేమ పథకాలు విజయవంతం అవుతున్నాయని తెలిపారు.పేదలకు వైద్య సదుపాయం.దళితులకు దళితబంధు,డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు, కేసీఆర్ కిట్టు, కల్యాణలక్ష్మి, షాదీముబారక్, వితంతువు, వికలాంగుల ఆసరా పెన్షన్లు ,ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతుబీమా, నేతన్నలకు చేనేత సంక్షేమ పథకాలతో ప్రతి ఒక్కరికి లబ్ది చేకూరేలా జరుగుతుందన్నారు. రైతు సంక్షేమానికి పలు కార్యక్రమాలు కొనసాగుతున్నాయన్నారు. భారీ వర్షాలతో దాదాపు పది గ్రామాలకు రాకపోకలు అంతరాయం ఉండేదని, మారుమూల గ్రామాలకు రోడ్డు సౌకర్యాన్ని కల్పించి పోచంపల్లి భీమనపల్లి గ్రామాల మధ్య బ్రిడ్జి నిర్మాణం ఏర్పాటు చేసుకున్నామన్నారు. సల్లోని గూడెం ధర్మ రెడ్డి పల్లె బ్రిడ్జి నిర్మాణం శివారెడ్డిగూడెం- దంతూరు గ్రామాల మధ్య బిర్జి నిర్మాణం పనులు సాగుతున్నాయి. మెహర్‌నగర్,జలాల్‌పురం బ్రిడ్జి నిర్మాణం చేపట్టేందుకు ఎమ్మెల్యే సానుకూలంగా ఉన్నారన్నారు.ఎమ్మెల్యే ఈ ప్రాంతానికి కోట్లాది రూపాయలతో గ్రామాలలోని రోడ్లు,అండర్‌గ్రౌండ్ డ్రయినేజీ పనులను చేపట్టి పోచంపల్లి మున్సిపాలిటీతో పాటు 23 గ్రామపంచాయతీలను ఎంతో అభివృద్ధి చేశారన్నారు.గ్రామాలు ఎంతో సుందరంగా తీర్చిదిద్దడంలో ఎమ్మెల్యే ఈ ప్రాంతాలకు అధిక నిధులు ఇచ్చి గ్రామాలు ఎంతో అభివృద్ధి చేశారని కొనియాడారు















భువనగిరి అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న పైళ్ల



- **ప్రజా సమస్యల పరిష్కారమే ఎజెండా**

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం ఎమ్మెల్యే అయిన పైళ్ల శేఖర్ రెడ్డి భువనగిరి నియోజకవర్గంలో అభివృద్ధి పనులను చేస్తూ, ఆదర్శంగా పరిపాలన కొనసాగిస్తున్నారు. సీఎం కేసీఆర్ అండదండలతో చంద్రశేఖరుడిగా ప్రజలలో మమేకమైతు, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ అడుగుజాడల్లో నడుస్తూ, మంత్రి జగదీశ్వర్ రెడ్డి సహకారంతో భువనగిరి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నారు.

అభివృద్ధిలో భువనగిరి నియోజకవర్గం ముందంజ...

తెలంగాణ తిరుపతి యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి చింతనే ఉన్న భువనగిరి నియోజకవర్గం పోరాటాల పొలిటిగడ్డ భువనగిరికి ప్రత్యేక చరిత్ర ఉంది. భువనగిరి చరిత్రలో చిరస్థాయిగా నిలిచేలా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. 8 కోట్ల 80 లక్షలతో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను నిర్మించి, ఒకే చోట జిల్లా కేంద్రంలో చికెన్, మటన్, చేపలు, కూరగాయలు ఆకుకూరలు తో పాటుగా నిత్యవసర సరుకులు దొరికేలా నిర్మాణం చేపట్టారు. భువనగిరి నియోజకవర్గ కేంద్రంలో రైతు బజార్లు మోడల్ రైతు బజార్ గా తీర్చిదిద్ది ఒక కోటి రూపాయల అరవై లక్షలు ఖర్చుచేసి కూరగాయల మార్కెట్లో 120 స్టాల్స్ ను ఏర్పాటు చేశారు. యువతకు చేయూతనిచ్చేందుకు సుమారు 2 కోట్ల రూపాయలతో హైదరాబాద్ చౌరస్తా వద్ద నూతన గ్రంథాలయాన్ని నిర్మించారు.

సామాజిక సేవలో పైళ్ల....



పైల శేఖర్ రెడ్డి మొదటిసారి ఎమ్మెల్యేగా కొనసాగినప్పుడు భువనగిరిలో నీటి ఎద్దడి ఎక్కువగా ఉండేది. సొంత డబ్బులతో బోరుబావులతోవించి ప్రజలకు దాహార్తిని తీర్చి భగీరథుడుగా పేరు తెచ్చుకున్నాడు. పైల ఫౌండేషన్ తో ఆపదలో ఉన్న వారికి ఆర్థిక సహాయం చేస్తూ , వాటర్ ఫిల్టర్లను సొంత నిధులతో ఏర్పాటు చేశారు. వాటర్ క్యాన్లను పంపిణీ చేశారు.

పేదలకు అండగా పైళ్ల...

కరోనా విపత్కర పరిస్థితులలో భువనగిరి నియోజకవర్గ ప్రజలకు అన్ని తనై చేయూతనిచ్చారు. కరోనా విలయ తాండం చేస్తున్న వేళ పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. కరోనా సోకిన రోగులకు తన సొంత నిధులతో 100కు పైగా బెడ్ లను ఏర్పాటు చేసి ఐసోలేషన్ వార్డులను నిర్మించి పేద ప్రజలకు అండగా నిలిచాడు. నియోజకవర్గ వ్యాప్తంగా పేద ప్రజలకు నిత్యవసర సరుకులను పౌష్టికాహారాన్ని పంపిణీ చేస్తూ, కరోనా మెడికల్ కిట్టులను రోగి ఇంటి వద్దకు పంపించే ఏర్పాటు చేశారు.

ఎయిమ్స్ ఏర్పాటు కోసం కృషి...

సీఎం కేసీఆర్ సహకారంతో ఎయిమ్స్ ఏర్పాటు కోసం కృషి చేశారు. ఎయిమ్స్ లో వైద్యం అందించడం కోసం పోరాటం చేసి, భువనగిరి నియోజకవర్గం మెడికల్ మారేందుకు ఎయిమ్స్ ద్వారా ప్రజలకు ప్రయోజనం చేకూరెలా చేశారు.

పట్టణ, గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు...

భువనగిరి నియోజకవర్గంలోని భువనగిరి పట్టణం, భువనగిరి మండలం, బీబీనగర్, వలిగొండ, పోచంపల్లి పట్టణం, పోచంపల్లి మండలంలో మౌలిక వసతులు కల్పించేందుకు గ్రామాలలో సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను, హరితహారం లో మొక్కల పెంపకం కార్యక్రమాలు చేపట్టారు. వీటితో పాటుగా గ్రామంలో వైకుంఠధామాల నిర్మాణం, ఇంటింటికి మిషన్ భగీరథ నీరు అందేలా చేశారు. ప్రతి గ్రామంలో డంపింగ్ యార్డ్ లను ఏర్పాటు చేయించారు. గ్రామాలు పట్టణాలు పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రణాళికాబద్ధంగా పనిచేశారు. భువనగిరి మండలంలోని నమాత్ పల్లి, వడాయి గూడెం, వడపర్తి గ్రామాలు తో పాటుగా నియోజవర్గంలోని పలు గ్రామాలు మండల, జిల్లా, రాష్ట్ర , దేశస్థాయిలో ఉత్తమ అవార్డులను సైతం సొంతం చేసుకున్నాయి.

3000 కోట్లతో అభివృద్ధి పనులు...

భువనగిరి నియోజకవర్గంలో పెట్టించేందుకు సుమారు రూ.3000 కోట్లతో పనులను చేపట్టారు. ప్రజలకు తాగునీరు, సాగునీరు అందించేందుకు మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ పథకాలు చేపట్టడంతో రైతులకు ఉపయోగించడం జరిగింది. మిషన్ భగీరథ పథకంతో పాటుగా బసవపురం ప్రాజెక్టు నిర్మాణం పురోగతిలో ఉంది. బసవపురం ప్రాజెక్టు పూర్తిస్థాయిలో పూర్తయితే భువనగిరి ప్రజల చిరకాల వాంఛ తీరినట్లవుతుంది. యాదాద్రి జిల్లా కేంద్రంలో కిడ్నీ బాధితులకు డయాలసిస్ సెంటర్ ను ఏర్పాటు చేయించారు. రోగులకు రోగనిర్ధారణ పరీక్షలు చేసేందుకు డయాగ్నొస్టిక్ సెంటర్ చేశారు. ఏరియా హాస్పిటల్ లో చిన్న పిల్లల కోసం ప్రత్యేక కేర్ సెంటర్ ని ఏర్పాటు చేశారు. భువనగిరి జిల్లా కేంద్రంలో మినీ ట్యాంక్ బండ్, నిరాశ్రయుల భవనం మోడల్ రైతు బజార్, నందన గ్రామంలో నీల కేంద్రం అభివృద్ధికి అడుగులు వేశారు. పట్టణ ప్రజల ఆహ్లాదం కొరకు అర్బన్ పార్కులను అభివృద్ధి చేశారు. మండలానికి రెండు చొప్పున 10 ఎకరాలలో గృహత్ పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేశారు. ప్రతి గ్రామంలో పల్లె ప్రకృతి వనం ఏర్పాటుకు చేయించారు.

భువనగిరిలో రోడ్డు విస్తరణ పనులు..

గతంలో సబ్ కలెక్టర్ దివ్య ఉన్నప్పుడు జరగాల్సిన రోడ్డు విస్తరణ పనులు రాజకీయ ఒత్తిడితో ఆగిపోగా, ఆ ఒత్తిడిని తట్టుకొని రోడ్డు విస్తరణలు చేపట్టి ఎమ్మెల్యే పరిపాలనలో తన దక్షతను చూపించారు. ఇక్కడ ఎలాంటి ఇబ్బందులు రాకుండా పనులు చేపట్టారు.

భువనగిరి అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నా...

భువనగిరి నియోజవర్గాన్ని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేసి ఆదర్శ నియోజవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి తెలిపారు. సీఎం కేసీఆర్ అండదండలతో మంత్రి కేటీఆర్ జగదీశ్వర్ రెడ్డి సహకారంతో భువనగిరికి నిధులు తీసుకొచ్చి ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తూ సంక్షేమ ఫలాలను అందిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో మన ఊరు- మనబడి కార్యక్రమం మొదలుకొని రైతు వేదికలు, వైకుంఠధామాలు, డంపింగ్ యార్డులు, మొక్కల పెంపకం, ఇంటింటికి నల్ల కలెక్షన్ మౌలిక వసతులు కల్పించి ఉత్తమ గ్రామ పంచాయతీల నిర్మాణం కోసం కృషి చేసినట్లు తెలిపారు. పల్లె ప్రకృతి వనాలతో పట్టణాలకు దీటుగా గ్రామాలు కూడా పోటీ పడుతున్నాయన్నారు. పల్లె పట్టణం తేడా లేకుండా ఆదర్శవంతమైన గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

పాక జహంగీర్ నవతెలంగాణ- భువనగిరిరూరల్, కలెక్టరేట్ ఇన్‌చార్జి















ఎమ్మెల్యే సహకారంతో తాజ్‌పూర్ గ్రామాభివృద్ధి



- సుమారురూ.7కోట్లతో గ్రామాభివృద్ధి
- బీఆర్ఎస్ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్

నవతెలంగాణ -భువనగిరిరూరల్









భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సహకారంతో భువనగిరి మండలంలోని తాజ్ పూర్ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకున్నట్లు బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ర్యాకల శ్రీనివాస్ తెలిపారు. తాజ్ పూర్ గ్రామంలో ఎమ్మెల్యే సహకారంతో బీసీ కమ్యూనిటీ హాల్,బీసీ కురుమ కమ్యూనిటీ హాల్, ఎస్సీ కమ్యూనిటీ హాల్, గ్రామపంచాయతీ మహిళా సంఘం నూతన భవనం, అంగన్వాడి కేంద్రంతోపాటు నిర్మాణంతోపాటుగా, ఇటీవలనే గౌడ కమ్యూనిటీ హాల్ కు ఎమ్మెల్యే శంకుస్థాపన చేసినట్లు తెలిపారు.

దళిత బంధుకు 2కోట్లా 70 లక్షలు...

తా జ్ పూర్ గ్రామంలో భువనగిరి ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి దళిత బంధు పథకానికి 27 దళిత కుటుంబాలకు గాను రెండు కోట్ల 70 లక్షల రూపాయలు అందజేసినట్లు తెలిపారు.

రాష్ట్రంలోనే మొట్టమొదటి గ్రామ పంచాయతీ వెబ్సైట్ ప్రారంభం...

రాష్ట్రంలోని ఎక్కడ లేని విధంగా తాజ్పూర్ గ్రామంలో మొట్టమొదటిసారిగా ఆన్లైన్లోనే గ్రామపంచాయతీ సేవలందించిన వెబ్సైటు ఏర్పాటు చేశారు .

చెక్ డ్యాం నిర్మాణం కోసంరూ.3కోట్లు

రైతులకు సాగునీటి కోసం చెక్‌డ్యాం నిర్మాణం కోసం రూ.3కోట్లతో ఏర్పాటు చేశారు. భువనగిరి ఎమ్మెల్యే సహకారంతో గ్రామంలో సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, పల్లె ప్రకృతి వనం, స్మశాన వాటిక, నర్సరీ, డంపింగ్ యార్డ్, హరితహారం లో మొక్కల పెంపకం చేపట్టినట్లు తెలిపారు. గ్రామంలో డబుల్ రోడ్డు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తాజ్ పూర్ గ్రామ అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందించిన ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

శ్రీనివాస్ సేవా కార్యక్రమాలు....

శ్రీనివాస్ 2017లో బీఆర్ఎస్ పార్టీలో చేరి , తన గ్రామం తో పాటు చుట్టుపక్కల గ్రామాల లో భువనగిరి ఎమ్మెల్యే గెలుపు కోసం కృషి చేశారు. పాఠశాలలో ఇంగ్లీష్ విద్య బోధన ప్రొజెక్టర్ చేయడానికి 12 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. పాఠశాలకు పెయింటింగ్ వేయడం కోసం సుమారు 70 వేల రూపాయలు ఖర్చు చేశారు. గ్రామంలో దొంగతనాలు జరగకుండా అరికట్టేందుకు సీసీ కెమెరాలు ఏర్పాటు కోసం లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. యువతను చదువుతో పాటుగా ఆటలలో ప్రోత్సహించేందుకు వారికి క్రికెట్, వాలీబాల్ కిట్లను అందజేశారు. 2020 కరోనా సమయంలో గ్రామస్తులకు శానిటైజర్లు, మాస్కులు , నిత్యవసర సరుకులు, కూరగాయలు సొంత డబ్బులతో ఉచితంగా అందజేశారు. కరోనా వ్యాధిగ్రస్తులకు 50 కిలోల చొప్పున బియ్యం పంపిణీ తో పాటుగా పది రోజులకు సరిపడే నిత్యవసర వస్తువుల సామాగ్రిని అందజేశారు. గ్రామంలో పద్మజ హాస్పిటల్ సహకారంతో 25 (బెంచి) సీట్లను ఏర్పాటు చేయించారు. మహనీయుల విగ్రహాలను నెలకొల్పడంలో ఆర్థిక సహాయం అందజేశారు. పాఠశాలలో ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఆధ్యాత్మిక శాంతి కోసం దేవాలయాలకు ఆర్థిక సహాయం అందజేశారు. గ్రామంలో వీధి దీపాలకు టైమర్ ను అమర్చడం కోసం 40 వేల రూపాయలు ఖర్చు చేశారు. తాజ్‌పూర్ అనంతారం తో పాటుగా పలు గ్రామాలలో విద్యార్థులకు పెన్నులు పెన్సిల్లు నోటు పుస్తకాలను అందజేశారు.



భువనగిరి నియోజకవర్గంలో పర్యాటక, ఆధ్యాత్మికకేంద్రాలు

నవతెలంగాణ-భువనగిరి

తెలంగాణ సాయుధ రైతాంగ విప్లవ పోరాటాలకు పిలుపునిచ్చిన ప్రాంతం. రాయగిరి గుట్టల్లో శిలల నుండి తోలచి హైదరాబాద్ హుస్సేన్ సాగర్‌లో ప్రతిష్ఠించిన బుద్ధ విగ్రహం. పురాతన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం మొదట పార్లమెంట్ ఎన్నికలలో దేశంలో అత్యధిక మెజార్టీ వచ్చిన కామ్రేడ్ రావి నారాయణరెడ్డి జన్మించిన గ్రామం బొల్లెపల్లి ఈ ప్రాంతంలోనిదే. పోచంపల్లి ఇక్కత్ వస్త్రాలకు, పట్టుచీరలకు కేంద్రం. బీబీనగర్ పారిశ్రామిక కేంద్రం. వెంకటాపురం మత్స్య లక్ష్మీనర్సింహాస్వామి దేవాలయం. సుంకిశాల దేవాలయం సమూహమే భువనగిరి నియోజకవర్గం.

భువనగిరి.: పట్టణంలోని ఏకశిలా భువనగిరి కోట చారిత్రాత్మక సుందరమైన కోట నేడు పర్యాటకులకు అత్యధికంగా సందర్శించే ప్రాంతం. భువనగిరి మున్సిపల్ పరిధిలోని రాయగిరి లో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం, మెట్ల బావి, కొమ్ముల గుట్టపై అభయ అరణ్యం ఆధునీకరణ, భువనగిరి రాయగిరి చెరువుల ఆధునీకరణ .వాడాయి గూడెంలో సురేంద్రపురి, బస్వాపురంలో యాదగిరి నృసింహస్వామి ప్రాజెక్ట్ చూడ తగిన ప్రదేశాలు

బీబీనగర్: పారిశ్రామిక కేంద్రం రాష్ట్రంలోనే అత్యంత వైభవంగా గిరిజన జాతర జరిగే బసవ లింగేశ్వర స్వామి ఆలయం.అక్కన్న మాదన్నల దేవాలయం. గ్రానైట్ పరిశ్రమ చేపల ఉత్పత్తి, కోళ్ల పరిశ్రమ ,మూసీ పరివాహక ప్రాంతం.

వలిగొండ: వెంకటాపురంలో మత్సగిరి లక్ష్మీనర్సింహాస్వామి దేవాలయం, సుంకిశాలలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం, మూసీ పరివాహక ప్రాంతం. గతంలో గుర్రపుటాంగాలకు ప్రసిద్ధి.తెలంగాణ రైతాంగ విప్లవ పోరాటంలో వందలాదిమంది నేలకొరిగిన పులిగిల్ల గ్రామం. ఆకుకూరలు కూరగాయల సాగుకు ప్రసిద్ధి.

భూదాన్ పోచంపల్లి: భూదానఉద్యమాన్ని ఆచార్య వినోబావోయ్ ప్రారంభించిన ప్రాంతం చేనేత వస్త్రాలకు ప్రసిద్ధి పోచంపల్లి ఇక్కత్ డిజైన్‌కు పట్టుచీరలకు జాతీయ అంతర్జాతీయంగా ప్రసిద్ధి. కోనసీమ లాగా కనబడే ఈ ప్రాంతంలో సినిమా, షార్ట్ ఫిలిం షూటింగ్‌లు సహజం.

ఎమ్మెల్యే సహకారంతో భువనగిరి మండలాభివృద్ధి

- భువనగిరి ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామియాదవ్

నవతెలంగాణ-భువనగిరిరూరల్



భువనగిరి ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి సహకారంతోనే భువనగిరి మండలం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని భువనగిరి ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామియాదవ్ అన్నారు.బుధవారం ఆమె 'నవ తెలంగాణ'తో మాట్లాడారు.భువనగిరి మండలంలోని 34 గ్రామాలను అన్ని గ్రామాలను అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే సహకారంతో ప్రణాళికాబద్ధంగా పనులు చేపట్టినట్టు తెలిపారు.మండల ప్రజా పరిషత్ నిధులు సుమారు రూ.1.30 కోట్లతో వివిధ గ్రామాల్లో పనులు చేపట్టామని తెలిపారు.డీఎంఎఫ్ ఫండ్ కింద రూ.10లక్షలు స్కూల్ బిల్డింగ్‌కు ఖర్చు చేశామని, రూ.3 లక్షలు బ్రిడ్జి నిర్మాణం కోసం ఖర్చు చేశామని తెలిపారు.

గ్రామాలలో మౌలిక వసతుల అభివృద్ధి....

గ్రామాలలో మౌలిక వసతులను కల్పించడం కోసం, అభివృద్ధి పనులు చేపట్టేందుకు ముఖ్యంగా మండలంలో హెచ్‌ఎండీఏ,ఎస్‌డీఎఫ్, ఎంఎన్‌ఆర్‌ఈఎస్ కలిపి రూ.12 కోట్లతో సీసీరోడ్ల నిర్మాణం చేపట్టినట్టు తెలిపారు.హెచ్‌ఎండీఏ,



హెచ్‌డీఎఫ్ నుంచి రూ.14 కోట్లతో అండర్ గ్రౌండ్‌డ్రయినేజీ నిర్మాణాలు, గ్రామపంచాయతీలో చెత్త సేకరణ చేసేందుకు ట్రాక్టర్, ట్రాలీ, ట్యాంకర్ కొనుగోలు చేశామన్నారు.గ్రామాలలో వైకుంఠదామాల నిర్మాణం, హరిత గ్రామాల ఏర్పాటుకు మొక్కల పెంపకం, గ్రామాలలో ఆహ్లాదకర వాతావరణం పెంచడం కోసం పల్లె ప్రకృతివనాల ఏర్పాటు, పేద పిల్లల చదువు కోసం మన ఊరు- మనబడి కార్యక్రమం ద్వారా చదువుపై ఆసక్తి కలిగించేలా కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు.

మండలానికి ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డులు

భువనగిరి మండలంలోని నమాత్‌పల్లి,వడాయిగూడెం, వడపర్తి గ్రామాలు ఉత్తమ గ్రామ పంచాయతీలుగా ఎన్నికైనట్టు తెలిపారు.



ఎమ్మెల్యే సహకారంతోనే గ్రామాభివృద్ధి

- బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు శెట్టి క్రాంతి యాదవ్

నవ తెలంగాణ -భువనగిరి రూరల్



భువనగిరి ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి సహకారంతోనే వడాయిగూడెం గ్రామ అభివృద్ధి చెందినట్లు బీఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు శెట్టి క్రాంతి యాదవ్ తెలిపారు. గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు, నర్సరీలో మొక్కల పెంపకం, పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటుచేసి గ్రామాలలో పార్కులను అభివృద్ధి చేయడం తో మౌలిక వసతులు కల్పించినట్లు తెలిపారు. భువనగిరి ఎమ్మెల్యేను 2014, 2018 సంవత్సరంలో రెండుసార్లు గెలిపించినట్లు తెలిపారు.



మూడవసారి కార్యకర్తలు అందరూ కష్టపడి ఎమ్మెల్యేను గెలిపిస్తే భువనగిరి నియోజకవర్గానికి మంత్రి పదవి వస్తుందన్నారు.

అభివృద్ధి పథంలో భూదాన్ పోచంపల్లి

- సంక్షేమపథకాల అమలులో ముందంజ
- ప్రతి గ్రామానికి బీటీ రోడ్లు
- కోట్లాది రూపాయలతో పోచంపల్లి అభివృద్ధి
- ప్రజల ఆత్మ బాంధవుడు పైళ్ల శేఖర్‌రెడ్డి

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సారథ్యంలో భూదాన్‌పోచంపల్లి అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోంది.సంక్షేమ పథకాల అమలులో ముందంజలో నిలిచింది. కష్టపడి పని చేసుకుంటూ గ్రామాల్లో ప్రజలు పడుతున్న బాధలను చూసి పేద ప్రజల కోసం సేవ చేయాలనే సంకల్పంతో రాజకీయంలోకి అడిగేశారు పైళ్ల శేఖర్‌రెడ్డి.ప్రజలకు నిస్వార్థ సేవ చేస్తున్నారు.రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన ఆయన నియోజకవర్గ అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తున్నారు.అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అనేక సంక్షేమ పథకాలు ప్రజల మదిలో







నిలిచిపోయాయి.చేపట్టిన దళిత బస్తీ పథకం అమల్లో రాష్ట్రంలో నియోజకవర్గంలో మొదటి స్థానంలో నిలిచింది.అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతుంది.రహదారులు, విద్యా వైద్య రంగాల్లో ఈ పదేళ్లలో పాలనలో పోచంపల్లి అనేక మార్పులు చోటుచేసుకున్నాయి.పైళ్ల ఫౌండేషన్ ద్వారా గ్రామాలలో మంచినీటివసతి, వాటర్ ఫిల్టర్లు పేద ప్రజలకు వాటర్ క్యాన్లు కల్పించారు

పల్లెకు బీటీ రోడ్లు పోచంపల్లి మున్సిపాలిటీకి కోట్లాది రూపాయలు వెచ్చించి పోచంపల్లి మున్సిపాలిటీ ఎంతో అభివృద్ధి చేశారు.మున్సిపాలిటీలో ప్రతి గల్లిలో సీసీ రోడ్లు నిర్మించుకొని మున్సిపాలిటీని సుందరంగా తీర్చిదిద్దారు. టూరిజం పార్కు నుండి రేవనపల్లి వరకు డబుల్ రోడ్డు పోచంపల్లి పురపాలక కేంద్రంలో పోలీస్‌స్టేషన్ నుండి గాంధీ పార్క్ వరకు నాలుగు లైన్ల రోడ్ల నిర్మాణాలు బీబీనగర్,పోచంపల్లి డబుల్ రోడ్డు నిర్మాణం పెద్ద రావులపల్లి, బట్టుగూడెం గ్రామాల మధ్య మూసీనదిపై బ్రిడ్జి నిర్మాణం నిర్మించి ప్రయాణికులకు ఎంతో మేలు



జరిగింది.భీమనపల్లి పోచంపల్లి బ్రిడ్జి నిర్మాణం సల్లోనిగూడెం, ధర్మారెడ్డిపల్లి బ్రిడ్జినిర్మాణం దంతూరు, శివారెడ్డిగూడెం గ్రామాల మధ్య బ్రిడ్జి నిర్మాణంపనులు జరుగుతున్నాయి. భారీ వర్షాల వల్ల ఈ గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయే పరిస్థితి ఉండేది. ఎమ్మెల్యే ఈ ప్రాంతానికి బ్రిడ్జిల నిర్మాణాలు ఏర్పాటు చేసి ప్రజల సౌకర్యార్థాన్ని మెరుగుపరిచారు.ప్రతిపల్లెకు బీటీరోడ్డు మంజూరు చేయించి అంతర్గత రోడ్లు వేయించారు.సీసీ రోడ్లు, అండర్ డ్రయినేజీ,వీధిలైట్లు.పల్లెల్లో హరితహారం పల్లె గ్రామాల్లో నూతన వరవడి తీసుకొచ్చిన ఘనత ఆయనకే దక్కింది.ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే అధిక నిధులు ఈ ప్రాంతానికి కేటాయించి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేశారు.ప్రతిగ్రామంలోనూ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించేందుకు నిధులు కేటాయించి పాఠశాలలను బలోపేతం చేశారు.పేద ప్రజల వైద్యం చేయించుకోలేని పరిస్థితిలో ఉన్నవారికి ఎమ్మెల్యే తన సొంత నిధులను వెచ్చించి ఆదుకున్నారు.ప్రాథమిక



ఆరోగ్యకేంద్రాల్లో స్కానింగ్ యంత్రాలు, కంటి వెలుగు పథకం ద్వారా పురపాలకకేంద్రంతో పాటు మండలవ్యాప్తంగా సుమారు లక్ష పైన స్కానింగ్ చేసి అవసరమైన వారికి కళ్ళజోళ్ళు అందజేశారు

రైతు సంక్షేమానికి..

పిల్లాయిపల్లి కాలువ ద్వారా పై గ్రామాలకు తన సొంత నిధులతో కాలువలు లిఫ్ట్ ద్వారా దోతి గూడెం ఆయా గ్రామాలకు సాగునీరు అందించారు.రైతు సంక్షేమానికి గత ప్రభుత్వాలు చేయలేని అభివృద్ధి తెలంగాణ స్వరాష్ట్రంలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు రైతుల సంక్షేమానికి రైతుబంధు, రైతు బీమా, ఉచిత విద్యుత్, రుణమాఫీ వంటి సంక్షేమ పథకాలను రైతులకు ఎంతో మేలు చేసే విధంగా ప్రభుత్వం చేపట్టింది.













వివిధ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి



ఎమ్మెల్యే సహకారంతో హనుమాపురంలో రూ.కోటితో అభివృద్ధి పనులు

- భువనగిరి వైస్ ఎంపీపీ ఏనుగు సంజీవరెడ్డి

నవతెలంగాణ- భువనగిరిరూరల్

భువనగిరి మండలంలోని హనుమాపురం గ్రామంలో భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సహకారంతో సుమారు కోటి రూపాయలకు పైగా అభివృద్ధి పనులు చేపట్టినట్లు భువనగిరి వైస్ ఎంపీపీ ఏనుగు సంజీవరెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే సహకారంతో హనుమాపురం గ్రామంలో 60 లక్షలు రూపాయలతో సీసీ రోడ్డు పనులు చేపట్టినట్లు తెలిపారు. సిసి రోడ్డు పనులు చేపట్టడం వలన వర్షాకాలంలో గ్రామస్తులు ఇబ్బందులు పడకుండా గ్రామం పరిశుభ్రంగా ఉండేందుకు ఉపయోగపడిందన్నార ు. ఎక్కడ పడితే అక్కడ గ్రామంలో మరుగునీరు ప్రవహించకుండా సుమారు 40 లక్షల రూపాయలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపట్టినట్లు తెలిపారు. గౌడ కమ్యూనిటీ భవనానికి ఎమ్మెల్యే 5 లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు తెలిపారు. హనుమాపురం అభివృద్ధికి కృషిచేసిన ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. 2014, 2018 సంవత్సరం రెండుసార్లు భువనగిరి ఎమ్మెల్యేగా గెలిపిం చారని, మూడవసారి ఎమ్మెల్యేగా గెలిపిస్తే మన ప్రాంతం మరింత అభివృద్ధి జరుగుతుంద ని అన్నారు. ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతాయని అన్నారు. సీఎం కేసీఆర్ దేశంలోనే ఎక్కడలేని విధంగా సంక్షేమ ఫలాలను అందిస్తూ సంక్షేమ తెలంగాణగా అభివృద్ధి చేశారన్నారు.



రామాలయం గుడికి రూ.లక్ష విరాళం అందజేత

నవతెలంగాణ-హాలియా

అనుముల మండలం చలమారెడ్డిగూడెం గ్రామంలోని రామాలయం దేవాలయానికి డాక్టర్ కంచర్ల చంద్రశేఖర్‌రెడ్డి లక్ష రూపాయల విరాళం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ రావులభిక్షంయాదవ్, , ఎంపీటీసీ, ఎంపీటీసీల ఫోరం ప్రెసిడెంట్ రావుల రాంబాబుయాదవ్, సర్పంచ్ శేఖర్, ఉపసర్పంచ్ సైదులు, నిడమనూరు వైస్‌ఎంపీపీ బైరెడ్డి వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ రావుల శ్రీనివాస్‌యాదవ్, నల్లసాగర్,ఎస్‌కె.గౌస్, కోటయ్య, రావులసైదయ్య, బొడ్డు మహేష్, మారయ్య, నాగన్న వెంకటేశ్వర్లుయాదవ్,బందె రాజశేఖర్‌రెడ్డి, ఫైజల్‌అలీబాయ్, చేగొండి కృష్ణ, రావుల నరేష్, రావుల శేఖర్, రావుల నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

సినిమా కళాకారుడు కర్తనందాచారికి సన్మానం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని టౌన్‌హాల్‌లో బుధవారం బలగం,జబర్దస్త్ కళాకారుడు గుండమల్ల కర్తానందాచారికి స్పందన నాట్య కళామండలి సప్తస్వర నాట్య కళామండలి అధ్యక్షులు కంబాల శ్రీనివాస్ కొట్టు లక్ష్మీనారాయణ బాబు ఆధ్వర్యంలో సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కళాకారులను గుర్తించి వారికి అన్ని విధాలైన ఆర్థికసహాయం తోడ్పాటును అందించి ప్రోత్సహించాలన్నారు. కళారంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో కళాకారులు కంబాల శ్రీనివాస్,కొట్టు లక్ష్మీనారాయణ, గుర్రాల వెంకటేశ్వర్లు, అంకతి వీరయ్య,కూకడపు సైదులు, రామినేని కృష్ణ పాల్గొన్నారు.



ఇప్పటికే టమాటా ధర కొండెక్కి కూర్చొని దిగనంటోంది.. అల్లం, వెల్లుల్లి టమాటాతోపాటే పైకెక్కింది. ఇప్పుడు ఉల్లిగడ్డ వంతు వచ్చింది. నేనూ మీ దగ్గరకే వస్తానంటూ టమాటాతో పోటీకి సిద్ధమవుతోంది.. ఉల్లి ధర మెల్ల మెల్లగా పెరుగుతోంది. ఇక మేమేమన్నా తక్కువనా అంటున్నాయి నిత్యావసర వస్తువులు. నిన్నమొన్నటి వరకు కిలో రూ.50 అమ్మిన పలికిన అల్లం కాస్త.. రూ.200 దాటేసింది.

నట్టింట్లో ధరల మంట

- కొండదిగని టమాటా..
- నేనూ నీవెంటే అంటున్న ఉల్లి
- రోజురోజుకూ పెరుగుతున్న ఉల్లిగడ్డ ధర
- పెరిగిన ధరలు.. మారని ఆర్థిక స్థితిగతులు
- సామాన్యుడి బతుకు దుర్భరం

నవతెలంగాణ- నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

నిత్యావసర సరుకుల ధరలు సామాన్యుడి నెత్తిపై కుంపటిలా మారుతున్నాయి. ఇదే సమయంలో పేద, సామాన్య కుటుంబాల ఆర్థిక స్థితిగతులు మాత్రం మారడం లేదు. గ్రామీణ ప్రాంతాల్లోని కొందరు పేదలు, కార్మికులు, వ్యవసాయ కూలీలు.. ఊర్లో దొరికే పచ్చగూరలు తప్ప కూరగాయలు ముట్టుకుంటలేరంటే ధరలు వారిని ఎంతలా దూరం పెట్టాయో అర్థమవుతోంది. పేద కుటుంబాల వంటింట్లో పెద్ద దిక్కుగా ఉండే ఉల్లి, టమాటాల ధరలు మండిపోతుండటం వల్ల అటువైపు కన్నెత్తి చూడట్లేదు. వ్యవసాయ కూలీలు పొద్దస్తమానం పనిజేస్తే.. రూ.300 గిట్టుబాటవ్వడం గగనంగా మారుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో వందల రూపాయలు పలుకుతున్న కూరగాయల జోలికి వెళ్లడం లేదు.

కూరగాయల ధరలు మస్తు ఫిరం

వేసవిలో కూరగాయల దిగుబడి లేకపోవడం ఒకెత్తయితే.. ఇటీవల కురిసిన వర్షాలకు ఉన్నవి కాస్త పాడవడంతో ధరలు మండిపోతున్నాయి. టమాటా, ఉల్లి, అల్లం, వంకాయ, పచ్చిమిర్చి తదితరాల ధరలు నింగినంటాయి. టమాటా రూ.200, పచ్చిమిర్చి రూ.90, వంకాయ రూ.60, బెండకాయ రూ.60, బీరకాయ రూ.90, కాకరకాయ రూ.70, చిక్కుడు రూ.100, బిన్నీస్ రూ.110 పలుకుతోంది. మరో 45 రోజుల వరకు ధరలు తగ్గుముఖం పట్టే అవకాశం లేదని అధికారులు చెబుతున్నారు.

వర్షాలకు తగ్గిన దిగుబడి.. తెగుళ్ల బెడద

ఉమ్మడి నల్లగొండ జిల్లావ్యాప్తంగా భారీ వర్షాలు కురియడంతో కూరగాయల తోటల సాగుపై ప్రభావం చూపింది. ప్రధానంగా టమాట, బెండ, వంకాయ, బీర, పచ్చిమిర్చి, చిక్కుడు తోటలు పూర్తిగా నష్టపోయాయి. అధిక వర్షాల వల్ల భూమిలో తేమ ఎక్కువై.. తెగుళ్ల బెడద తీవ్రమైంది. దీంతో కూరగాయాల తోటల్లో దిగుబడి తగ్గిపోయింది. అసలే ఉమ్మడి జిల్లాలో ఈసారి కూరగాయల సాగు అంతంత మాత్రమే. దీనికితోడు వర్షాలు దెబ్బతీశాయి.

తగ్గిన సాగు.. : ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఏటికేడు కూరగాయల సాగు విస్తీర్ణం తగ్గుతూ వస్తోంది. ప్రస్తుతం 12వేల ఎకరాల్లో మాత్రమే కూరగాయలు సాగు చేస్తూ వస్తున్నారు. నాలుగేండ్ల కిందట ఉమ్మడి జిల్లాలో 42వేల ఎకరాల్లో కూరగాయాలు సాగు చేశారు. సాగు చేసినప్పుడు పంటకు గిట్టుబాటు ధర లేకపోవడం.. కూరగాయలను తెంచేందుకు అయ్యే కూలి ఖర్చు కూడా ఎల్లకపోవడంతో ఈసారి సాగు భారీ తగ్గింది. మరోవైపు కూరగాయల సాగు పట్ల ప్రభుత్వ ప్రోత్సాహం కరువవ్వడంతోపాటు పెట్టుబడులు భారీగా పెట్టాల్సి వస్తోంది. దీంతో రైతాంగం సంప్రదాయ పంటలైన వరి, పత్తి సాగుకే అధిక ప్రాధాన్యత ఇస్తోంది.

అవగాహనలేమి కారణమే..

కూరగాయల సాగు అనేది.. ముందస్తు పరిస్థితిని అంచనావేసి సాగు చేయాల్సి ఉంటుంది. ఏ కూరగాయలకు ఎప్పుడు డిమాండ్ ఉంటుంది. ఎప్పుడు అన్ సీజన్ ఉంటుంది. పంటకు తెగుళ్ల ఎప్పుడు అధికంగా ఆశిస్తుంటాయి.. తదితర అంశాలపై రైతులకు అవగాహన ఉండాలి. లేనిపక్షంలో పంట దిగుబడులు తగ్గడంతో పాటు మార్కెట్‌లో గిట్టుబాటు ధరను పొందలేక నష్టాల పాలవ్వాల్సి వస్తుంది. వీటిని నివారించాలంటే క్షేత్రస్థాయిలో రైతులకు ఉద్యానశాఖ అధికారులు ఎప్పటికప్పుడూ అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది.

ప్రతిపక్షాల భాష ప్రజాస్వామ్యానికి ప్రమాదం

- ఇచ్చిన ప్రతి హామీని కేసీఆర్ అమలు చేశారు
- తెలంగాణలో ఓట్లు అడిగే హక్కు బీజేపీకి లేదు
- ఒక్క ఛాన్స్ అంటున్న కాంగ్రెస్ నేతలు 50 ఏండ్లలో ఏం చేశారో చెప్పాలి
- ఆర్టీసీ విలీనం హర్షణీయం
- విలేకరుల సమావేశంలో శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి



నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

విజన్ ఉన్న నాయకుడు కేసీఆర్, పాలనలో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉంది.రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న కేసీఆర్ పై ప్రతిపక్షాలు ఆరోపణలు చేయడం సరికాదు.ప్రతిపక్షాలు మాట్లాడుతున్న భాష ప్రజాస్వామ్యానికి ప్రమాదకరంగా ఉందని శాసనమండలి చైర్మెన్‌గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. బుధవారం నల్లగొండలోని క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని సీఎం కేసీఆర్ అమలు చేశారు. కేంద్రం ఒక్క మంచి పని కూడా చేయలేదు. తెలంగాణ పై విషం చిమ్మారు.తెలంగాణలో ఓట్లడిగే హక్కు బీజేపీ పార్టీకి లేదని మరోసారి నొక్కి చెప్పారు.కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి తెలంగాణ పై ప్రేమ లేదని, ఆయనది కపట ప్రేమ మాత్రమే అన్నారు.పాపం కాంగ్రెస్ పార్టీ నేతలు ఒక్క చాన్స్ అని అడుగుతున్నారు. వాళ్లకు 50 ఏళ్ళు అవకాశం ఇస్తే ఏం చేశారు. ఇప్పుడేం చేస్తారని ప్రశ్నించారు.కాంగ్రెస్ తెలంగాణ ఇవ్వడం ఆలస్యం చేయడం వల్ల వేలాది మంది యువకులు ఆత్మ బలిదానాలు చేసుకున్నారు.అందుకే తెలంగాణ సమాజం కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితుల్లో లేదని పేర్కొన్నారు.పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అసహనంతో మాట్లాడుతున్నాడని నిర్లజ్జగా,అడ్డగోలుగా ఆరోపణలు చేయడం రేవంత్ కు పరి పాటుగా మారిందని, కేసీఆర్ పై వ్యక్తిగతంగా ఆరోపణలు చేయడం సరికాదన్నారు.శాసన సభ, శాసన మండలి సమావేశాలు నాలుగు రోజుల పాటు జరిగాయి. సభలో వివిధ బిల్లులను పాస్ చేయడం జరిగిందని తెలిపారు. ఆర్టీసీ ని ప్రభుత్వంలో విలీనం చేయడం హర్షణీయం.ఉభయ సభలో ఆమోదించి ఆర్టీసీ కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపాము. ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన మాట నిలబెట్టుకొని ఆర్టీసీ ని ప్రభుత్వం లో కలిపారు. ఆర్టీసీ కార్మికుల సంక్షేమం కోసం కెసిఆర్ విశేషంగా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.

ఇద్దరు విద్యార్థులను మింగిన మట్టిగుంత

- మట్టిని తోడారు..గుంతలను మరిచారు...
- రెడ్లకుట గ్రామంలోఅలుముకున్న విషాదఛాయలు



నవతెలంగాణ-కోదాడరూరల్

మట్టిగుంతలో పడి ఇద్దరు బాలురు చెందిన సంఘటన మండలపరిధిలోని రెడ్లకుంట గ్రామ శివారులో బుధవారం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. రెడ్లకుంట గ్రామానికి చెందిన చిర్రాతిరపయ్య సునీత జీవాలు సాదుకుంటూ జీవనం సాగించేవారు.వీరికి ఇద్దరు పిల్లలు వారిలో చిర్రాఉపేందర్ కోదాడలోని ప్రభుత్వ హాస్టల్లో ఉండి హైస్కూల్‌లో ఏడో తరగతి చదువుతున్నాడు. జ్వరం రావడంతో రెడ్లకుంట గ్రామంలోని ఇంటికి వచ్చాడు.పోలంపల్లి స్వామి అన్నపూర్ణ దంపతులకు ఇద్దరు కుమారులు కాగా వారిలో పెద్ద కుమారుడైన పెద్దకుమారుడు పోలంపల్లి అనిల్‌కుమార్ అలియాస్ వినయ్ (13) కాపుగల్లు గ్రామంలో పదవ తరగతి చదువుతున్నాడు.వీరిద్దరూ స్నేహితులు కావడంతో అనిల్‌కు సంబంధించిన గేదెలు కాయడానికి వచ్చి మట్టి తీసిన గొంతులో పడి మృతిచెందారు.అనిల్‌కుమార్ తల్లి అన్నపూర్ణ అనిల్‌ని ఇంటికి పంపిద్దామని గేదెల వద్దకు వెతుక్కుంటూ వచ్చింది.గేదెలు మాత్రమే ఉన్నాయి. పిల్లలు కనిపించకపోవడంతో కంగారుపడి వెతకడం సాగింది.మట్టిగుంత వద్ద పిల్లల ఆనవాళ్ళ చెప్పులు కనిపించడంతో తల్లి కేకలు వేస్తూ ఉండడంతో గ్రామస్తులు హుటాహుటిన సంఘటనా స్థలానికి వచ్చి గుంతలో దిగి పిల్లల మృతదేహాలను బయటకు తీశారు.విషయం తెలుసుకున్న గ్రామస్తులు, బంధువులు కన్నీరు మున్నీరయ్యారు.విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రభుత్వ స్థలంలో కొంతమంది అక్రమార్కులు మట్టితోవ్వకాలు చేబడుతూ గుంతలు తీర్చకుండా ఈ విధంగా వాటిలో పడి అనేక మంది మృతి ఒడిలో పడుతున్నారని, వారిపై వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు బంధువులు భీష్మించుకుని ఉన్నారు.మృతదేహాలను పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

గృహలక్ష్మి పథకంలో..

పురుష వికలాంగులకు అవకాశం కల్పించాలి

- ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర కార్యదర్శి ఎం.అడివయ్య



నవతెలంగాణ - భువనగిరి

గృహలక్ష్మి పథకం దరఖాస్తు గడువును పెంచాలని, వైకల్యం కలిగిన పురుష వికలాంగులకు గృహలక్ష్మి పథకంలో అవకాశం కల్పించాలని, వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర కార్యదర్శి ఎం.అడివయ్యా డిమాండ్ చేశారు. బుధవారం జిల్లాకేంద్రంలో ఆ వేదిక జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు సురూపంగా ప్రకాష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగులకు రూ. 5లక్షలతో ప్రత్యేక పథకాన్ని ప్రవేశపెట్టాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకం దరఖాస్తు గడువు ఆగస్ట్ 10 తో ముగుస్తుందని, గడువును ఆగస్ట్ 30 వరకు పొడిగించాలని డిమాండ్ చేశారు.ఎలాంటి షరతులు లేకుండా సొంత స్థలం కలిగిన వారందరి నుండి దరఖాస్తుల స్వీకరించాలని డిమాండ్ చేశారు. మహిళల పేరుతోనే గృహలక్ష్మి పథకం లబ్ధిదారులు ఎంపిక చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం ద్వారా వైకల్యం కలిగిన పురుష వికలాంగులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. నిరుద్యోగ వికలాంగులకు ఐదు లక్షల రూపాయలతో ప్రత్యేక పథకాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. వికలాంగులందరికీ ఉచిత విద్యుత్ ప్రయాణ సౌకర్యం కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు . ఉద్యోగ నియామకల్లో శారీరక వికలాంగుల రోస్టర్ 10లోపు తగ్గించేందుకు తెలంగాణ స్టేట్ సబార్డినేట్ సర్వీస్ రూల్స్ని సవరించాలని డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాలు, విద్యా ఉద్యోగాల్లో రిజర్వేషన్ అమలు కోసం పోరాడాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సురపంగ ప్రకాష్, జిల్లా కార్యదర్శి వనం ఉపేందర్, జిల్లా కోశాధికారి బి స్వామి, జిల్లా నాయకులు లలిత, అంజన్ శ్రీ, బాలరాజు పాల్గొన్నారు.



ప్రతి గడపకూ సంక్షేమ ఫలాలు

- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ -రామన్నపేట

బీఆర్ఎస్ పాలనలో, ముఖ్యమంత్రి కేసీఆర్ సారధ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గడపకూ సంక్షేమాన్ని అందించిన పార్టీ బీఆర్ఎస్ అని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలంలోని సర్నేనేని గూడెం, సిరిపురం గ్రామాలలో రూ.40 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన పలు అభివృద్ధి పనులకు స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పున్న లక్ష్మి, ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి, పీఏసీఎస్ చైర్మెన్ నంద్యాల బిక్షం రెడ్డి, ఎంపీటీసీలు తిమ్మాపురం మహేందర్ రెడ్డి, బడుగు రమేష్, ఆ పార్టీ మండల అధ్యక్షుడు మందడి ఉదయ్ రెడ్డి, కార్యదర్శి పోషబోయిన మల్లేశం, ఆయా గ్రామాల సర్పంచులు ధర్నే రాణి, అప్పం లక్ష్మీనర్సు, గుత్త నరసింహారెడ్డి, ఎడ్ల మహేందర్ రెడ్డి, రేఖ యాదయ్య, ఉప్పు ప్రకాష్, మెట్టు మహేందర్ రెడ్డి, బందెల యాదయ్య ఎంపీటీసీలు వేమవరం సుధీర్ బాబు, గోరిగే నరసింహ, నాయకులు ఉన్న జగన్మోహన్, నీల దయాకర్, బందెల రాములు, అంతటి రమేష్, పున్న వెంకటేశం, నర్రా నరసింహ, బండ శ్రీనివాస్ రెడ్డి, పోతరాజు సాయి, ఎండి ఇనాయత్ బెగ్‌పాల్గొన్నారు.

ఉపాధ్యాయల ధర్నా పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ- సంస్థాన్ నారాయణపురం

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల ఐక్య పోరాట కమిటీ ఆధ్వర్యంలో ముద్రించిన మహాధర్నా పోస్టర్‌ను బుధవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా టిఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్ష,కార్యదర్శులు బి.యాదయ్య,పి.శేఖర్ మాట్లాడారు.ఉపాధ్యా యుల బదిలీలు, పదోన్నతులు చేపట్టి వెంటనే ఉపాధ్యాయ నియామకాలుచేపట్టాలని,317 జీవో బాధితులకు న్యా యం చేయాలని, కాంట్రాక్టుఉద్యోగులను రెగ్యులరైజ్‌చేయాలని కోరుతూ ఆగస్టు 12న జిల్లా కేంద్రాలలో ఉపాధ్యా య సంఘాలపోరాట కమిటీఆధ్వర్యంలో నిర్వహించే మహాధర్నా విజయవంతం చేయాలని కోరారు.వాల్‌పోస్టర్స్ విడుదల చేసిన వారిలోయుటిఎఫ్ నాయకులు బిక్షం రెడ్డి,మహేశ్వరి,విజయలక్ష్మి పాల్గొన్నారు.

9 నెలలుగా విడుదలకు నోచని

సంక్షేమ హాస్టళ్ల మెస్‌బిల్లులు

- కేవీపీఎస్ జిల్లాప్రధాన కార్యదర్శి పాలడుగునాగార్జున



నవతెలంగాణ-మిర్యాలగూడ

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సంక్షేమ హాస్టల్లో 9 నెలలుగా మెస్ బిల్లులు విడుదల కాలేదని, సంక్షేమ హాస్టళ్లనిర్వాహణ లోపభూయిష్టంగా ఉందని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున విమర్శించారు.మెస్‌బిల్లులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.బుధవారం నిర్వహించిన ఆ సంఘం నియోజకవర్గస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకులాలు, మోడల్ స్కూల్,కస్తూర్బాగాంధీ పాఠశాలలో సమగ్రంగా సర్వేలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.జిల్లా అధికారుల పర్యవేక్షణాలోపంతో నాణ్యమైన భోజనం అందడం లేదన్నారు.ఫ్యాన్లు తిరగడం లేదని, మంచినీటి వసతి సక్రమంగా లేదని, బాత్రూంల శు భ్రత లేదన్నారు. పెట్టెలు, దుప్పట్లు, గ్లాసులు, ప్లేట్స్, బట్టలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.మారుమూల ప్రాంతాల్లోని హాస్టళ్లకు వార్డెన్లు వారానికి ఒక్కరోజు వస్తున్నారని విద్యార్థులు ఆవేదన వెలిబుచ్చారు.అనారోగ్యానికి గురైన సందర్భాల్లో కండ్ల కలకలు కడుపునొప్పి ఇతర జబ్బులు చేసిన సందర్భాలలో మందులు వైద్యాన్ని అందించడం లేదన్నారు.అద్దె భవనాలలో కిరాయిలు అధికంగా చెల్లిస్తున్నప్పటికీ సరైన వసతులు కల్పించడంలో లోపంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రెమిడాల పరుశరాములు, జిల్లా ఉపాధ్యక్షులు కోడిరెక్క మల్లన్న, నాయకులు ద్యా దేవయ్య,బొలెంలపల్లి పాపారావు, బొంగరాల వెంకులు,రెమిడాల రమేశ్, దైవ శివ పాల్గొన్నారు.

పేదల చెంతకు ప్రభుత్వ వైద్యం

- ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి
- 108, 102 వాహనాల ప్రారంభం
- ఐసీయూ, డయాలసిస్, ఎక్స్‌రే కేంద్రాల పరిశీలన



నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

పేదల చెంతకే ప్రభుత్వ వైద్యాన్ని అందిస్తున్న ఘనత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ది అని నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. బుధవారంజిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన 108, 102 వాహనాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తూ, ప్రజలకు ఉచితంగా అత్యవసర సేవలు అందించేలా ముఖ్యమంత్రి కేసీఆర్ 108,102, వాహనాలను మంజూరు చేసారని తెలిపారు. సీఎం కేసీఆర్ నల్గొండ లో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయడంతో, సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు ప్రజలకు అందుబాటులోకి వచ్చాయని అన్నారు. ఎంసి హెచ్ లో డెలివరీ ల సంఖ్య పెరిగిందని, ప్రస్తుత ఎనిమిది వందల డెలివరీలు అవుతున్నాయని, త్వరలోనే వెయ్యి డెలివరీలు జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం జిల్లా ఆస్పత్రిలోని ఐసీయూ, ఆక్సిజన్ బెడ్స్ తో పాటు డయాలసిస్, ఎక్స్‌రే కేంద్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ రాజకుమారి, సూపరింటెండెంట్ లచ్చు నాయక్, ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అవినీతికి తావు లేకుండా

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

నవతెలంగాణ-కోదాదరూరల్

రాష్ట్ర ప్రభుత్వం అవినీతికి తావు లేకుండా డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేసిందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు.బుధవారం పట్టణంలో బాలాజీనగర్ లో రూ.32,24కోట్ల వ్యయంతో నిర్మించిన 560 డబల్ బెడ్ రూమ్ ఇండ్లను ఎమ్మెల్యే పంపిణీ చేసి మాట్లాడారు.డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను, పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి మాట్లాడారు.కొంతమంది లబ్దిదారులకు పట్టాలను



పంపిణీ చేశారు.డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రారంభోత్సవానికి మంత్రి జగదీశ్‌రెడ్డి వస్తారని నాయకులు ఫ్లెక్సీలు కూడా ఏర్పాటు చేశారు.తీరా రాకపోయేసరికి నాయకులు నిరాశకు లోనయ్యారు.మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ గైర్హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో అన్ని స్థాయిల ప్రజాప్రతినిధులు, అన్నిస్థాయిల అధికారులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

శానిటేషన్ పనుల ఆకస్మిక తనిఖీ

- అభివృద్ధి పనులపై నిరంతర పర్యవేక్షణ
- మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కేవీ రమణాచారి



నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్

నల్లగొండ పట్టణంలోని పాత బస్తీలో శానిటేషన్ సిబ్బంది పనుల తీరును మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కె.వి.రమణ చారి బుధవారం ఆకస్మిక తనిఖీ చేసి పరిశీలించారు. రికార్డులలో పొందుపరిచిన వివరాలను పరిశీలించారు. సిబ్బంది సమయపాలన పాటించాలని, ఇచ్చిన పనులను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. శానిటేషన్ సిబ్బందికి కావలసిన చేతి గ్లౌజులు, తదితర పరికరాలను వెంటనే అందజేయాలని మున్సిపల్ సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండ పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై నిరంతర పర్యవేక్షణ ఉంటుందని మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కేవీ రమణాచారి తెలిపారు. జరుగుతున్న అభివృద్ధి పనులన్నీ త్వరగా పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. వైకుంఠధామ నిర్మాణ పనులు నెమ్మదిగా కొనసాగుతున్నాయని వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తో పాటు 28వ వార్డ్ కౌన్సిలర్ ఎడ్ల శీను, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్, ఏసిపి నాగిరెడ్డి, డి ఈ నరసింహారెడ్డి, ఇన్స్పెక్టర్ శంకర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



ఎస్సైకి ఘనసన్మానం

నవతెలంగాణ-పెద్దవూర

పెద్దవూర ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన అజ్మీరా రమేశ్‌ను కుంకుడుచెట్టుతండాకు చెందిన గిరిజన నాయకులు బుధవారం పోలీస్‌స్టేషన్‌లో ఆయనకు శాలువా కప్పి సత్కరించారు.ఈ కార్యక్రమంలో రమావత్ చందునాయక్, రమావత్ సక్యనాయక్, రమావత్ గాసినాయక్ పాల్గొన్నారు.



వరద బాధితులకు విరాళామందించిన ట్రాన్స్‌జెండర్

నవతెలంగాణ-మునుగోడు

రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఇండ్లలోకి వరద నీరు చేరుకొని తీవ్రంగా నష్టపోయిన కుటుంబాలకు అండగా ఉండేందుకు సిపిఎం ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో విరాళాల సేకరణ చేస్తుండగా మండలానికి వచ్చిన ఓ ట్రాన్స్ జెండర్ తమ వంతు సహాయంగా విరాళం అందజేసినది . ఈ సందర్భంగా ట్రాంజెండర్ మాట్లాడుతూ అణగారిన వర్గాలకు ఎక్కడ అన్యాయం జరిగిన అండగా నిలిచేది ఎర్రజెండా నేనని కొనియాడారు . ప్రస్తుత సమాజంలో ట్రాంజెండర్స్ అంటే చిన్న చూపు చూస్తున్న ప్రజలకు కనువిప్పు కలిగించే విధంగా ట్రాంజెండర్ విరాళం అందజేసి మానవత్వం చాటుకుంది . ఈ కార్యక్రమంలో మండల సహయకార్యదర్శి వరికుప్పల ముత్యాలు , మండల నాయకులు యాసరాణి శ్రీను , వేముల లింగస్వామి, సాగర్ల మల్లేష్, ఎర్ర లింగయ్య పాల్గొన్నారు. .

క్విట్ఇండియా ఉద్యమస్ఫూర్తితో దేశాన్ని కాపాడుకుందాం

- బరితెగించి పాలన చేస్తున్న బీజేపీ ప్రభుత్వం
- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

కేంద్ర కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను ప్రతిఘటించి, క్విట్ ఇండియా ఉద్యమస్ఫూర్తితో దేశాన్ని కాపాడుకుందామని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి,ఐయన్ టీయూసి జిల్లా అధ్యక్షులు అంబటి సోమన్న పిలుపునిచ్చారు. కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు బుధవారం నల్గొండ జిల్లా కలెక్టరేట్ ఎదుట మహా పడావో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వం లోని కార్పొరేట్ అనుకూల కేంద్ర బీజేపీ ప్రభుత్వం బరితెగించి ప్రజా కార్మిక వ్యతిరేక పాలన సాగిస్తున్నది. జాతీయ సహజ వనరులు, ప్రభుత్వ రంగ సంస్థలను కారుచావుకగా స్వదేశీ విదేశీ కార్పొరేట్లకు అమ్మేస్తున్నదన్నారు.డీజిల్, పెట్రోల్, వంటగ్యాస్, నిత్యవసర సరుకుల ధరలు పెంచి ప్రజల నడ్డి విరిచింది. పార్లమెంటులో తనకున్న మంద బలంతో మూడు రైతన్న వ్యతిరేక చట్టాలను నిరంకుశంగా ఆమోదించుకున్నప్పటికీ దేశవ్యాప్తంగా కార్మిక కర్షక ఉద్యమంతో ఆ చట్టాలను ఉపసంహరించుకున్నప్పటికీ 2015లో నరేంద్ర మోడీ పార్లమెంట్లో ఇచ్చిన కనీస మద్దతు ధర హామీ నేటికీ అమలు కాలేదు. రైతన్న అనుకూల ప్రభుత్వమని గొప్పలు చెప్పే బీజేపీ ప్రభుత్వానికి రైతన్నల గురించి మాట్లాడే నైతిక హక్కును కోల్పోయింది. వ్యవసాయ రంగానికి హారుత్పత్తులకు సబ్సిడీలకు భారీగా కోతలు విధించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనేక మంది త్యాగాలు రక్త తరుపునతో సాధించుకున్న కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లు గా మారుస్తూ పార్లమెంట్లో చట్టం చేసిందన్నారు. వేతనాల కోడ్ చట్టంతో కనీస వేతనాలు నిర్ణయించే మౌలిక విధానానికి మంగళం పాడిందన్నారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీ నారాయణ, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి, ఐఎన్‌టియుసి జిల్లా నాయకులు తన్నీరు యాదయ్య మాట్లాడుతూ స్వాతంత్ర్య అనంతరం దేశ ప్రజానీకం ఎంతో శ్రమించి అభివృద్ధి చేసుకున్న ప్రభుత్వ రంగ మౌలిక వసతులు సహజ వనరులను కార్పోరేట్లు లూటీ చేసే విధాన నిర్ణయాలను కేంద్రం అమలు చేస్తున్నదని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధినాలను క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో తిప్పి కొట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి. సలీమ్, , జిల్లా సహాయ కార్యదర్శి దండెం పల్లి సత్తయ్య, ఏర్పుల యాదయ్యసీఐటీయూ జిల్లా నాయకులు అద్దంకి నరసింహ, భీమగాని గణేష్, పోలే సత్యనారాయణ, కే విజయలక్ష్మి, దయానంద్, సలివాజు సైదాచారి, ఏఐటియూసి నాయకులు వెంకటేశ్వర్లు, ఎండి. సహీద్, సాగర్ల యాదయ్య, పేర్ల సంజీవ, పనస నర్సింహ,హనీఫ్, మారయ్య, సుందరయ్య, సాంబయ్య వినోద్ కుమార్ విజయ్ చంద్రయ్య ఎల్లేష్ అరుణ కళావతి తదితరులు పాల్గొన్నారు.





పంటలను పరిశీలించిన ఏడీఏ

నవతెలంగాణ-నాంపల్లి

వానకాలంలో నమోదు చేసిన పంటలకు సంబంధించి వెరిఫికేషన్‌లో భాగంగా మండలంలోని నేరళ్లపల్లి గ్రామంలో బుధవారం మునుగోడు సహాయ వ్యవసాయ సంచాలకులు ఎల్లయ్య పంటలను పరిశీలించారు.పత్తి, ఇతర పంటలను సర్వే నెంబర్ల వారీగా పరిశీలించి రైతులకు తగు సూచనలు,సలహాలు చేశారు.వానకాలంలో వివిధ రకాల పంటలను సాగు చేసే రైతులు వ్యవసాయ విస్తరణ అధికారికి తెలియజేసి పంట నమోదు చేసుకోవాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి సాయికుమార్, రైతులు శ్రీశైలం, గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు యూత్ కాంగ్రెస్ వెన్నెముక

నవతెలంగాణ-నకిరేకల్

కాంగ్రెస్ పార్టీకి యూత్ కాంగ్రెస్ వెన్నెముక లాంటిదని టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ పేర్కొన్నారు బుధవారం యూత్ కాంగ్రెస్ 63వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక మెయిన్ సెంటర్ లో యూత్ కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం యూత్ కాంగ్రెస్ పని చేయాలని సూచించారు.జిల్లా యువజన నాయకులు రెడ్డిపల్లి వీరస్వామి , ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ ఇన్చార్జ్ అల్లి అంజన్ కుమార్ యాదవ్, నాయకులు రియాజ్ ఖాన్, ఎండి యూసుఫ్, అబ్దుల్ మజీద్, బండారు ఆనంద్, యర్కల లక్ష్మణ్ గౌడ్ , కాపుగంటి నరేష్ , నవీన్ , గోకారం చంద్రశేఖర్ , ఉపేందర్ నర్సింగ్ , సైదులు , ఇంద్రకంటి గణేష్ ,రాము యాదవ్ , లింగసామి , శ్రీకాంత్ , చంద్రశేఖర్ , మధు , మేడి శివ పాల్గొన్నారు.



రేషన్ డీలర్లకు అండగా ప్రభుత్వం

- ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి
- సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

రేషన్ డీలర్ల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. రేషన్ డీలర్ల కమిషన్ పెంపు పట్ల సీఎం కేసీఆర్ చిత్రపటానికి బుధ వారం క్లాక్ టవర్ సెంటర్లో రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు పారెపల్లి నాగరాజు ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డితో కలిసి, పాలాబి షేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా సీఎం కేసీఆర్ నాయకత్వంలో అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ఉద్యోగులకు అండగా ఉంటూ అన్ని వర్గాలను కలుపుకుంటూ ముందుకు సాగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రేషన్ డీలర్ సంఘం అధ్యక్షులు పారేపల్లి నాగరాజు, ప్రధాన కార్యదర్శి వైద్యుల సత్యనారాయణ, కోశాధికారి కోటగిరి సూర్యనారాయణ, మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షులు వీళ్ళ సులోచన వెంకట్ దేవరకొండ డివిజన్ అధ్యక్షులు బుర్ర శంకర్ నాయక్, నల్లగొండ డివిజన్ కార్యదర్శి ఉపేందర్, జిల్లా నాయకులు భోగి పర్తి సత్యనారాయణ, కోట్ల అశోక్, గొల్ల వేణుగోపాలరావు, సముద్రాల యాదయ్య, శ్రీకాకుళం చంద్రయ్య, సులేమాన్ తదితరులు పాల్గొన్నారు.



కనీస వేతనం ఇవ్వాలి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ప్రభుత్వ మండల, జిల్లా పరిషత్ పాఠశాలలో పనిచేసే స్వీపర్లకు కనీస వేతనం ఇవ్వాలని బీఎస్పీ అసెంబ్లీ ఇంచార్జ్ వినోద్ చారి డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ జడ్.పి ఎదుట ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే స్వీపర్లు చేపట్టిన నిరాహార దీక్షలు మంగళవారానికి 46వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. స్వీపర్లకు కనీస వేతనంతో పాటు ఆరోగ్య భద్రత కల్పించాలని, ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే పలువురు స్వీపర్లు పాల్గొన్నారు.



సంక్షేమ హాస్టళ్లలో మౌలిక వసతులు కల్పించాలి

నవతెలంగాణ-త్రిపురారం

త్రిపురారం మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర హాస్టల్లో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శీను సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ సంక్షేమ హాస్టల్లో మౌలిక సదుపాయాలు సక్రమంగా లేవని అన్నారు. ఎస్సీ హాస్టల్ పురాతమైనది అందువలన స్లాబ్ పై పెచ్చులు ఊడి పడుతున్నాయని, మరుగుదొడ్లు సక్రమంగా లేవని భోజనంలో నాణ్యత పరిమాణాలు పాటించడం లేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల పట్ల పట్టీ పట్టనట్టుగా వ్యవహరిస్తుందని అన్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న భవనం అద్దె భవనం కావడంతో యజమానులు సక్రమంగా పట్టించుకోవడంలేదని, సొంత భవనం మంజూరు చేసి వెంటనే నిర్మాణ పనులు చేపట్టాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల పట్ల సక్రమంగా వ్యవహరించకపోతే వారి తల్లిదండ్రులతో ధర్నాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దైద శీను, త్రిపురారం మండల అధ్యక్షులు మేకల వెంకన్న, జిల్లా కమిటీ సభ్యులు శివ, మధు ,తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల పితామహుడు సీఎం కేసీఆర్

నవతెలంగాణ-చింతపల్లి

సంక్షేమ పథకాల పితామహుడు సీఎం కేసీఆర్ అని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చింతపల్లి మండలానికి చెందిన 140మందికి రూ.1.40కోట్లు కల్యాణ లక్ష్మీ చెక్కులను,చీరలను ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ లబ్దిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో చింతపల్లి జడ్పీటిసి కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి,బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి,రైతుబంధు మండలఅధ్యక్షుడు ఉజ్జిని విద్యాసాగర్‌రావు,సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు గున్రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఉజ్జిని నరేందర్ రావు,దళిత బంధు జిల్లా సభ్యులు మాస భాస్కర్,వింజమూరి రవి,ఎంపీటీసీ స్వతాకుంభం శ్రీశైలం,దండెకార్ లలితమోహన్,ఉడత అక్రమ్ యాదవ్,కొండూరు శ్రీనివాస్,పొగాకు శ్రీశైలం, బాదేపల్లి పులిరాజుగౌడ్,బోడ్డుపల్లి కృష్ణ,శిమర్ల శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

బీజీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని చందుపట్ల గ్రామానికి చెందిన పెద్ది వెంకటేశ్వర్లు గౌడ్ ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి కిందపడి గాయపడగ బిజిఆర్ ఫౌండేషన్ చైర్మన్ బచ్చుపల్లి గంగాధర్ రావు బుధవారం వారిని పరామర్శించారు. అనంతరం ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకుని తక్షణ అవసరాల నిమిత్తం రూ. 6000 ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట నాయకులు బెజవాడ లక్ష్మీనారాయణ, కోటగిరి రాధాకృష్ణ, పుట్ట రాజు, పంది సాగర్, కొప్పు సందీప్, కొండ కోటేష్ బి జి ఆర్మైన్యం ప్రతినిధులు పాల్గొన్నారు.



గృహలక్ష్మీ దరఖాస్తుల కోసం ప్రజల అవస్థలు

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

రాష్ట్ర ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం లబ్దిదారులకు మూడు లక్షల రూపాయలు గృహలక్ష్మి పథకం కింద ప్రవేశపెడుతుండడంతో పేద ప్రజలు దరఖాస్తు కోసం ఆయా గ్రామాల్లోని ఇండ్లు లేని నిరుపేదలంతా కొండమల్లేపల్లి పట్టణంలోని మీసేవ కేంద్రాల వద్ద జనం కులం,ఆదాయం పత్రాల కోసం జనం బారులు తీరారు.మీ సేవ కేంద్రాల వద్ద ఉదయం 8 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ప్రజలు క్యూలైన్‌లో నిలబడి కులం, ఆదాయపత్రాల కోసం నాన్న ఇబ్బందులు పడ్డారు.కొంతమంది లబ్దిదారులు మాట్లాడుతూ గృహలక్ష్మి పథకం కోసం మరికొద్ది రోజులు గడువు తేదీని పెంచాలని ప్రజలు కోరుతున్నారు.



ఆదివాసులు సంఘటితమై ముందుకు సాగాలి

- ఎంజీయూ ఉపకులపతి గోపాల్‌రెడ్డి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ఆదివాసులు సంఘటితమై రాజ్యాంగం కల్పించిన హక్కులకై అభివృద్ధి పథంలో ముందుకు సాగాలనీ ఎంజి యూనివర్సిటీ ఉప కులపతి ఆచార్య చొల్లేటి గోపాల్ రెడ్డి.. పేర్కొన్నారు. ఐక్యరాజ్యసమితి పిలుపుమేరకు నిర్వహించే ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ మద్దిలేటి అధ్యక్షతన బుధవారం మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా పేదరికంలో అవిద్యతో కునారిల్లుతున్న ఆదివాసి సమాజం అభివృద్ధి పదంలో సాగడానికి యువత పాత్ర కీలకం అన్నారు. విశ్వవిద్యాలయం కల్పించే సదుపాయాలను వినియోగించుకొని స్వీయ అభివృద్ధి తో పాటు సమాజ ఉన్నతికి తోడ్పడాలని సూచించారు. నల్లమల అడవి ప్రాంతంలో పరిశోధన సమయంలో తన స్వీయ అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. తెలంగాణ హైకోర్టు న్యాయవాది కొమరం అనిల్ మాట్లాడుతూ రాజ్యాంగం ఐదు, ఆరవ షెడ్యూల్లో పేర్కొన్న ఆదివాసి జాతులు తమ ప్రత్యేక హక్కుల అవగాహనతో అభివృద్ధి పదంలో ముందుకు సాగాలని సూచించారు. పంచాయతీరాజ్ ఎక్స్టెన్షన్ సర్వీసెస్ చట్టం (పెస), సి ఆర్ పి చట్టం, అట్రాసిటీ చట్టం, అమలుకై యువత విద్యార్థులు సంఘటితంగా ముందుకు సాగాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు ఆదివాసుల ప్రత్యేక చట్టాలపై అవగాహన కల్పించారు.రిజిస్ట్రార్ ఆచార్య తుమ్మ కృష్ణారావు మాట్లాడుతూ విద్య వైద్యం ఉపాధి ఇప్పటికీ ఆదివాసులు అత్యంత వెనుకబడి ఉన్నారన్నారు. పార్వతీపురం ప్రాంతంలో ఐదేళ్ల సుదీర్ఘ పరిశోధన అంశాలను విద్యార్థులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఓ ఎస్ డి ఆచార్య అల్వాల రవి, హాస్టల్స్ డైరెక్టర్ డాక్టర్ ప్రేమ్ సాగర్, అధ్యాపకులు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ ఆనంద్, డాక్టర్ రమావత్ మురళి, విద్యార్థులు నవీన్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



సమస్యల పరిష్కారం కోసం నేరుగా సంప్రదించండి

- ప్రతిరోజు నాలుగు గంటల తర్వాత అందుబాటులోకి
- ట్రాన్స్‌కో డీఈ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-మిర్యాలగూడ

విద్యుత్ రంగా సమస్యలను సంబంధిత కింది స్థాయి అధికారులు కలిసి ఫిర్యాదు చేయాలని పరిష్కారం కాకపోతే తనను నేరుగా సంప్రదించాలని ట్రాన్స్‌కో డీఈ వెంకటేశ్వర్లు తెలిపారు.బుధవారం స్థానిక తన కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. సమస్య వచ్చినప్పుడు సంబంధించిన లైన్‌మెన్‌కు సమాచారం ఇవ్వాలని, అప్పటికి స్పందించకపోతే ఏఈలకు, ఏడీలకు ఫిర్యాదు చేయాలన్నారు.అప్పటికి పరిష్కారం కాకపోతే తన దృష్టికి తీసుకురావాలన్నారు.ప్రతిరోజు సాయంత్రం నాలుగు గంటల తర్వాత కార్యాలయంలో తాను అందుబాటులో ఉంటానని చెప్పారు.పశువులు విద్యుత్ పరికరాల దగ్గరికి పోనివ్వకుండా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ట్రాన్స్‌ఫార్మర్లకు సంబంధించిన కరెంట్ వైర్లు కిందికి వేలాడితే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు.విద్యుత్ వైర్ల కింద చెట్లు లేకుండా చూసుకోవాలని సూచించారు.కరెంటు పోయినా... కరెంటు వైర్లు తెగినా, ఫీజులు పోయినా, స్తంభాలు పడిపోయినా, ట్రాన్స్‌ఫార్మర్‌లో సమస్యలు వచ్చినా ముందుగా లైన్‌మెన్‌కు సమాచారం ఇవ్వాలన్నారు.ఆ తర్వాతనే మండల, డివిజన్ స్థాయి అధికారులకు వివరించాలన్నారు.మండలాల వారీగా అధికారుల ఫోన్‌నెంబర్లు సంబంధిత కార్యాలయం వద్ద నోటీసు బోర్డుపై ముద్రించబడి ఉంటుందని తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.



దేశాన్ని రక్షించే వారిని గౌరవించుకోవాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

దేశాన్ని రక్షించే వారిని గౌరవించుకోవాలని కేఎన్ఎం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ భిక్షమయ్య అన్నారు.బుధవారం ఆ కళాశాలలో మేరా మాటీ మేరా దేశ్ కార్యక్రమం నిర్వహించారు.దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరులను స్మరించుకుంటూ 75 మొక్కలను నాటామన్నారు.ఈ కార్యక్రమంలో ఐక్యు ఏసీ కోఆర్డినేటర్ రాంరెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ టి.వెంకటరమణ,హరితహారం కన్వీనర్ ఆర్.స్వప్న, ఎన్ఎస్ఎస్ వన్ టూ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ ఎన్.కోటయ్య, జె.నరేందర్‌రెడ్డి, బోధన,భోదనేతర సిబ్బంది,ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

గృహలక్ష్మీ దరఖాస్తు గడువు పెంచాలని వినతి

నవతెలంగాణ-నిడమనూరు

గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు గడువు ఈ నెల 10 వ తేది వరకు ప్రభుత్వం ప్రకటించిందని గడువు తేదీని 15 రోజులు పొడిగించాలని కోరుతూ సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం నిడమనూరులో తహసీల్దార్ శ్రీధర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, మండల కార్యదర్శి కందుకూరి కోటేష్ లు మాట్లాడుతూ గృహలక్ష్మి దరఖాస్తు గడువు ఈ నెల 10వ తేది తో మూడు రోజులు మాత్రమే గడువు ఇవ్వడంతో లబ్దిదారులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని దరఖాస్తుకు ధ్రువీకరణ పత్రాలు జత చేయడంతో సమకూర్చుకోవడానికి సమయం పడుతుందని, ఈ నెల చివరి వరకు దరఖాస్తు గడువును పెంచాలని డిమాండ్ చేశారు.వినతిపత్రం అందజేసిన వారిలో మండల కమిటీ సభ్యులు ఆకారపు నరేష్, శేఖర్, కోదండచరణ్‌రాజు, వింజమూరు శివ,ముత్యాలకేశవులు, ఇరుగంటి కాశయ్య పాల్గొన్నారు.

మాడుగులపల్లి:గృహలక్ష్మీ పథకానికి దరఖాస్తు గడువు తేదీని పెంచాలని డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పుల్లెంల శ్రీకర్ కోరారు.మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. దరఖాస్తు చేసుకోవడానికి కేవలం మూడు రోజులే సమయం ఇవ్వడం వలన దరఖాస్తుదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.కుల,ఆదాయ ధ్రువీకరణ పత్రాలు వెంటనే ఇవ్వకపోవడం వలన మీసేవ సెంటర్ల వద్ద ప్రజలు భారులు తీరుతూ అప్లై చేసుకుంటున్నా కూడా సమయం ఎక్కువ పడుతుందని చెప్తున్నారన్నారు..అవి వచ్చే సమయానికి ప్రభుత్వం ఇచ్చిన గడువు తేదీ ముగుస్తుందన్నారు.ఈ సమావేశంలో డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి పఠాని శ్రీను, నాయకులు సంపత్,వెంకన్న,సతీష్ తదితరులు పాల్గొన్నారు.


నిడమనూర్‌లో..

గిరిజనులు ఆత్మ గౌరవంతో బతికేలా చేసిన నాయకుడు సీఎం కేసీఆర్

నవతెలంగాణ-దేవరకొండ

దశాబ్దాలుగా అణచివేతకు, వెనుకబాటుకు గురైన గిరిజనులు ఆత్మ గౌరవంతో బతికేలా చేసిన నాయకుడు సీఎం కేసీఆర్ అని నమస్తే దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ సందర్భంగా ఎమ్మెల్యేను గిరిజన సంఘం నాయకులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు నేనావత్‌రాంబాబు, నేనావత్ శంకర్‌నాయక్, బలరాంనాయక్,మధు, తదితరులు పాల్గొన్నారు.

వెనకబడ్డ పరుగుకు వన్ చాలెంజ్ బాసట

నవతెలంగాణ-నిడమనూరు

మండలంలోని ముకుందాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న ముకుందాపురం గ్రామానికి చెందిన పరుగుపందెం క్రీడాకారులు మంజుల రఘువీర్ 9వ తరగతి, అల్లాటి మనోజ్ 8వ తరగతి విద్యార్థులకు ముకుందాపురంలో వారి దగ్గరికే వెళ్లి షూను డీఎస్పీ నూకల వేణుగోపాల్‌రెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ క్రీడల్లో రాణించాలంటే ఎన్ని కష్టాలు ఉంటాయో ఓక్రీడాకారుడిగా తనకు తెలుసునని, క్రీడాకారులకు తాను ఎప్పుడు అండగా ఉంటానని తెలియజేశారు. విద్యార్థులు పాఠశాలస్థాయి రాష్ట్రస్థాయి పరుగుపందెంలో మొదటి వరుసలో ఉండేలా ఉండేందుకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సాయికృష్ణ, సైదిరెడ్డి షరీఫ్, రామంజిరెడ్డి నహీంపాషా రవిచారి తదితరులు పాల్గొన్నారు.



గృహలక్ష్మి దరఖాస్తు గడువు పెంచాలి

- సర్పంచ్ మాదాసు చంద్రశేఖర్

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు గడువు ఈ నెల 30 వ తేది వరకు గడువు పెంచాలి అని మండల పరిధిలోని అక్కినపల్లి గ్రామ సర్పంచ్ మాదాసు చంద్రశేఖర్ ప్రభుత్వాన్ని బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.గృహలక్ష్మి దరఖాస్తు గడువు నేటి వరకు ఇచ్చి దరఖాస్తు చేసుకోమనడం లబ్దిదారులకు ఆందోళన కలిగించడమేనని ఆయన పేర్కొన్నారు. మూడు రోజులు మాత్రమే గడువు ఇవ్వడంతో లబ్ధిదారులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, దరఖాస్తుకు ధ్రువీకరణ పత్రాలు జత చేయడంతో సమకూర్చుకోవడానికి సమయం పడుతుందని, ఈ నెల చివరి వరకు దరఖాస్తు గడువును పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ధ్రువీకరణ పత్రాలను తాము ఇప్పిస్తామంటూ దళారులు జోక్యం చేసుకొని డబ్బులు దండుకుంటున్నారని, మహిళల కోసం ఏర్పాటుచేసిన గృహ లక్ష్మి పథకం అర్హులైన ప్రతి ఒక్కరికి వర్తించే విధంగా గడువు తేదీని పెంచి సొంతింటి కలను నెరవేర్చాలని కోరారు.



ఎన్ఐఎస్ కబడ్డీ కోచ్‌గా సాయి ఎంపిక

నవతెలంగాణ-నకిరేకల్

ఎన్ఐఎస్ కబడ్డీ కోచ్ గా నకిరేకల్ పట్టణానికి చెందిన సాయిరాం ఎంపికయ్యారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ శిక్షకుల క్యాంప్ కు ఎంపికై శిక్షణ పూర్తి చేసి ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించాడు.స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా బెంగుళూరు లో నిర్వహించిన కబడ్డీ స్పోర్ట్స్ కోచింగ్ కోర్సు చదివి కబడ్డీ ఆటలో సాధన చేసి కబడ్డీ ఆట యొక్క స్కిల్స్ కబడ్డీ అంపైర్ నైపుణ్యాలు, క్రీడాకారుల ఫిట్నెస్ కి సంబంధించిన అనేక మెళుకువలు నేర్చుకున్నాడని జోనా కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం డాక్టర్ హసన్ జానీ తెలిపారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా-నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ స్పోర్ట్స్ ధృవీకరణ పత్రం ఇచ్చినట్టుగా తెలిపారు. గ్రామీణ ప్రాంతాలల్లో కబడ్డీ ఆటకు ఎంతో ప్రాధాన్యం ఉన్నదని కబడ్డీ ఆట ద్వారా ఎన్నో అవకాశాలు వస్తున్నాయని వివరించారు. వ్యాయామ విద్యను పూర్తిచేసిన సాయి ఇప్పటి నుండి కబడ్డీ కోచ్ గా వ్యవహరించవచ్చునన్నారు. కబడ్డీ ఆట మీద ఉన్న మక్కువతోనే ఈకోర్సు పూర్తి చేసినట్టు తెలియజేశారు. ఈసందర్భంగా కళాశాల యాజమాన్యం సాయిని అభినందించారు.



చిరు వ్యాపారులు సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిరు వ్యాపారస్తులకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న జన దన్ యోజన కింద బ్యాంకులు అందిస్తున్న లోన్లను సద్వినియోగపరచుకోవాలని చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి తెలిపారు బుధవారం మున్సిపల్ కార్యాలయంలో చిరు వ్యాపారస్తులతో బ్యాంకు అధికారులు ఏర్పాటు చేసిన కార్యక్రమం నుంచి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు వన్ రేషన్ కార్డు జననీ సురక్షణ వంటి లబ్ధిదారులను సర్వే చేసి గుర్తించడం జరిగిందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో శేషరత్నం , లింగస్వామి, డాక్టర్ కిరణ్ కుమార్, కమిషనర్ రామదుర్గ రెడ్డి, బ్యాంక్ అధికారులు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

నవతెలంగాణ-చిట్యాలటౌన్

మున్సిపాలిటీలోని పదవ వార్డుకి చెందిన దాసరి శ్రీను కాలు ఇన్ఫెక్షన్ అయి చికిత్స తీసుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. విషయం తెలుసుకున్న సత్యసాయి సేవాసమితి సభ్యులు ఇమ్మడి కృష్ణమూర్తి ,మేడిశెట్టి అంజయ్య ,మేడిశెట్టి ఝాన్సీ, చందా నాగలక్ష్మి ,కౌన్సిలర్ సిలివేరు మౌనిక శేఖర్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులను అందజేశారు.. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ కమిటీ చైర్మన్ దాసరి నరసింహ, గండమల్ల శంకర్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం యూటీఎఫ్ పోరాటాలు

నవతెలంగాణ-తుంగతుర్తి



ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం పోరాడేది యూటీఎఫ మాత్రమేనని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు నన్నేబోయిన సోంబాబు అన్నారు. బుధవారం యూటీఎఫ్ తుంగతుర్తి మండలశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు నిర్వహించారు.అనంతరం మిగతా గ్రామాల్లోనూ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మల్లెపాక రవీందర్, ప్రధాన కార్యదర్శి వేము రవీందర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి వెలుగు రమేష్ ,ఉపాధ్యాయులు అంతటి శ్రీనివాస్ ,గుండగాని రమేష్, గుండ్ల ఆంజనేయులు, సూర్యప్రకాష్ పాల్గొన్నారు.

మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-చివ్వెంల



మండలకేంద్రంలో యూఎస్‌పీసీ ఆధ్వర్యంలో ఈనెల 12న జిల్లా కేంద్రంలో ర్యాలీ,ధర్నా,సెప్టెంబరు ఒకటిన హైదరాబాద్ లో మహాధర్నాను జయప్రదం కోసం బుధవారం కరపత్రాన్ని యూఎస్‌పీసీ నాయకులు దురుసోజ్ శ్రీనివాసాచారి, తూము శ్రీనివాస్ విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

12న సెమినార్‌ను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

'ఉమ్మడి పౌరస్మృతి - మణిపూర్ పరిణామాలు- బీజేపీ ప్రభుత్వ విధానాలు' అనే అంశంపై ఈనెల 12 మధ్యాహ్నం 2:00 కు జిల్లా కేంద్రంలోని శ్రీలక్ష్మి ఫంక్షన్‌హాల్ లో జరిగే సెమినార్ ను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి పిలుపునిచ్చారు.బుధవారం స్థానిక మల్లువెంకటనర్సింహారెడ్డి భవన్‌లో నిర్వహించిన జిల్లా పార్టీ, ప్రజా సంఘాల బాధ్యుల సంయుక్త సమావేశంలో ఆయన మాట్లాడారు. ఒకే దేశం, ఒకే చట్టం,ఒకే న్యాయం,ఒకే పాలసీ, ఒకే మతం అంటూ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం దోపిడీ, వివక్ష, ఉన్మాదంతో కుట్రలు చేస్తుందన్నారు.సోదర భావంతో మెలుగుతున్న ప్రజల మధ్య ఉమ్మడి పౌరస్మృతి పేరుతో చీలికలు తెచ్చే కుతంత్రాలకు పూనుకుంటుందని విమర్శించారు. నేటికీ ఆర్థిక అసమానతలు,సామాజిక వివక్ష తొలగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్ఎస్ఎస్, బీజేపీ దేశంలో ఏకరూపం సాధించాలని 21వ లా కమిషన్ నియమిస్తే దేశం ఐక్యత సమగ్రతలు కాపాడాలంటే ఇప్పుడు పౌరస్మృతి అవసరం లేదని లా కమిషన్ సిఫారసు చేసిందన్నారు. భిన్నత్వంలో ఏకత్వం అనే స్ఫూర్తితో ఉన్న ఈ దేశంలో ఎన్నో మతాలు, జాతులు, సంస్కృతులు,సంప్రదాయాలు,భాషలు, ఆచార వ్యవహారాలు ఉన్న ఈ దేశంలో కుల,మత ఘర్షణలకు తావు లేదన్నారు.లౌకిక శ్రేయో రాజ్యంలో ఎన్నికల సమయంలో ఈ పౌరస్మృతి చట్టాన్ని ముందుకు తెచ్చి ప్రజల మధ్య మత విద్వేషాలను పెంచి బడుగు, బలహీన వర్గాల, దళిత, గిరిజనులను దోపిడీ చేసి దేశ సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టే దురుద్దేశంతో బీజేపీ పని చేస్తుందన్నారు.ఇటీవల మణిపూర్‌లో జరిగిన గిరిజన మహిళల వివస్త్రణ,గిరిజనుల ఊచకోత, హర్యానాలో మైనార్టీలపై దాడులు మనుధర్మంలో భాగమేనన్నారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని బీజేపీ ప్రజల మధ్య చిచ్చు పెట్టేందుకు పూనుకుందన్నారు.ఈనెల 22న జరిగే సెమినార్ కు ముస్లిం మైనార్టీ, క్రిస్టియన్ మైనార్టీ-ాలు, ప్రజాస్వామిక లౌకికవాదులు, మేధావులు, విద్యార్థి, యువజనలు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సెమినార్‌ను జయప్రదం చేయాలని



పిలుపునిచ్చారు.సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు, కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి,నాయకురాలు చెరుకులక్ష్మి,ప్రజాసంఘాల నాయకులు ఎల్గూరి గోవింద్,జిల్లపల్లి నర్సింహారావు,ఎం.రాంబాబు కొప్పుల రజిత,మేకన బోయిన సైదమ్మ,కాసాని కిషోర్, మేకనబోయిన శేఖర్,చందా చంద్రయ్య,కందాల శంకర్‌రెడ్డి, షేక్ జహంగీర్, చినపంగ నర్సయ్య, ఎం.వెంకట్‌రెడ్డి, ఎం.వెంకన్న, అర్వపల్లి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ గణనను పకడ్బందీగా నిర్వహించాలి

- కలెక్టర్ వెంకట్రావు

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



వ్యవసాయ గణన క్షేత్రస్థాయిలో పకడ్బందీగా చేపట్టి వాస్తవ వివరాలు సేకరించాలని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు తెలిపారు.బుధవారం సూర్యాపేట పట్టణంలోని ఎస్‌వీఇంజనీరింగ్ కళాశాల సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు, డిప్యూటీ డైరెక్టర్ శివకుమార్, సిపిఓ వెంకటేశ్వర్లు, వ్యవసాయ అధికారి రామారావునాయక్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. వ్యవసాయ శాఖ అధికారులు, ప్లానింగ్ అధికారులకు వ్యవసాయ గణనపై శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ గణన వాస్తవ వివరాలను సేకరించడం వలన వ్యవసాయ స్థితిగతులు విధివిధానాలు రూపకల్పనకు ఎంతో తోడ్పడతాయని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం వ్యవసాయ గణన ఐదు సంవత్సరాలకు ఒకసారి నిర్వహిస్తుందన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు గ్రామాలలో చిన్న సన్నకారు రైతులు, పెద్ద రైతుల వివరాలు వారి యొక్క సాగు విస్తీర్ణం పంటల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలను సేకరించాలని సూచించారు. వ్యవసాయ అధికారులు భూములు వివరాలు నమోదు చేసినప్పుడు పట్టణాలకు సమీపంలో ఉన్న మండలాలలో అక్కడ వ్యవసాయేతర భూములను పరిశీలించి వ్యవసాయ భూములను మాత్రమే గణనలలో నమోదు చేయాలన్నారు. రైతులకు డిమాండ్ ఉన్న లాభదాయక పంటలను సాగు చేసుకునే విధంగా వ్యవసాయ అధికారులు రైతులకు చైతన్య పరచాలన్నారు వ్యవసాయ గణన వివరాలన్నిటిని వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో ప్రత్యేక యాప్ లో నమోదు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.ముందుగా ఏవోలకు, ఏడీఏలకు, ఏఈఓ, లకు ఎంపీఎస్వోలకు, డిప్యూటీ యస్ఒలకు అధికారులకు శివకుమార్ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ స్టయిల్స్ కార్యాలయం హైదరాబాద్, దీప్తి డిప్యూటీఎస్ఓ ,భరణి ఏఎస్ ఓ వివిధ అంశాలపై అనగా డేటా సేకరణ యొక్క భావనలు నిర్వచనాలు విధివిధానాలను సులభంగా అర్థమయ్యేలా శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎల్డీఎం బాపూజీ ,జిల్లా పశుసంవర్ధక అధికారి శ్రీనివాస్, హార్టికల్చర్ అధికారి శ్రీధర్, సీనియర్ అసిస్టెంట్ శ్యామ్, శ్రీనివాస్, అధికారులు పాల్గొన్నారు.

కాలువల వెంట మొక్కలు నాటాలి

- జెడ్పీ సీఈఓ సురేష్

నవతెలంగాణ-చివ్వెంల



కాల్వల వెంట మొక్కలు నాటి ప్రకృతి సౌందర్యాన్ని పెంచుదామని జెడ్పీ సీఈఓ సురేష్ అన్నారు.బుధవారం ఇరిగేషన్ కెనాల్ వెంట సంపదవనాలకు సంబంధించి మొక్కలు నాటించుటకు మండలంలోని ఖాశీంపేటబ్లాక్‌లో ఇన్‌చార్జి అధికారిగా నియమితులైన జెడ్పీ సీఈఓ వచ్చారు.తనకు సంబంధించి కేటాయించబడిన 200 మీటర్ల బ్లాక్‌లో మొక్కలు నాటే ప్రాంతాన్ని గుర్తించి సంపద వనాల మొక్కలు నాటించుటకు, ఫెన్సింగ్ వేయించుటకు కాలువ సెంటర్ నుండి వెడల్పుతో కూడిన కొలతలు పెట్టారు.ఈ కార్యక్రమంలో నీటిపారుదల ఏ ఈ రామారావు,ఎంపీఓ గోపి,ఏపీఓ నాగయ్య, రవి, టీఏ విజయ్‌కుమార్,కార్యదర్శులు నరేష్,మధు తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పాఠశాలలకు టీవీలు,వాటర్ ఫిల్టర్లు బహూకరణ

నవతెలంగాణ-నేరేడుచర్ల

మండలంలోని చింతకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు, ప్రాథమిక పాఠశాలకు టీవీలు,ప్యూరిఫైడ్ వాటర్‌ఫిల్టర్లను నల్గొండ ఎన్ఆర్ఐ ఆర్గనైజేషన్ వారు బహూకరించారు.అ సంస్థ తరపున ప్రముఖ పర్యావరణవేత్త మిట్టపల్లి సురేష్‌గుప్తా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతిని నాశనంచేయొద్దన్నారు.విద్యార్థులకు చేతి సంచులు బహూకరించారు.ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి హెచ్ఎం వై.కృష్ణయ్య, ప్రాథమిక పాఠశాల ఇన్‌చార్జి హెచ్ఎం ఎస్‌కె.షఫీ.ఉపాధ్యాయులు కె.వీరారెడ్డి, టీఎల్.నర్సింహారావు, కొండయ్య,ఎం.బాబు పాల్గొన్నారు.

బోనమెత్తిన హిజ్రాలు

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో బుధవారం అధిక శ్రావణ మాసం సందర్భంగా రాబోయే శ్రావణమాసంలో తిరుమలగిరి పట్టణ ప్రజలు సుఖసంతోషాలు పచ్చని పంటలతో పిల్లాపాపలు సంతోషంగా ఉండాలని ఆర్థికంగా హార్దికంగా ఎంతో అభివృద్ధి చెందాలని కోరుతూ హిజ్రాలు బోనాలతో తిరుమలగిరి మున్సిపల్ పరిధిలోని మాలిపురం క్రాస్ రోడ్ నుండి తెలంగాణ చౌరస్తా మీదుగా సంత నుండి పాత గ్రామంలోని ముత్యాలమ్మ గుడి వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా సుమారు 40 మంది హిజ్రాలు డప్పు చప్పుళ్ళు శిగాలతో పసందైన నృత్యాలు చేసుకుంటూ భారీ ఊరేగింపుగా అమ్మవారికి బోనాలు చెల్లించారు.ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌జెండర్స్ అసోసియేషన్ నాయకులు కృపా,రమ,శృతి,వివిధ ప్రాంతాల హిజ్రాలు పాల్గొన్నారు.



డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఆరుగురికి జైలుశిక్ష

నవతెలంగాణ-మద్దిరాల

తుంగతుర్తి డివిజన్‌పరిధిలోని. వివిధ పోలీస్‌స్టేషన్ల పరిధిలో పోలీసులు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో బుధవారం తుంగతుర్తి సివిల్ కోర్టు న్యాయమూర్తి రాచర్ల శాలిని శిక్ష ఖరారు చేశారు.మొత్తం ఆరుగురికి ఒక్కరోజు జైలుశిక్షతో పాటు రూ.2వేల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు.



కండ్ల కలక పట్ల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-నేరేడుచర్ల

కండ్ల కలక పట్ల విద్యార్థులు తగిన జాగ్రత్తలు తీసుకొని అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ ఆరిఫ్ అన్నారు.మండలంలోని దిర్శించర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు కండ్ల కలక పరీక్షలు నిర్వహించారు.అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాగ్రత్తల్లో భాగంగా కండ్లజోడు ధరించాలని, కండ్ల కలక వచ్చిన వారికి దూరంగా ఉండాలన్నారు.కండ్ల ఎర్రబడడం, వాపురావడం, దురదపెట్టడం,మంటలు అంటుకుపోవడం, వెలుతురు సరిగా చూడకపోవడం వంటి లక్షణాలు ఉంటే డాక్టర్‌ను విధిగా సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, కట్టా మాధవి,ఫార్మాసిస్ట్ నాగరాజు,ఏఎన్ఎం వరలక్ష్మీ, ఉపాధ్యాయులు జి.శ్రీదేవి,వి.శ్రీనివాసరావు, జె.శ్రీనివాస్, ఎ.అశోక్‌కుమార్, ఎన్.విజయ్ కుమార్,ఎన్.కోటిరెడ్డి, స్వాతి, జి.శ్రీనివాస్, ఎస్‌కె.సభియా, వెంకటకృష్ణ, షబీనా పాల్గొన్నారు.

నాలుగు లేబర్ కోడ్‌లను ఎత్తివేయాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్



కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కాకులను కొట్టి గద్దలకు వేసినట్టు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడులు తెచ్చి కార్మిక చట్టాలను నిర్వీర్యం చేశారని,వెంటనే వాటిని ఎత్తివేయాలని సీఐటీయూ ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, ఇఫ్టూ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం కేంద్రకార్మిక సంఘాల పిలుపులో భాగంగా ఆ యా సంఘాల ఆధ్వర్యంలో సూర్యాపేట కలెక్టర్ కార్యాలయం ఎదుట మహా పడావ్ ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయాసంఘాల నాయకులు విదేశీ,స్వదేశీ కార్పొరేట్ దిగ్గజాలైన ఆధాని, అంబానీ ఖజానా నింపి ఎన్నికల్లో లబ్ది పొందాలని ప్రధాని మోడీ కుట్ర చేస్తున్నారన్నారు. కేంద్రంలోని బీజేపీ కార్మికులు, కర్షకుల మధ్య కుల,మత విధ్వంసం సృష్టిసూత దేశాన్ని హిందుస్థాన్‌గా మార్చేందుకు ఒకేభాష, ఒకే సంస్కృతి,ఒకే మతం,ఒకే జాతి సిద్ధాంతాన్ని ముందుకు తెస్తుందన్నారు.దీంతో మైనార్టీలకు రక్షణ లేకుండా పోయిందని తెలిపారు.లేబర్ కోడులకు వ్యతిరేకంగా జరిగే పోరాటంలో కార్మికులు ఐక్యంగా నిలబడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షకార్యదర్శులు నెమ్మాది వెంకటేశ్వర్లు, ఎం.రాంబాబు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మేకల శ్రీనివాస్,ఇఫ్టూ జిల్లా కార్యదర్శి గంట నాగన్న,ఐఎన్‌టీయూసీ జిల్లా నాయకులు చొక్కయ్యగౌడ్, ఏఐకేఎస్ జిల్లా కార్యదర్శి డేవిడ్‌కుమార్, వ్యవసాయ కార్మికసంఘంజిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు, నాయకులు రాజారావు,రాధాకృష్ణ, ప్రభాకర్, చెరుకు యాకలక్ష్మీ, ఎలకసోమన్నగౌడ్,డి.శ్రీనివాస్, రణపంగి కృష్ణ,వట్టెపు సైదులు, ముత్యాలు,యాతాకుల వెంకన్నతదితరులు పాల్గొన్నారు.

గృహలక్ష్మీ దరఖాస్తు స్వీకరణ తేదీ పొడిగించాలి



హుజూర్‌నగర్‌లో..

నవతెలంగాణ-మోతె

గృహలక్ష్మీ దరఖాస్ స్వీకరణ తేదీన పొడిగించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ విషయమై బుధవారం తహసీల్దార్ ప్రకాశ్‌రావును కలిసి వినతిపత్రం అందజేశారు.అనంతరం తహసీల్దార్‌ను సంఘం ఆధ్వర్యంలో శాలువా కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ముల్కూరు గోపాల్‌రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కిన్నెర పోతయ్య,సీఐటీయూ నాయకులు గుంటగాని ఏసు, డీవైఎఫ్ఐ మండల అధ్యక్షులు వెలుగు మధు,చేగువేరా పాల్గొన్నారు.

సూర్యాపేటకలెక్టరేట్: గృహలక్ష్మీ పథకం దరఖాస్తుల గడువును నెలరోజుల వరకు పెంచాలని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు నందిగామ సైదులు ప్రభుత్వాన్ని కోరారు.మునగాల మండలం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొంతింటి స్థలం ఉండి ఇల్లు నిర్మించుకునే పేదలు గృహలక్ష్మి పథకం కోసం ఈనెల 12వ తేదీలోపే దరఖాస్తు చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం గడువు విధించిందని గ్రామీణ ప్రాంతాల్లో మీ సేవ కేంద్రాలు అందుబాటులో లేకపోవడం సాంకేతిక కారణాలతో పనిచేయకపోవడం వలన ఈ గడువు సరిపోదన్నారు.ఈ కార్యక్రమంలో దళితులు సామాజిక వర్గాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌రూరల్ : గృహలక్ష్మీ పథకాన్ని దరఖాస్తు చేసుకునేందుకు కేవలం మూడురోజులు మాత్రమే ఉందని, చాలా మంది దరఖాస్తు చేసుకోలేదని ఈనెల 30 వరకు గడువును పొడిగించాలని సీపీఐ(ఎం) మండలకార్యదర్శి పోషణబోయిన హుస్సేన్ డిమాండ్ చేశారు.బుధవారం ఆయన మాట్లాడుతూ దరఖాస్తుతో పాటు కులం, ఆదాయం సర్టిఫికెట్లు కావాలని నిబంధన పెట్టడంతో మీసేవల చుట్టూ తిరుగుతూ దరఖాస్తుదారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు.కులం, ఆదాయం సర్టిఫికెట్స్ కావాలన్న నిబంధనను తొలగించాలని కోరారు.గ్రామీణ ప్రాంతాల్లో చాలా మంది ఇండ్ల స్థలాలకు పట్టాలు లేవని, కేవలం మహిళల పేరు పైనే దరఖాస్తు చేసుకోవాలనే నిబంధన పెట్టడం సరికాదన్నారు.భార్యభర్తలకు ఎవరిపేరు మీద పట్టా ఉన్నా ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు తంగెళ్ల వెంకటచంద్ర, చందాల భిక్షం, పిన్నపురెడ్డి వెంకట్‌రెడ్డి, సిద్దిల వెంకటయ్య, చింతకుంట్ల సీతారాములు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

- టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేశ్‌రెడ్డి అన్నారు.బుధవారం స్థానిక 43వ వార్డులో మున్సిపల్ కౌన్సిలర్ నామ అరుణ ప్రవీణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన గడపగడపకు కాంగ్రెస్ ప్రచార కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.తెలంగాణ సాధిస్తే ప్రజల బతుకులు బాగుపడతాయని కన్న కలలు కల్లలుఅయ్యాయన్నారు. సాధించిన తెలంగాణలో తొమ్మిదిన్నరేండ్ల కేసీఆర్ పాలనలో అర్హులకు కూడా సంక్షేమపథకాల ఫలాలు అందడం లేదన్నారు.కనీసం ఒక్క డీఎస్సీ వేసిన పాపాన పోలేదన్నారు.మంత్రి నిర్లక్ష్యం మూలంగా 43 వార్డు పూర్తిగా మురికి కూపంగా మారిందన్నారు.తమ పార్టీ అధికారంలోకి రాగానే 43 వ వార్డును దత్తత తీసుకొని అభివృద్ధి పరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పెద్దిరెడ్డి రాజా,కౌన్సిలర్ షఫీ ఉల్లా, గోదల రంగారెడ్డి, శెనగాని రాంబాబుగౌడ్, నేరెళ్లమధు, వెలుగువెంకన్న, ఫరూక్, కృష్ణ, వల్లస్ దేవేందర్, భాస్కర్‌నాయక్,మస్తాన్, స్వామినాయుడు పాల్గొన్నారు.

రేషన్ డీలర్ల కుటుంబాల్లో వెలుగులు నింపిన కేసీఆర్

నవతెలంగాణ-సూర్యాపేట

రేషన్ డీలర్ల కుటుంబాల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ వెలుగులు నింపారని రేషన్ డీలర్ల సంఘం నాయకులు పేర్కొన్నారు. రేషన్ డీలర్లకు కమీషన్ పెంచడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం స్థానిక సంఘ కార్యాలయంలో సీఎం కేసీఆర్, మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్, జగదీశ్‌రెడ్డి, గంగుల కమలాకర్ చిత్రపటాలకు పాలభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు చక్రహరి నాగరాజు, డాక్టర్ మొహీనుద్దిన్, నాగయ్య, వీరేందర్, కృష్ణ, ఖాజా, అన్నెపర్తి పద్మ, శైలజ, ముంతాజ్, సుజాత, గాలికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నాగారం :రాష్ట్ర ప్రభుత్వం డీలర్ల కమీషన్‌ను రూ.70 పైసల నుండి రూ.1.40 పైసలు పెంచినందుకు గాను బుధవారం డీలర్ల సంఘం మండలకమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షులు పాశం మధుసూదన్‌రెడ్డి, డీలర్లు వినీత, పుష్పాంజలి, మట్టమ్మ, లక్ష్మీసూరయ్య, లింగయ్య పాల్గొన్నారు.



సూర్యాపేటలో...

పీడీఎస్‌బియ్యంలో నాణ్యతను మెరుగుపర్చాలి

- ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్



పీడీఎస్ బియ్యంలో నాణ్యతను మెరుగుపర్చాలని నల్లగొండ ఎంపీ ఉత్తమ్ కుమార్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఢిల్లీలో జరిగిన ఆహార ధాన్యాల సేకరణ,పీడీఎస్ రేషన్ పంపిణీ పార్లమెంటరీ కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు.ప్రస్తుతం ప్రభుత్వం ఇస్తున్న రేషన్ బియ్యం ప్రజలు తినడానికి అనుకూలంగా లేరన్నారు.రేషన్ డీలర్లకు నెలకు రూ. 20వేలివ్వాలని కోరారు.కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఉచిత చికిత్స కోసం హెల్త్‌కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.హుజూర్‌నగర్, కోదాడలో మరిన్ని ఎఫ్‌సీఐ గోదాములు నిర్మించాలన్నారు.అదేవిధంగా జాతీయ చేనేత రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేనేత ఉత్పత్తులపై జీఎస్టీ పన్నును పూర్తిగా రద్దు చేయాలన్నారు.చేనేత కార్మికులకు సొసైటీలకు రుణమాఫీ ప్రకటించాలని కోరారు. చేనేత అభివృద్ధికి బడ్జెట్‌లో తగిన విడుదల చేయాలని, చేనేత ఉత్పత్తుల అమ్మకాలకు దేశంలోని అన్ని ప్రధానకేంద్రాలలో మార్కెట్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.

వారంలోగా క్రీడాప్రాంగణాల ఏర్పాట్లు పూర్తి చేయాలి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

వారంలోగా క్రీడాప్రాంగణాల ఏర్పాట్లు పూర్తి చేయాలని జెడ్పీ సీఈవో సురేష్ మండల అధికారులను ఆదేశించారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రతిగ్రామంలోనూ క్రీడాప్రాంగణాలను, సంపదవనాల పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు.ఐదు మెగా పల్లెప్రకృతివనాలకు ఒక్కటి మాత్రమే పూర్తయిందని, పెండింగ్‌లో ఉన్న నాలుగు మెగా పల్లెప్రకృతి వనాల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.ఈ సందర్భంగా కోటి మొక్కల పెంపకం, గృహలక్ష్మి పథకాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మహేందర్‌రెడ్డి, ఇన్‌చార్జి ఎంపీడీఓ బానాల శ్రీనివాస్, ఎంపీఓ దొడ్డి నరేష్, ఏపీఓ రవి, ఆర్ఐ దైద స్వప్న పాల్గొన్నారు.

యుద్ధభేరి సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-చిలుకూరు

పద్మశాలి రాజకీయ యుద్ధభేరి సభను విజయవంతం చేయాలని పద్మశాలి కోదాడ నియోజకవర్గ అధ్యక్షులు కొంగరి నర్సింహారావు కోరారు.బుధవారం మండలంలోని బేతవోలు గ్రామంలో పద్మశాలి యుద్ధభేరి సభ పోస్టర్ ఆవిష్కరించారు.పద్మశాలీల రాజ్యాధికార సాధన కోసం ఈ నెల 12వ తేదీన కోరుట్లలో రాజకీయాలకు అతీతంగా నిర్వహించే సభలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పద్మశాలి సంఘం చిలుకూరు మండల అధ్యక్షులు అనబత్తుల వేణు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అప్పం శ్రీనివాస్,చల్లమల్లనరేశ్, దూలం నగేష్, ఎలగందుల సుదర్శన్,మిట్టకోల్ యుగంధర్, సంగిశెట్టి గోపాల్,నక్క చంద్రం, గోలి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సినీ నటుడు మహేష్‌బాబు జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల మండలం దిర్శించర్ల గ్రామంలో హీరో మహేష్‌బాబు జన్మదిన వేడుకలు అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జి రాపోలు నవీన్‌కుమార్‌మహేష్ అభిమాన సంఘం అధ్యక్షులు నన్నెపంగ ఇళయరాజా, శ్రీను, హరీష్,నాగరాజు, అభిషేక్, రామకృష్ణ, వినయ్, సీతారాములు,మహేష్,ఇమ్మానుయేల్, శివ, రాజేష్, సందీప్, గోపి, అభిలాష్ పాల్గొన్నారు.

చెన్నకృష్ణారెడ్డి మృతి బాధాకరం

నవతెలంగాణ-మోతె

సిరికొండ మాజీ సింగిల్ విండో చైర్మెన్ మందడి చెన్నకృష్ణారెడ్డి(84)మృతి ఎంతో బాధాకరమని సిరికొండ పీఏసీఎస్ చైర్మెన్ కొండపల్లి వెంకటరెడ్డి అన్నారు.బుధవారం మండల పరిధిలోని సిరికొండ గ్రామంలో చెన్నకృష్ణారెడ్డి మృతదేహాన్ని సందర్శించి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో నారాయణగూడెం చైర్మెన్ జానకిరాంరెడ్డి, సర్పంచ్ నూకల సావిత్రమ్మ,బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు మందడి శివరంజనిరెడ్డి, కాంగ్రెస్ గ్రామఅధ్యక్షులు నందిగామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం


నవతెలంగాణ-కోదాడరూరల్

న్యాయవాదులు తమ వృత్తిలో ఎదురయ్యే ఒత్తిళ్ళ నుండి బయటపడేందుకు క్రీడలు సహకరిస్తాయని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.శ్యామ్‌సుందర్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కె.భవ్య అన్నారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా కోదాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు, కోర్టు సిబ్బందికి క్రీడాపోటీలు నిర్వహించారు.ఈ పోటీలను బుధవారం ప్రారంభించిన అనంతరం జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ చిత్తలూరి సత్యనారాయణ, బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు దేవబత్తిని నాగార్జునరావు, సాధు శరత్‌బాబు, సంయుక్త కార్యదర్శి సీతారామరాజు, కోశాధికారి జాపాషా, క్రీడా కార్యదర్శి పవన్‌కుమార్, కార్యవర్గ సభ్యులు దొడ్డశ్రీధర్, చలం, నాగరాజు, హేమలత పాల్గొన్నారు.

గోపాలమిత్రలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

నవతెలంగాణ-సూర్యాపేట

రాష్ట్రంలో ఉన్న 1530 మంది గోపాలమిత్రలను వెంటనే సీనియార్టీ ప్రకారం ఓఎస్‌లుగా అవకాశం కల్పించి మిగతా గోపాలమిత్రలకు కనీసవేతనం అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని గోపాలమిత్ర సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు చెరుకు శ్రీనివాస్ డిమాండ్ చేశారు.జిల్లా అధ్యక్షులు లింగయ్య గౌడ్ అధ్యక్షతన బుధవారం స్థానిక సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.23 ఏండ్లుగా పశుసంవర్ధక శాఖలో పశు గణాభివృద్ధి సంస్థలలో గోపాలమిత్రలు పని చేస్తున్నారని తెలిపారు.రైతు ఇంటి ముంగిట్లో కృత్రిమ గర్భధారణ సేవలందిస్తూ పశు వైద్యానికి రైతులకు వారధిగా ఉంటూన్నారని పేర్కొన్నారు.ఆ సంఘం జిల్లా అధ్యక్షులు లింగయ్యగౌడ్ మాట్లాడుతూ గోపాలమిత్రలకు ప్రమాద బీమా, డబుల్‌బెడ్రూం ఇండ్ల అవకాశం కల్పించాలని కోరారు.ప్రత్యేకరాయితీపై వాహనాలు ఇప్పించాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు రామకృష్ణ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మెరుగు రాములు, గౌరవ అధ్యక్షుడు శ్రీను ప్రసాద్, గోపాలమిత్రులు వెంకటేశ్వర్లు, రామకృష్ణ, ఉపేందర్,లక్ష్మయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.



12న మహాధర్నాను విజయవంతం చేయండి

నవతెలంగాణ-తిరుమలగిరి

ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఈనెల12న జిల్లా కేంద్రంలో ర్యాలీలు, ధర్నాలు సెప్టెంబర్ ఒకటిన హైదరాబాద్‌లో ఇందిరాపార్కు వద్ద మహా ధర్నా సభను విజయవంతం చేయాలని యూఎస్‌పీసీ జిల్లా నాయకులు ఎస్.సోమయ్య, ఆనందభాస్కర్ కోరారు. మండలకేంద్రంలోని తెలంగాణచౌరస్తాలో మహాధర్నాకు సంబంధించిన పోస్టర్‌ను వారు ఆవిష్కరించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో నాయకులు చల్లగుండ్ల సోమయ్య,వీఎల్ఎన్.చారి, వీరునాయక్, యాదయ్య, హుస్సేన్, ఖాదర్‌భాషా, జి.ఉపేందర్, డి.ఎల్లయ్య, నాగు, నాగయ్య, ఆర్.మారయ్య,బి.మహేశ్, శ్రీనివాస్, పి.వెంకటాద్రి, కే అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



సీపీఐ(ఎం)ఆర్థిక సహాయం

నవతెలంగాణ- రామన్నపేట

మండలంలోని వెల్లంకి గ్రామంలో సీపీఐ(ఎం) నాయకులు నకిరేకంటి చంద్రయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. ఆ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు .అనంతరం రూ.10,500 ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కూరెళ్ళ నరసింహ చారి, కార్యదర్శి అవనగంటి నాగేష్, బర్ల బాబురావు ,నకరకంటి మల్లయ్య, ఎర్రొళ్ళ నరసింహ, తలారి బిక్షం, కర్రె సంతోష్ తదితరులు అన్నారు.

నేడు భువనగిరికి మంత్రి జగదీశ్ రెడ్డి రాక

నవతెలంగాణ -భువనగిరిరూరల్

రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జి జగదీశ్ రెడ్డి గురువారం రానున్నట్టు కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఉదయం 10:30 గంటలకు రాయగిరి లోని సోమా రాధా కృష్ణ ఫంక్షన్ హాలులో విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్లకు రీ- అలాట్మెంట్ ఆర్డర్స్, జూనియర్ పంచాయతీ సెక్రెటరీలకు రెగ్యులరైజేషన్ ప్రొసీడింగ్స్ పంపిణీ చేసే కార్యక్రమానికి హాజరుకానున్నట్టు తెలిపారు

కార్మికులకు నష్టం చేసే లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్
- కలెక్టరేట్ ఎదుట జాతీయ కార్మిక సంఘాలధర్నా



నవతెలంగాణ -భువనగిరి రూరల్

కార్మికులకు నష్టం చేసే లేబర్ కోడ్‌లను కేంద్ర ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని, దేశ పాలన నుండి మోడీ గద్దె దిగాలని(క్విట్ మోడీ) సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ మతోన్మాద, కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా జాతీయ కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా సీఐటీయూ, ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ ఎదుట మహా పడావో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం నుండి బ్రిటిష్ వాన్ని తరిమి కొట్టడం కోసం ఇచ్చిన పిలుపు క్విట్ ఇండియా అని,నేటికి 81 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేడు అధికారంలో ఉన్న మోడీ బీజేపీ ప్రభుత్వం దేశ సంపదలను అమ్ముతూ దేశ ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని అన్నారు. కార్పొరేట్‌ల సేవలో మునిగిపోయారని, దేశాన్ని పాలించే అధికారం మోడీ ప్రభుత్వానికి లేదని పాలన నుండి తొలగిపోవాలని క్విట్ మోడీ,క్విట్ బీజేపీ అని విమర్శించారు. క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశ వ్యాపితంగా కార్మికులు,ప్రజలు పెద్ద ఎత్తున పోరాటాలలో పాల్గొంటున్నారని తెలిపారు. స్వాతంత్ర్యానికి పూర్వం పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని ,కార్మికుల ఎనిమిది గంటల పని దినాన్ని పన్నెండు గంటలు చేసిందని విమర్శించారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండి. ఇమ్రాన్, ఐఎన్‌టీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ప్రజ్ఞా నాయక్, ఐఎఫ్‌టీయూజిల్లా అధ్యక్షులు గడ్డం నాగరాజ్, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్ మాట్లాడారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరి పాండు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు, ఐఎన్‌టీయూసీ జిల్లా నాయకులు లగ్గొని వెంకటేశం, ఐఎఫ్‌టీయూ బుస శ్రీశైలం అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పైళ్ల గణపతి రెడ్డి, కార్మిక సంఘాల నాయకులు యం డి పాషా, శోభన్ బాబు, గొరిగే సోములు,శ్రీనివాస్,మంచాల మధు , రాధారపు మల్లేష్, పొట్ట యాదమ్మ ప్రజాసంఘాల నాయకులు చెక్క వెంకటేశం, ఈర్లపల్లి ముత్యాలు,గడ్డం వెంకటేశం, గనబోయిన వెంకటేష్, గోపగాని రాజు, వడ్డబోయిన వెంకటేష్ పాల్గొన్నారు.

గృహలక్ష్మి పథకం అర్హులను
గ్రామ సభల ద్వారా ఎంపిక చేయాలి

- దరఖాస్తు గడువును ఈనెల చివరి వరకు పెంచాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్



నవ తెలంగాణ -వలిగొండ

గృహలక్ష్మి పథకం అర్హులను గ్రామసభల ద్వారా సెలెక్ట్ చేయాలని ఈనెల 10 వరకు మాత్రమే ప్రభుత్వం గడువు పెట్టడం వల్ల అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకునే పరిస్థితి లేదని వెంటనే ప్రభుత్వం గడువును ఈ నెల చివరి వరకు పెంచాలని నిజమైన లబ్ధిదారులను గ్రామ సభల ద్వారా ఎంపిక చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానికంగా ఆ పార్టీ వలిగొండ మండల కమిటీ సమావేశం మండల నాయకులు మొగిలిపాక గోపాల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గృహలక్ష్మి పథకం కింద ఇల్లు లేని లబ్ధిదారులకు ఇండ్లు ఇస్తామని ప్రకటించడం దరఖాస్తు కోసం కేవలం రెండు రోజులు మాత్రమే అవకాశం కల్పించడం వల్ల అనేకమంది దరఖాస్తు చేసుకునే పరిస్థితులు లేవన్నారు. దరఖాస్తులకు కూడా అనేక ఆంక్షలను ప్రభుత్వం పెట్టిందని కులం ,ఆదాయం సర్టిఫికెట్లు రెండు రోజుల్లో ఏ రకంగా వస్తాయని ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే గడువును పెంచాలని డిమాండ్ చేశారు. ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా గ్రామ సభల ద్వారా నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని కోరారు. ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల దొబ్బతిన్న లింకు రోడ్లు ,బీటీరోడ్లకు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీజిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య , మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, ,మండల కార్యదర్శివర్గ సభ్యులు చీర్క శ్రీశైలం రెడ్డి,తుర్కపల్లి సురేందర్, కూర శ్రీనివాస్,కల్యూరి రామచందర్,మండల కమిటీ సభ్యులు గాజుల ఆంజనేయులు,కొండే కృష్ణయ్య,వాకిటి వెంకట్ రెడ్డి,కందడి సత్తిరెడ్డి కల్యూరి ముత్యాలు, కర్ణకంటి యాదయ్య,కవిడే సురేష్,భీమనబోయిన జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం



నవతెలంగాణ-చౌటుప్పల్

పట్టణకేంద్రంలోని రాజీవ్ స్మారక భవనంలో బుధవారం యువజన కాంగ్రెస్ 63వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మాదగోని శేఖర్‌గౌడ్ జెండావిష్కరించారు. కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీచేశారు. అనంతరం స్థానిక ప్రభుత్వాసుపత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజక వర్గ అధ్యక్షులు మహంకాళి రాజేశ్‌ఖన్నా, జిల్లా ప్రధానకార్యదర్శులు ఎమ్‌డి.గౌస్‌ఖాన్, పెద్దగోని రమేశ్‌గౌడ్, నాయకులు వెలుగు రాంబాబు, జొన్నకంటి మహేశ్, సిలివేరు సాయి, చెరుకు లింగస్వామిగౌడ్, తాళ్ల రమేశ్‌గౌడ్, కడెం లింగస్వామి, ఎర్ర గౌతమ్, నవీన్, సందీప్ పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

నవతెలంగాణ -చౌటుప్పల్ రూరల్

మండలంలోని పీపుల్ పహాడ్ గ్రామంలో రజక సంఘం కమ్యూనిటీ భవనం కోసంనిధులు మంజూరు చేయాలని గ్రామానికి చెందిన రజక సంఘం నాయకులు బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి త్వరలో భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కొండ యాదగిరి,ఉప సర్పంచ్ రాఘవేంద్ర గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ వినుకొండ సత్యనారాయణ, బీఆర్‌ఎస్ మండల ఉపాధ్యక్షుడు మెట్టు మహేశ్వర్ రెడ్డి,ఆలయ మాజీ చైర్మెన్‌రోషనగారి అశోక్ గౌడ్,జంగయ్య, లింగస్వామి,నరసింహ పాల్గొన్నారు.



కోమటిరెడ్డి లక్ష్మీ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-చౌటుప్పల్

కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్మెన్ కోమటిరెడ్డి లక్ష్మీ జన్మదిన వేడుకలను బుధవారం పట్టణకేంద్రంలోని అమ్మా నాన్నా అనాథా శ్రమంలో బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు ఉడుగు వెంకటేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీచేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దూడల బిక్షంగౌడ్, పబ్బు రాజుగౌడ్, మొగుదాల రమేశ్‌గౌడ్, కౌన్సిలర్లు పోలోజు శ్రీధర్‌బాబు, కొయ్యడ సైదులుగౌడ్, నాయకులు ఉబ్బు వెంకటయ్య, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, అంతటి బాలరాజు, సందగల్ల సతీశ్, బక్క శ్రీనాథ్, చింతకింది గణేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

పనులు త్వరగా పూర్తి చేయాలి

నవతెలంగాణ- సంస్థాన్ నారాయణపురం

మండలంలో వివిధ శాఖల ద్వారా చేపడుతున్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని మండల ప్రత్యేకధికారి జైపాల్ రెడ్డి సూచించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.డిపార్ట్‌మెంట్ వారిగా చేపడుతున్న పనుల వివరాలను తెలుసుకున్నారు.ప్రారంభమైన పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ సమావేశం లో ఎంపీడీఓ ఆవుల రాములు, ఏపీవో ప్రశాంతి,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గొర్ల పంపిణీ ప్రక్రియ వేగవంతం చేయాలి



నవతెలంగాణ -ఆలేరుటౌన్

ఆలేరు నియోజకవర్గంలో గొర్ల పంపిణీ ప్రక్రియ వేగవంతం చేయాలని కోరుతూ గొర్ల కాపరుల సంఘం సభ్యులు బుధవారం, సంఘం రాష్ట్ర చైర్మెన్ దూదిపేట్ల బాలరాజు, అధికారి రామచంద్రం లను, హైదరాబాదులోని వారి కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఆలేరు పట్టణం,మండలంలో గొర్ల కాపర్లు డీడీలు కట్టి ఇప్పటివరకు పంపిణీ కాకపోవడంతో ఎదురుచూస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో గొర్ల కాపరుల సహకార సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా డైరెక్టర్ లు, జల్లి నరసింహులు, సూర్యనారాయణ,ఎగిడి లక్ష్మణ్, దయ్యాల సంపత్, బీజాని బాలరాజ్, మండల రామ్మూర్తి, చిన్నం బాలయ్య, పేరపు సత్తయ్య, జింకల భరత్‌తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీ పరికరాలు ఎప్పుడిస్తారు?

టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి

నవతెలంగాణ -ఆలేరురూరల్

రైతులకు సబ్సిడీ పరికరాలు ఎప్పుడిస్తారని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి ప్రశ్నించారు. బుధవారం మండలంలోని కొల్లూరు గ్రామంలో విలేకర్లతో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రైతులకు సబ్సిడీ పరికరాలు సంవత్సరానికి ఒకసారి ఇచ్చేవారన్నారు. రాష్ట్రం ఏర్పడి తొమ్మిదేండ్లు అవుతున్నప్పటికీ ఒక్క రైతుకు కూడా సబ్సిడీ పరికరాలు ఇవ్వకపోవడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి శ్రీపాల్ రెడ్డి ,మాజీ సర్పంచ్ శంకరయ్య, మాజీ పాల సంఘం చైర్మన్ దశరథ ,గ్రామ శాఖ అధ్యక్షురాలు దీప, పార్టీ నాయకులు రంగయ్య, గణేష్ ,అంజయ్య, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



కేంద్ర ప్రభుత్వం నూలుపై జీఎస్టీ రద్దు చేయాలి

- ప్రభుత్వ విప్ గొంగిడి సునీత



నవతెలంగాణ -ఆలేరుటౌన్

కేంద్ర ప్రభుత్వం, చేనేత కళాకారులకు నులు పై విధిస్తున్న జీఎస్టి ని వెంటనే రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్రెడ్డి అన్నారు. ఆలేరు పట్టణంలో బుధవారం చేనేత వారోత్సవాలలో భాగంగా షాదీ ఖానా ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నేత కార్మికులు అప్పుల పాలై ఆత్మహత్యలకు పాల్పడ్డారని అన్నారు. తెలంగాణ ఉద్యమ రథసారధి కేసీఆర్ నేతృత్వంలో పార్టీ సభ్యులమంతా భిక్షాటన చేసి, మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం తో ఆదుకున్నామని గుర్తు చేశారు. చేనేత కార్మికులు ప్రపంచానికి నాగరికత నేర్పారన్నారు. చేనేత కళాకారులుగా ప్రభుత్వం గుర్తించిందన్నారు. ఇక్కత్ నూతన డిజైన్ బ్రాండ్లకు ప్రత్యక్షంగా పరోక్షంగాప్రభుత్వం పెయింటెడ్ తెచ్చిందన్నారు. కళాకారులకు చేనేత మిత్ర రైతుబంధు తరహాలో, 2016 రూపాయల పెన్షన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. పట్టణంలో క్లస్టర్ ఏర్పాటుకు మాజీ సర్పంచ్ చింతకింది మురళి, చింతకింది వెంకటేశ్ ఎంతో కృషి చేశారన్నారు. మార్కెట్ కమిటీ చైర్మెన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్, వైస్ చైర్మన్ పోరెడ్డి శ్రీనివాస్,మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, మాజీ జెడ్పిటిసి బొట్ల పరమేశ్వర్, మాజీ సర్పంచ్ చింతగింది మురళి సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం నేతా కార్మికులను జ్ఞాపికలు అందజేసి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఏడి,కే. విద్యాసాగర్ సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో పిఎసిఎస్, వైస్ చైర్మెన్ చింతకింది చంద్రకళ మురహరి, జిల్లా ఆర్టిఏ సభ్యులు పంతం కృష్ణ,మార్కెట్ డైరెక్టర్ పాశికంటి శ్రీనివాస్, పత్తి వెంకటేష్,కౌన్సిలర్ బేతి రాములు, చేనేత సంఘం సభ్యులు దుడుక ఉప్పలయ్య, గుజ్జ. అశోక్, ముదిగొండ శ్రీకాంత్, జింకల రామకృష్ణ, అంకం మల్లేష్, ఎలగందుల రామ రుషి, మెరుగు కృష్ణ, యాదగిరి, సిద్ధులు, నారాయణ, సిద్ధులు, పుండరీకం ,సుదర్శన్, బిక్షపతి, నరేందర్ ,కృష్ణమూర్తి ,వెంకటేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ డైరెక్టర్ కిష్టయ్యని పరామర్శించిన సునీత

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గొంగిడి సునీత బుధవారం సికింద్రాబాద్ యశోద హాస్పిటల్ లో గుండెకు స్టంట్సు వేసుకొని, విశ్రాంతి తీసుకుంటున్న ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోరు కొప్పుల కిష్టయ్యను పరామర్శించారు, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

ప్రభుత్వానికి మద్యం షాపుల మీద ఉన్న ప్రేమ పేదల లేదు

- టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐలయ్య యాదవ్



నవతెలంగాణ- సంస్థాన్ నారాయణపురం

ప్రభుత్వనికి మద్యం షాపుల టెండర్ల మీద ఉన్న ప్రేమ గృహలక్ష్మీ పథకంతో పేదలకు ఇచ్చే ఇండ్ల పై లేదని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జి జక్కలి ఐలయ్య యాదవ్ విమర్శించారు.బుధవారం ఆ పార్టీ కార్యలములో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.మద్యం దుకాణాల టెండర్ల దరఖాస్తుకు 15 రోజుల సమయం ఇచ్చిన ప్రభుత్వం గృహలక్ష్మి పథకంలో ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకునే పేదవారికి మూడు రోజులు మాత్రమే గడువు ఇవ్వడం ఎంత వరకు సమంజసంమని ప్రశ్నించారు.పేదలఇళ్లకు మూడు లక్షల ఇస్తామంటు తక్కువ సమయం ఇచ్చి దరఖాస్తులు చేసుకోవాలనడం సరికాదన్నారు.ఈ సమావేశంలో మండల కన్వీనర్ ఏర్పుల సుదర్శన్, టీఎన్టీయూసీ ర్యదర్శి కొలను వేణుగోపాల్ రెడ్డి, నాయకులు ముత్యాల విజయ్ కుమార్, అవ్వారి సుబ్బారావు. వలిగొండ మాధవ్. దుబ్బాక స్వామి,కొర్ర రాము,వావిల్ల సత్తయ్య,బొంగు జంగయ్య,బొల్లేపలి భగవంతు,బొడిగే నరసింహ,రాములు, ముత్యాల బిక్షపతి,గోపరాజు బిక్షం, రఘు,బజారు తదితరులు పాల్గొన్నారు.

మార్పుతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం



నవతెలంగాణ -యాదగిరిగుట్ట రూరల్

మార్పుతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని బీర్ల ఐలయ్య అన్నారు. బుధవారం, యాదగిరిగుట్ట మండలం లోని కాచారం, సాధువెల్లి, ధర్మారెడ్డిగూడెం, కముటంగూడెం, గ్రామాల్లో ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య, వాటర్ క్యాన్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మార్పు కావాలంటే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మనకు ఇచ్చిన ఆయుధం ఓటు హక్కు దాన్ని సద్వినియోగపరుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలోఎంపీపీ చీర శ్రీశైలం, మండల పార్టీ అధ్యక్షుడు కానుగు బాలరాజు గౌడ్, యాదగిరిగుట్ట మాజీ టౌన్ అధ్యక్షుడు గుండ్లపల్లి భరత్ గౌడ్, నీలం వెంకటస్వామి, రామచందర్, నాయకులు,గ్రామశాఖలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇస్మాయిల్ సేవలు మరువలేం



నవతెలంగాణ - భువనగిరి

భువనగిరి సీనియర్ న్యాయవాది ఐలు జిల్లా కార్యదర్శి ఎండి.ఇస్మాయిల్ న్యాయవాదుల సమస్యల పరిష్కారం కోసం, ప్రజలకు చేసిన సేవలు మరువలేవని వక్తలు పేర్కొన్నారు. ఇస్మాయిల్ సంతాప సభ బుధవారం భువనగిరి కోర్టు ప్రాంగణంలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇస్మాయిల్ తో తమకు ఉన్న మిత్రుత్వాన్ని జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు .ఈ సందర్భంగాజిల్లా ప్రధాన న్యాయమూర్తి కే.మారుతి దేవి, న్యాయమూర్తులు మురళి మోహన్, కే.దశరథ రామయ్య, ఐలు సత్యనారాయణ మాట్లాడారు ఈ కార్యక్రమంలో భువనగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షులు నాగారం అంజయ్య, ఉపాధ్యక్షులు కుక్కదువు సోమయ్య, కేశవరెడ్డి నరసింహ యాదవ్, బాబురావు, గుడ్ల స్వామి, గజ్జల రవీందర్ రెడ్డి, గోదా వెంకటేష్ గౌడ్ సుదగాని రవి గౌడ్, ఆలేరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు రావుల రవీందర్ రెడ్డి, రామన్నపేట న్యాయవాదులు,జిల్లా న్యాయవాదులు పాల్గొన్నారు.

సోలార్‌చరక తయారు చేసిన నవీన్



నవతెలంగాణ-బొమ్మలరామారం

బొమ్మలరామారంలోని ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయుడు గా పనిచేస్తున్న కోట నవీన్ జాతీయ చేనేత దినోత్సవ సందర్భంగా చిన్న సోలార్ తో 24 గంటలు తిరిగే సోలార్ చరక ను తయారు చేశాడు అతి చిన్న మోటర్ అమర్చి టేకు కొట్టేతో చక్రాన్ని తయారుచేసి మోటార్ చక్రానికి నైలాన్ దారంతో అనుసంధానం చేసి కరెంటుతో అవసరం లేకుండా సూర్యుని సహాయంతో సోలార్ పలకను అమర్చి 24 గంటలు తిరిగే విధంగా చరక నమూనాను తయారు చేశారు టీచర్ కోట నవీన్ కు ఇది తయారు చేయడానికి వారం రోజుల పాటు సమయం పట్టింది అని తెలిపారు తోటి ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు మాట్లాడుతూ కోట నవీన్ గారు అందరికంటే భిన్నంగా ఆలోచిస్తూ ఎప్పుడు ఏదో ఒకటి కొత్తగా రూపొందించాలనే ఆలోచనలను విద్యార్థులకు చెప్పు రాష్ట్రంలో మరియు జిల్లాలో జరిగిన పలు సైన్స్ ఎగ్జిబిషన్లో పాల్గొని ఆదర్శ పాఠశాల అయిన బొమ్మలరామారం గుర్తింపు తెచ్చారు. గతంలో జరిగిన సైన్స్ ఎగ్జిబిషన్లో అవార్డులు గెలుచుకొని జిల్లా కలెక్టర్ మరియు ముఖ్యమంత్రి కార్యాలయం అదనపు కార్యదర్శి స్మిత సబర్వాల్ చేతుల మీదుగా విద్యార్థులతో పాటు టీచర్ కోట నవీన్ గారు అవార్డ్స్ తీసుకున్నారు. ఢిల్లీలో జరిగిన జాతీయ సైన్స్ ఎగ్జిబిషన్లో విద్యార్థులు పాల్గొని ఇన్స్పైర్ అవార్డు తీసుకోవడం జరిగింది.



మోత్కూరులో ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అనిల్ కుమార్



నవతెలంగాణ-మోత్కూరు

మోత్కూరులో ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేయాలని, పాలకులు ఎన్నికల్లో ఇచ్చిన హామీని అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ యాదాద్రి జిల్లా అధ్యక్షుడు బుర్రు అనిల్ కుమార్ డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమరభేరి సైకిల్ యాత్ర బుధవారం మోత్కూరుకు చేరుకున్న సందర్భంగా ఎస్ఎఫ్ఐ కార్యకర్తలు స్వాగతం పలికారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ పాఠశాలకు చేరుకుని పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలించారు. మధ్యాహ్న భోజనం నాణ్యతగా పెట్టడం లేదని, అన్నంలో పురుగులు ఉన్నాయని, ఉడికి ఉడకని గుడ్లు పెడుతున్నారని, కూరలు రుచిగా ఉండటం లేదని, రాగి జావ రుచిగా ఉండటం లేదని విద్యార్థులు వారి దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని రకాల సదుపాయాలు కల్పించాలని, నాణ్యమైన విద్యాబోధనకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల నుంచి వసూలు చేసే పరీక్ష ఫీజులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఇంజ ప్రశాంత్, సైకిల్ యాత్ర సభ్యులు మేడబోయిన మమత, వేముల నాగరాజు, లవుడియా రాజు, చింతల శివ, సాయి, బుగ్గ ఉదయ్, పుట్టాల ఉదయ్, పెరిక రాఖేష్, అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

గృహలక్ష్మి పథకం గడువును ఈనెలాఖరు వరకు పొడిగించాలి



నవతెలంగాణ-మోత్కూరు

గృహలక్ష్మి పథకం దరఖాస్తుల స్వీకరణ గడువును ఈనెలాఖరు వరకు పొడిగించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుడు బొల్లు యాదగిరి డిమాండ్ చేశారు. దరఖాస్తుల స్వీకరణ గడువును పొడిగించాలని కోరుతూ ఆ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం మోత్కూరు తహసీల్దార్కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వంత స్థలం ఉన్నవారు ఇల్లు నిర్మించుకోవడానికి ప్రభుత్వం రూ.5 లక్షల సాయంచేస్తామని కొన్ని సంవత్సరాలుగా ప్రజలను మభ్యపెడుతూ వచ్చిందని, ప్రస్తుతం రూ.3 లక్షలు ఇస్తామని చెప్పి దరఖాస్తు గడువును కేవలం మూడు రోజులు మాత్రమే ఇవ్వడంతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, నాయకులు చింతకింది సోమరాజు, మెతుకు అంజయ్య, కొంపెల్లి గంగయ్య, వడ్డెపల్లిలక్ష్మణ్, గుండు లక్ష్మీ, పల్లపు లత, బొంత నర్సయ్య, శ్రీగిరి జ్యోతి, లక్ష్మీ, శంకర్‌పాల్గొన్నారు.

తుర్కపల్లి : గృహలక్ష్మి పథకం దరఖాస్తు గడువును పెంచాలని కోరుతూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ మాట్లాడుతూ.. గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు గడువును 15రోజుల వరకు పెంచాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల నాయకులు కొక్కొండ లింగయ్య, సిల్వర్ పెంటయ్య, తూటి వెంకటేశం, కాసరబోయిన గోపాల్ ,భూక్య లక్ష్మి, భూక్యతార్య ,తదితరులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం : గృహలక్ష్మి దరఖాస్తుల గడువు తేదీని పొడిగించి లబ్దిదారులను గ్రామసభల్లో ఎంపిక చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ర్యకల శ్రీశైలం డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో విలేకర్లతో మాట్లాడుతూ.. గ్రామ సభలు నిర్వహించి లబ్దిదారులను గుర్తించాలని,ఆన్లైన్లో దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం ఇచ్చిన గడువు తేదీని మరో 15 రోజులు పాటు పొడిగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మచారి, మధు, లక్ష్మయ్య ,మొక్కర్ల ,పున్నమ్మ, భారతమ్మ, మంగమ్మ ,శీను పాల్గొన్నారు.

భువనగిరి రూరల్ : ప్రభుత్వం ప్రకటించిన గృహలక్ష్మి పథకం దరఖాస్తుల గడువు పొడిగించాలని కోరుతూ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపి కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డికి వినతి పత్రం అందజేశారు. గృహలక్ష్మి దరఖాస్తులకు కనీసం 20 రోజుల సమయం కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుక్కదువు సోమయ్య, సీనియర్ నాయకులు దొనకొండ రాములు, నక్కల ఆదినారాయణ, పోకల యాదగిరి, మాజీ కౌన్సిలర్ తాడూరి నరసింహ, మాజీ కోఆప్షన్ నెంబర్ సయ్యద్ ముల్తానిషా, పసుపులేటి సంతోష్, ఎండి యాకూబ్ పాషా, బండి శంకర్, భరత్, జహంగీర్, శ్రీధర్ పాల్గొన్నారు.

గృహలక్ష్మి పథకానికి సంబంధించి దరఖాస్తులను కేవలం మూడు రోజులు సమయాన్ని ఇవ్వడాన్ని నిరసిస్తూ బుధవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. డిప్యూటీ తహసిల్దార్ మంజుల రెడ్డి కి వినతి పత్రం ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మండల కాంగ్రెస్ అధ్యక్షులు మచ్చ నరసింహ గౌడ్, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరికొండ శివకుమార్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు గుమ్మడల్లి రమేష్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు షేక్ షానూర్, మాజీ ఎంపిటిసి జిన్నా మల్లేష్, పుట్ట కృష్ణ, ఉడుత కార్తీక్, మచ్చ మల్లేష్, దానయ్య లు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మీ పథకం దరఖాస్తు తేదీ గడువు పొడిగించాలని కోరుతూ బుధవారం చౌటుప్పల్ ఆర్డీఓ జగన్నాథరావుకు డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె మధుకృష్ణ మాట్లాడారు. గృహలక్ష్మీ పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు మూడు రోజులు మాత్రమే గడువు ఇవ్వడంతో కావాల్సిన పత్రాలు సకాలంలో సమకూర్చుకోలేకపోవడం వల్ల దరఖాస్తు చేసుకోలేకపోతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుణమోని అయిలయ్య, బోదాసు వెంకటేశ్, ఎస్‌కె.మదార్, తలాటి రాజు ఉన్నారు.

ఆలేరుటౌన్ : గృహ లక్ష్మీ దరఖాస్తుల గడువు తేదీని పొడగించి , లబ్దిదారులను వార్డు సమావేశాల ద్వారా ఎంపిక చేయాలని , సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి ఎంఏ , ఇక్బాల్ ఆలేరు పట్టణంలో బుధవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం గృహలక్ష్మి పేరుతో ఇండ్ల నిర్మాణానికి మూడు లక్షల రూపాయలు ఇవ్వడానికి లబ్దిదారుల ఎంపిక చేసేందుకు సిద్ధమవుతున్నపరిస్థితుల్లో, పట్టణంలోని ప్రతి వార్డులో సంబంధిత అధికారులతో వార్డు సభలు నిర్వహించి లబ్దిదారులను ఎంపిక చేయాలని పేర్కొన్నారు. ప్రకటన విడుదల చేసిన వారిలో సీఐటీయూ పట్టణ కన్వీనర్ మోరిగాడి రమేష్, ఘనగాని మల్లేష్, తాళ్లపల్లి గణేష్, చెన్న రాజేష్, కాసుల నరేష్, ఎలుగల శివ, బోనగిరి గణేష్ ,వడ్డెమాను విప్లవ్ పాల్గొన్నారు.

గద్దర్ చుట్టూ రాజకీయ విషవలయం చుట్టడం సరికాదు

నవతెలంగాణ-సూర్యాపేట

ప్రజాయుద్ధ నౌక గద్దర్ మరణాంతరం బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న వితండవాదన, బాధ్యతారహితమైన ప్రవర్తన ప్రజలను కలచి వేస్తుందని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్ బుధవారం ఒక ప్రకటనలో విమర్శించారు. గద్దర్ తన జీవితకాలం ప్రజల పక్షాన నిలబడి పాలకవర్గ దోపిడి విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్వహించారని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలోనూ ఎన్నికల అవకాశవాద ధోరణులను వ్యతిరేకిస్తూ ప్రజా ఉద్యమంలోనే కొనసాగాడని తెలిపారు.

ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులుగా మేడి కృష్ణ మాదిగ

నవతెలంగాణ-ఆత్మకూర్ఎస్



ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులుగా మేడి కృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం మండల పరిధిలోని నెమ్మికల్ ఎస్ఎన్ ఫంక్షన్‌హాల్‌లో జిల్లా ఇన్‌చార్జి తురుగంటి అంజయ్య మాదిగ, కో ఇన్‌చార్జి ములకలపల్లి రవి మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశం నిర్వహించారు. అనంతరం మండలకమిటీని ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధిగా మిరియాల చిన్ని, ప్రధాన కార్యదర్శిగా తిప్పర్తి గంగరాజు మాదిగ, పోకల మధుసూదన్ మాదిగ, ఉపాధ్యక్షులుగా పల్లెల నాగయ్య, బొడ్డు లింగయ్య వీరమల నవీన్ మాదిగ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో పల్లెల రాములు మాదిగ, కుషన్‌పెల్లి దామోదర్ మాదిగ, ఇరుగు మధు , పిడమర్తి ప్రసాద్‌మాదిగ, యాతాకుల వెంకన్నమాదిగ, బోలెపాక మహేష్‌మాదిగ, బొడ్డు పీటర్, ఇరుగు అబ్బయ్యమాదిగ, నవిలే మురళీమాదిగ, పాల్వాయి వెంకటేశ్‌మాదిగ, పగడాల కర్నాకర్ మాదిగ,తదితరులు పాల్గొన్నారు.

గద్దర్‌కు నివాళులు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ప్రజాయుద్ధ నౌక విప్లవకారుడు గద్దర్‌కు సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, నాయకులు రమేష్, సీనియర్ కళాకారుడు దొంతగాని సత్యనారాయణ,సోమగాని కృష్ణ, పశ్యావెంకట్‌రెడ్డి, గుండెబోయిన వెంకన్న పాల్గొన్నారు.

ఘనంగా గిరిజన హక్కుల దినోత్సవం

నవతెలంగాణ-దామరచర్ల

ప్రపంచ గిరిజన హక్కుల దినోత్సవ వేడుకలను దామరచర్ల మండలం నరసాపురం గ్రామంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం జెండాను గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్.పాపానాయక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మాలోతో వినోద్‌నాయక్ మాట్లాడారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఉభయ రాష్ట్రాలలో ఎస్టీల మధ్య చిచ్చు పెట్టాలని మణిపూర్ సంఘటన మాదిరిగా మరణ హోమం సృష్టించాలని ప్రయత్నిస్తున్న సోయం బాబురావును ఎంపీ పదవి నుండి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం మండల కార్యదర్శి భూక్యా విజయ్‌నాయక్, సురేష్, మేశ్య, వినోద్ పాల్గొన్నారు.

డీసీపీ వెంకటేశ్వరరావును సస్పెండ్ చేయాలి

నవతెలంగాణ-దేవరకొండ

ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల నాయకులపై అకారణంగా చేయి చేసుకున్న డీసీపీ వెంకటేశ్వరరావును సస్పెండ్ చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు వల్లమల్ల ఆంజనేయులు డిమాండ్ చేశారు. బుధవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సచివాలయ ముట్టడి తలపెట్టి ముందుకుసాగుతున్న సందర్భంలో రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠరెడ్డి, ఉపాధ్యక్షులు రెహమాన్, రాష్ట్ర నాయకులను పిడిగుద్దులు గుద్దుతూ సచివాలయానికి రావొద్దంటూ దాడి చేసిన డీసీపీపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

డిండి : ఏఐఎస్ఎఫ్‌నాయకులపై దాడి చేసిన డీసీపీ వెంకటేశ్వర్‌రావును సస్పెండ్ చేయాలని ఆ సంఘం డివిజన్ అధ్యక్షులు సురిగి వినయ్ బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-నాంపల్లి

మండలంలోని నర్సింహులగూడెం గ్రామంలోని బీఆర్ఎస్ కార్యకర్త బూడిద శ్రీను పాముకాటుకు గురై వారం రోజులపాటు హాస్పిటల్ లో చికిత్స పొంది ఇటీవల డిశ్చార్జ్ అయ్యాడు. సర్పంచ్ బలుగురి విష్ణువర్ధన్ సాగర్ ద్వారా విషయం తెలుసుకున్న నాంపల్లి ఎంపీపీ ఏడుదొడ్లశ్వేత రవీందర్ రెడ్డి శ్రీను ఖర్చుల నిమిత్తం ఐదువేల రూపాయలు పంపించి ఫోన్లో పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బలుగూరి విష్ణువర్ధన్ సాగర్, నాంపల్లి ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు సపవాత్ సర్దార్, గ్రామ శాఖ అధ్యక్షులు కటం శంకర్, బి ఆర్ ఎస్ మండల నాయకులు, జాల వెంకటయ్య, వార్డుసభ్యులు కాటవీరస్వామి, కాటం రాములు, కాటం పరమేష్ ,కాటన్ మల్లయ్య, కాటం కోటేష్ పాల్గొన్నారు.

మొక్కితే వరాలిచ్చే తల్లి ఊర ముత్యాలమ్మ

నవతెలంగాణ-సూర్యాపేట



మొక్కితే వరాలు ఇచ్చే తల్లి శ్రీ ముత్యాలమ్మ అమ్మవారని మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్ అన్నారు. ఈ నెల 13న న జరిగే శ్రీ శ్రీ శ్రీ ఊర ముత్యాలమ్మ అమ్మవారి బోనాల పండుగ మహోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం ముత్యాలమ్మ దేవాలయంలో ఏర్పాట్లను పరిశీలించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆమె మాట్లాడారు. దేవాలయంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మున్సిపాలిటీ, పోలీస్ శాఖ సహకారంతో ఏర్పాట్లు చేయనున్నట్టు తెలిపారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి తన తల్లి జ్ఞాపకార్థం దేవాలయానికి ఆర్చి నిర్మించడంతో దేవాలయానికి కొత్త కళ వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామానుజులరెడ్డి, పట్టణ సీఐ రాజశేఖర్, ఎస్సై మహేంద్రనాథ్, దేవాలయ కమిటీ అధ్యక్షులు సారగండ్ల రాములు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఆకుల లవకుశ, సారగండ్ల శ్రీనివాస్, సారగాండ్ల కోటేష్, కోలా నాగరాజు, గుంటి సైదులు, వెంకులు, వెంకటేశం, అర్వపల్లి లింగయ్య, కొల లక్ష్మయ్య, ఇండ్ల వెంకటలక్ష్మి, ఎస్. వెంకన్న, మొర జానకిరమూలు, ఎస్.రంగయ్య, బసవయ్య, బైరు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

25వతేదీకి యాదవయుద్ధభేరి సభ వాయిదా

నవతెలంగాణ-హాలియా

సీట్లవాటా, ఆర్థిక వాటా, రాజ్యాధికారమే అంతిమబాట నినాదంతో యాదవ విద్యావంతుల వేదిక, యాదవ సంఘాల ఐక్యకార్యాచరణ కమిటీ ఆగస్టు 13 న నిర్వహించాలనుకున్న యాదవ యుద్ధభేరి సభను ఈనెల 25వ తేదీకి వాయిదా వేశామని యాదవ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షుడు ఈరటి బాలరాజు యాదవ్ యాదవ్‌తెలిపారు. బుధవారం నాగార్జునసాగర్ నియోజకవర్గకేంద్రం అనుములలో జరిగిన నియోజకవర్గస్థాయి విద్యావంతుల వేదిక సమావేశంలో ఆయన ఈ విషయాలను తెలియజేశారు. సమావేశ అనంతరం యాదవ యుద్ధభేరి పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం నియోజకవర్గంలో విద్యావంతులవేదిక నూతన బాధ్యులకు నియామక పత్రాలు అందజేశారు. విద్యావంతుల వేదిక నియోజకవర్గ అధ్యక్షులు నడ్డి బాలరాజు యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నల్లగొండ మార్కెట్ కమిటీ చైర్మెన్ చీర పంకజ్ యాదవ్, హాలియా మార్కెట్ కమిటీ చైర్మెన్ జవ్వాజి వెంకటేశంయాదవ్, యాదవ సంఘం రాష్ట్ర నాయకులు ఎల్వీ యాదవ్, యాదవ విద్యావంతుల వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవుదొడ్డి రాహుల్‌యాదవ్, విద్యావంతుల వేదిక జిల్లా మీడియా ఇన్‌చార్జిమామిడి దుర్గాప్రసాద్ యాదవ్, యాదవ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు తరాల పరమేశ్ యాదవ్, విద్యావంతుల వేదిక జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి గుండెబోయిన జానయ్య యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు కడారి యాదయ్య యాదవ్, మంగదుడ్ల శ్రీనివాస్ యాదవ్, నాయకులు బూడిద గోవిందు యాదవ్, జెల్లల సత్యం యాదవ్ పాల్గొన్నారు.

34వ రోజు కొనసాగిన జీపీ కార్మికుల సమ్మె

నవతెలంగాణ-నాంపల్లి

మండలంలో గ్రామపంచాయతీ కార్మికుల 34వ రోజు సమ్మెకు బుధవారం రేఖ్యాతండా సర్పంచ్ రమావత్ సురేందర్‌నాయక్ సంఘీభావం తెలిపి మాట్లాడారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి, గ్రామపంచాయతీ కార్మికుల ఎంప్లాయిస్,వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు నాంపల్లి నరేష్, ప్రధానకార్యదర్శి పల్లేటి హరికృష్ణ, అబ్బనబోయిన వెంకటయ్య, స్వామి, యాదగిరి, శ్రీశైలం, రవి, మరియమ్మ గణేష్, అరుణ, సబిత, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ మండల కార్యవర్గ సమావేశం

నవతెలంగాణ-చిట్యాలటౌన్

బీజేపీ మండల కార్యవర్గ సమావేశం బుధవారం పట్టణకేంద్రంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు పొట్లపల్లి నరసింహ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చేపూరి రవీందర్ మాట్లాడారు. ఈనెల 11న రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డి ఉమ్మడి నల్లగొండ జిల్లాలోపర్యటించనున్నట్టు తెలిపారు. కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత మూర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాస శ్రీనివాస్ ,బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి గంజి గోవర్ధన్ ,మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు పాపని వనజ వాసుదేవులు, జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె వెంకన్న గౌడ్ ,మండల సహ ఇన్చార్జులు చికిలంమెట్ల అశోక్, జయారపు రామకృష్ణ, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు నాగాచారి, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు నర్రా మాధవి గోపాల్ రెడ్డి,బిజెపి సీనియర్ నాయకులు పీకే వెంకన్న లు పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం

నవతెలంగాణ- కోదాడరూరల్

మండలపరిధిలోని భీక్యతండా,కోమరబండ, నల్లబండగూడెంలలో బుధవారం పశు వైద్య పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో పశువులకు ఉచితంగా గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమం మండల పశు వైద్యాధికారి నాగేంద్రబాబు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది, వీఎల్ఓలు వెంకటేశ్వర్‌రావు, అరుణ, జేవీఓలు ఖాన్, సాయికృష్ణ, శ్రీను, పాడి రైతులు బిగణ, బోడా భీక్యా,బాలు పాల్గొన్నారు.

పేదలకు షరతుల్లేకుండా ఇండ్లు ఇవ్వాలని వినతి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

గృహలక్ష్మి పథకం ద్వారా నిరుపేదలందరికీ షరతులు లేకుండా ఇండ్లు ఇవ్వాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ డిమాండ్ చేశారు. గృహలక్ష్మి పథకం దరఖాస్తు గడువు పొడిగించాలని కోరుతూ బుధవారం ఆ పార్టీ అధ్వర్యంలో కలెక్టరేట్‌లో వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్‌కుమార్, పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షులు చంద్రకళ, ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా రాంజీ,వీరబాబు, శ్రీకాంత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా రాంజీ పిలుపునిచ్చారు. బుధవారం సూర్యాపేట జిల్లాకేంద్రంలోని ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యాలయం విక్రమ్ భవన్‌లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి వీరబాబు, జిల్లా నాయకులు జీవన్, రమేష్,పద్మ,శ్రీకాంత్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ సభ్యత్వ నమోదు

నవతెలంగాణ-పెద్దవూర

ఎస్ఎఫ్ఐ నాగార్జునసాగర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పెద్దవూర జెడ్పీహెచ్ఎస్‌లో బుధవారంసభ్యత్వ నమోదు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్‌కార్యదర్శి కోరే రమేశ్,టీఎస్‌యూటీఎఫ్ డిండి మండల అధ్యక్షులు రామారావు, ఉపాధ్యక్షురాలు సుజాత, ప్రధాన కార్యదర్శి పవన్, నారోజు, సీనియర్ నాయకులు సత్యనారాయణ, పరంగి, భద్రావతి, సారిక, ఉమాదేవి పాల్గొన్నారు.

నేడు బస్సు పాస్‌మేళా

నవతెలంగాణ-మర్రిగూడ

మండలకేంద్రంలోని బస్టాండ్ వద్ద టీఎస్ఆర్టీసీ నల్లగొండ డిపో వారి ఆధ్వర్యంలో నేడు వికలాంగులకు బస్సు పాస్‌మేళా కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు మర్రిగూడ సర్పంచ్ నల్ల యాదయ్య బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మర్రిగూడ గ్రామంలోని రూ.3000 పింఛన్ పొందుతున్న వికలాంగులు తమ సదరం సర్టిఫికెట్లు చిన్నది, పెద్దది రెండు జిరాక్స్,ఆధార్ కార్డు జిరాక్స్,ఒక ఫొటో తీసుకోని ఉదయం 8 గంటలకు బస్టాండ్ వద్దకు రావాలని కోరారు.

తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్

తల్లిపాలు అన్నింటికన్నా శ్రేయస్కరమని, పుట్టిన గంటలోపు బిడ్డకు తల్లిపాలు పట్టించాలని సూపర్వైజర్లు నాగమణి, విజయ లక్ష్మి,యాదమ్మ లు అన్నారు. బుదవారం మండలంలోని రంగూండ్ల,నెల్లికల్,రాజవరం గ్రామాలలోని అంగన్వాడీ కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆంగోతు నీలావతి కోటియానాయక్,ప్రధానోపాధ్యాయురాలు గిర్వానే,ఉపాధ్యాయులు శ్రీదేవి, బిందు, నర్సయ్య, అంగన్‌వాడీ టీచర్లు శ్రీదేవి, లక్ష్మి, జయశ్రీ బంగారి,నాగమ్మ, వినోజ, మంగమ్మ,ఆశావర్కర్లు చంద్రకళ,లలిత,మల్లేశ్వరి ,లింగమ్మ పాల్గొన్నారు.

జీపీ కార్మికులకు రూ.20వేల ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-మునుగోడు

మునుగోడు మండల కేంద్రంలో 35 రోజులుగా గ్రామపంచాయతీ కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిరాహార దీక్ష చేస్తుండడంతో బుధవారం మునుగోడు మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి 20 వేల ఆర్థిక సహాయం ను అందజేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బూడిద లింగయ్య , మాజీ కో ఆప్షన్ నెంబర్ ఎండి అన్వర్ , పాల్వాయి జితేందర్ రెడ్డి , మేకల ప్రమోద్ రెడ్డి , పందుల సంపత్ , బీసం గంగరాజు , గ్రామపంచాయతీ కార్మికులు రెడ్డిమల్ల యాదగిరి , జీడిమడ్ల దశరథ , పెద్దమ్మ , ఎర్ర అరుణ , అండాలు , సంపూర్ణ , లలిత పాల్గొన్నారు.

11న రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

నవతెలంగాణ-ఆత్మకూర్ఎస్

రైతాంగ సమస్యలు పరిష్కరించాలని ఈనెల 11న హైదరాబాదులో కిసాన్ సంయుక్త మోర్చా ఆధ్వర్యంలో సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని అఖిలభారత రైతుకూలీ సంఘం డివిజన్ ప్రధాన కార్యదర్శి అలుగుబెల్లి వెంకట్‌రెడ్డి కోరారు. మండలకేంద్రంలో బుధవారం నిర్వహించిన ఆ సంఘం ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు పోరెండ్ల దశరథ, దేగల వెంకటకృష్ణ, జిలేరు, మైబెల్లి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే, సర్పంచ్ పై ఆరోపణలు నిజం కాదు

నవతెలంగాణ- ఆలేరురూరల్

కాంగ్రెస్ నాయకులు స్వార్థ రాజకీయాల కోసం దళిత బంధు కోసం ఎమ్మెల్యే , సర్పంచ్ డబ్బులు వసూలు చేశారని ఆరోపించడంలో నిజం లేదని ఎస్సీ సెల్ జిల్లా నాయకులు గ్యాదపాక మధు, పాల సెంటర్ చైర్మన్ దార సురేష్ మండిపడ్డారు. బుధవారం మండలంలోని కొల్లూరు గ్రామంలో కేసీఆర్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆత్మకూరు మండలం మోరిపిరాల గ్రామంలో దళిత బంధు మంజూరు యూనిట్ల ఏర్పాటు కోసం ఎవరికి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని అన్నారు. ప్రభుత్వం అందించిన దళిత బంధు తో ట్రాక్టర్లు కార్లు జెసిబి లు కొనుగోలు చేసుకుని జీవనం సాగిస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా తప్పుడు మాటలు కాంగ్రెస్ వాళ్లు మాట్లాడకూడదని నిన్న మొన్నటిదాకా మాట్లాడిన మాటలను వెనక్కి తీసుకోవాలన్నారు లేదంటే రానున్న ఎన్నికల్లో వారికి తగిన బుద్ధి చెప్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జనగాం వెంకట పాపిరెడ్డి, మండల వైసిపి గాజుల లావణ్య వెంకటేష్, పాల సెంటర్ డైరెక్టర్ గంగరాజు రామకృష్ణ, పార్టీ సీనియర్ నాయకులు గాజుల చంద్రయ్య ,సందీప్, ఉమా మహేశ్వర్, శంకర్ ,ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలి

నవ తెలంగాణ-మోత్కూరు

రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని యూత్ కాంగ్రెస్ మోత్కూరు మండల అధ్యక్షుడు కారుపోతుల వెంకన్నగౌడ్ కోరారు. యూత్ కాంగ్రెస్ 63వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బుధవారం మోత్కూరులో యూత్ కాంగ్రెస్ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను, ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలుచేయకుండా మోసగిస్తున్న తీరును ప్రజలకు వివరించాలన్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని, రాష్ట్రంలో అధికారంతో పాటు రాహుల్ ను ప్రధానిని చేసే వరకు లక్ష్యంతో పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పర్రెపాటి యుగంధర్, పన్నాల శ్రీనివాస్ రెడ్డి, జినుకల కనకయ్య, గడ్డం లక్ష్మయ్య, బందెల రవి, అవిశెట్టి కిరణ్, ఎండి.సమీర్, నిమ్మల శ్రీనివాస్, బుశిపాక రమేష్, మెంట సురేష్, దామరోజుసోమలింగాచారి, ఏరసానిపల్లి సందీప్, జంగ సైదులు, వర్రె మధు, సురేష్, యాదగిరి, సాయి, రాహుల్, రాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు. .

గ్రామ కార్యదర్శిని నియమించాలి

నవతెలంగాణ- వలిగొండ రూరల్

మండల పరిధిలోని పులిగిల్ల గ్రామ పంచాయతీలో గత మూడు నెలలుగా గ్రామ కార్యదర్శి లేకపోవడంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నామని మీడియాతో వాపోయారు.ఈ విషయాన్ని గ్రామ సర్పంచ్ తో మాట్లాడగా చాలా రోజులుగా గ్రామ పంచాయతీకి కార్యదర్శి నియమించమని పై అధికారులను కోరామని అయినను ఇప్పటివరకు గ్రామపంచాయతీకి కార్యదర్శిని నియమించలేదని వెంటనే పై అధికారులు, ప్రభుత్వం స్పందించి గ్రామానికి కార్యదర్శిని నియమించాలని కోరారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

నవతెలంగాణ- ఆలేరుటౌన్

పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగామ ఉపేందర్ రెడ్డి అన్నారు. ఆలేరు పట్టణంలో బుధవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బవి తరాలు ఆరోగ్యంగా జీవించాలంటే పర్యావరణాన్ని కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్. పద్మా వెంకటస్వామి , కౌన్సిలర్ సునీత,వి. ఉప్పలయ్య, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

మరుగుదొడ్లు లేక ఇబ్బంది పడుతున్న వెల్లంకి విద్యార్థులు..

నవతెలంగాణ- రామన్నపేట

మండలంలోని వెల్లంకి ప్రాథమిక పాఠశాల లోని విద్యార్థులు, ఉపాధ్యాయులు మరుగుదొడ్లు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి నకిరేకంటి గణేష్ ఆరోపించారు. బుధవారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో నెలకొన్న మరుగుదొడ్డి ఇబ్బందులను పాఠశాల ప్రధానోపాధ్యాన్ని కలిసి వినతి పత్రం అందజేశా రు. అనంతరం ఆయన మాట్లాడుతూ అద్భుతమైన అభివృద్ధిని కనివిని ఎరగని రీతిలో చేస్తున్నామని గతంలో ఎవ్వరూ చేయలేదని గొప్పలు చెప్పుకుంటున్న పాలకులు ప్రాథమిక పాఠశాలలో కనీస వసతులు లేక విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్న పాలకులకు పట్టదని అని ఆయన ప్రశ్నించారు. పాఠశాలలో ఉన్న మరుగుదొడ్లను మరమ్మతుల పేరుతో కూల్చేసారని, యుద్ధ ప్రాతిపదికన నిర్మించాల్సిన మరుగుదొడ్లను నిర్మించకపోవడం మూలంగా ఇబ్బందులు తలెత్తుతున్నాయని, బస్తాలు అడ్డం కట్టుకొని పని కానించాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఈ కార్యక్రమంలో కుర్మా మహేందర్, కాకి శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఆకుతోటబాయితండాలో హరితహారం మొక్కలు తొలగింపు

- ఫిర్యాదు చేసిన గ్రామస్తులు

నవతెలంగాణ- భువనగిరిరూరల్



మండలంలోని ఆకుతోట బాయి తండాగ్రామంలో పనిచేస్తున్న అంగన్వాడీ టీచర్ ప్రచారం కార్యక్రమంలో భాగంగా నాటిన హరితహారం మొక్కలను తొలగించారు. నాటిన మొక్కలను తీసివేసి చెత్తకుప్పలో పడి వేయడం గమనార్హం. ఈ విషయంపై గ్రామస్తులు భువనగిరి ఎంపీడీవోకు ఫిర్యాదు చేశారు.హరితహారం కార్యక్రమం లో నాటిలో మొక్కలను (పీకి) తొలగించి వేయడం పై సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. మొక్కలు ఉన్నది సర్వే నెంబర్ 172 ప్రభుత్వ భూమిలోని గ్రామంలో ఉన్న సీసీ రోడ్డు పక్కనే కాండ్లకుంటతండా నుంచి సూరెపల్లి గ్రామ వైపు పోయే రోడ్డు మార్గంలో ఉన్నట్లు పలువురు గ్రామస్తులు తెలిపారు. ఈ సంఘటనపై పంచాయతీ కార్యదర్శి ఫోన్ ద్వారా భువనగిరి ఎంపీడీఓ గుత్తా నరేందర్ రెడ్డికి ఫిర్యాదు చేయడంతో సోమవారం ఉదయం ఎంపీడీఓ గుత్తా నరేందర్ రెడ్డి, ఆకుతోటబావితండ గ్రామ పంచాయతీ కార్యదర్శి సంఘటనా ప్రదేశానికి వెళ్లి పరిశీలించారు. అనంతరం గ్రామ పంచాయతీ ద్వారా సంబందిత కుటుంబ సభ్యులకు నోటీష్ ఇవ్వడంతో తీసుకోవడానికి నిరాకరించినట్టు పంచాయతీ కార్యదర్శి తెలిపారు. దీంతో పై అధికారుల సూచనల మేరకు నోటీస్‌ను సంబందిత బాధిత కుటుంబ సభ్యుల ఇంటిపై అతికించినట్టు తెలిపారు. పై అధికారుల సూచనల మేరకు చర్యలు తీసుకోనున్నట్టు పంచాయతీ అధికారులు తెలిపారు.

గృహలక్ష్మి పథకం ఆన్‌లైన్‌లోనా.. ఆఫ్‌లైన్‌లోనా

- ప్రజలకు అవగాహన కల్పించని నాయకులు, అధికారులు
- దరఖాస్తు ఏ విధంగా చేయాలో స్పష్టత ఇవ్వని అధికారులు

నవతెలంగాణ-ఆలేరురూరల్



గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకోవడం ఆన్‌లైన్‌లోనా.. ఆఫ్‌లైన్‌లోనా అని ప్రజలు తికమక పడుతున్నారు. అధికారులు, నాయకులు ప్రజలకు సరైన అవగాహన కల్పించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంమండలంలోని పలు గ్రామాలలో ఇంటి స్థలం ఉన్నవారు గృహలక్ష్మి పథకంకు అర్హులని ప్రకటించినప్పటికీ దరఖాస్తు చేసుకోవడానికి మహిళ లేదా వితంతువు అయి ఉండాలని నిర్ణయం ఉంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నప్పటికీ గృహలక్ష్మి పథకం కింద అప్లికేషన్ చేసుకుందామని మహిళలు మీసేవ కేంద్రాల వద్దకు చేరుకోగానే అక్కడ అధిక జనాలు కిటకిటలాడుతూ కనిపించారు. కుల ,ఆదాయ ధ్రువీకరణ పత్రాలు బయటికి రావాలంటే కనీసం 8 రోజులు పడుతుంది. ప్రభుత్వం మాత్రం రెండు రోజుల సమయం ఇవ్వడంతో ఆన్‌లైన్‌లో అప్లై చేసుకోవడానికి సమయం ఎప్పుడు వస్తుందో అని లబ్దిదారులు ఇబ్బందులు పడవలసిన పరిస్థితి నెలకొంది పలు సంఘాలు సమయాన్ని పొడిగించవలసిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారుగత నెలలో బీసీ కుల వృత్తుల వారికి లక్ష రూపాయల పథకం ప్రభుత్వం ప్రకటించినప్పటికీ ప్రతి గ్రామం నుండి 30 నుండి 40 దరఖాస్తులు తీసుకున్నారు. వాటికి సంబంధించిన డబ్బులు రాకముందే గృహలక్ష్మి పథకం కింద దరఖాస్తు చేసుకోవాలని సమాచారం ఇవ్వడంతో ప్రభుత్వ పథకాలపై అవగాహన లేని ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు మీసేవ కేంద్రాల వద్దకు వచ్చి దరఖాస్తు ఏ విధంగా చేయాలో ఎక్కడ ఇవ్వాలో స్పష్టత తెలియని నాన్న ఇబ్బందులకు గురవుతున్నారు మూడు రోజులలో కావలసిన డాక్యుమెంట్లు ఎలా సమకూర్చాలో తెలవక చర్చలు అక్కడక్కడ జరుగుతున్నాయి సోషల్ మీడియాలో చూసి దరఖాస్తు ప్రక్రియ పై మీ సేవలో అప్లై చేసుకోవడానికి ప్రజలు మీ సేవల చుట్టూ పరుగులు తీస్తున్నారు.

నిరంతర ప్రక్రియ గా కొనసాగాలి

నిరంతర ప్రక్రియ గా గృహలక్ష్మి పథకం కొనసాగాలని అంతర్జాతీయ మానవ హక్కుల కమీషన్ జిల్లా ప్రదానకార్యదర్శి పటేల్ వంశీ రెడ్డి అన్నారు. పేదలకు ప్రభుత్వ పతకాలు అమలు చేసే విషయంలో ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ప్రజలను ఇబ్బంది పెట్టే విధంగా ఎలాంటి చర్యలు తీసుకోవద్దన్నారు. ప్రజలకు అవగాహన కల్పించేందుకు వార్డుల వారీగా ఏర్పాటు చేయాలని కోరారు.

కేసీఆర్ ఎన్నికల స్టంట్ పథకాలను గమనిస్తున్న ప్రజలు

- రమేష్ కుటుంబానికి రూ.25 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి
- టీపీసీసీ ఉపాధ్యక్షుడు కిరణ్ కుమార్ రెడ్డి

నవ తెలంగాణ-మోత్కూరు



తొమ్మిదేళ్ల పాలనలో ప్రజలను పట్టించుకోకుండా, ఇచ్చిన హామీలు అమలు చేయని సీఎం కేసీఆర్ ఎన్నికలు సమీపిస్తుండటంతో హడావుడిగా ప్రకటిస్తున్న ఎన్నికల స్టంట్ పథకాలను ప్రజలు గమనిస్తున్నారని టీపీసీసీ ఉపాధ్యక్షుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని గాంధీనగర్‌దళితబంధుకు ఎంపిక చేయలేదన్న మనస్థాపంతో ఆత్మహత్య చేసుకున్న కూరెళ్ల రమేష్ భౌతికకాయాన్ని బుధవారం ఆయన సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఆయన పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ దళితబంధు పథకంలో ఎన్నో అవకతవకలు జరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, లబ్ధిదారుల ఎంపికలో రాజకీయ జోక్యంపెరిగిపోవడంతో తమకు ఇస్తరో ఇవ్వరోనని దళితులు ఆందోళనకు గురవుతున్నారని, అలాంటి ఆందోళనతోనే నిరుపేద దళితుడు రమేష్ ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వం అధికారులద్వారానే లబ్ధిదారులను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. రమేష్ ఆత్మహత్యకు ప్రభుత్వమే బాధ్యత వహిస్తూ ఆ కుటుంబానికి రూ.25 లక్షల ఎక్స్ గ్రేషియా, కుమారునికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు పర్రెపాటి యుగంధర్, జిల్లా నాయకులు అవిశెట్టిఅవిలిమల్లు, పైళ్ల నర్సిరెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చేడె మహేందర్, మండల అధ్యక్షుడు కారుపోతుల వెంకన్న, నాయకులు పట్టూరి అంజయ్య, గడ్డం లక్ష్మయ్య, ఎం. సురేష్ చారి, జినుకల కనకయ్య, ఉయ్యాల అంజయ్య, ఎండి.సమీర్, మెంట నర్సింహ, బుశిపాక రమేష్, ఎ.సందీప్, బందెల రవి, గుండు రాజేష్ యాదగిరి, మధు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

చెత్తబుట్టలు పంపిణీ

నవతెలంగాణ -ఆలేరురూరల్

మండలంలోని కొలనుపాక గ్రామంలో యూత్ కాంగ్రెస్ 63వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెడ్పీహెచ్ఎస్‌కు ఐదు చెత్తబుట్టలను యువజన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు బండపల్లి మహేష్ బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు చీర బోయిన మధు, ఉదరి శ్రీకాంత్ ,యాట శ్రీకాంత్, శ్రీధర్, మధు, భరత్, కుమార్, రమేష్ ,నవీన్ ,సాయి ,వెంకటేష్, నవీన్ ,కనకరాజు, ప్రదీప్ రవి తదితరులు పాల్గొన్నారు .

ట్రిపుల్ఆర్ అలైన్‌మెంట్ మార్చాలని ఢిల్లీకి

నవ తెలంగాణ -భువనగిరి రూరల్

రీజనల్ రింగ్ రోడ్డు అలైన్మెంట్ మార్చాలని కేంద్ర మంత్రుల దృష్టి తీసికెళ్లాడానికి రీజినల్ రింగ్ రోడ్డు బాధితులను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణ రెడ్డి ఢిల్లీకి వెళ్లి మంత్రులను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న, సన్నకారు రైతుల భూముల్లోంచి ట్రిపుల్ ఆర్ నిర్మాణం చేస్తే వ్యవసాయమే జీవనాధారంగా బతుకుతున్న రైతులు రోడ్డునా పడే అవకాశాలు ఉన్నాయని,కొంతమంది స్వార్థ ప్రయోజనాల దృష్ట్యా లో పెట్టుకుని రైతుల భూముల్లోంచి ట్రిపుల్ ఆర్ రోడ్డు అలైన్మెంట్ మార్చారాని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు పాండు ,మధుసూదన్ రెడ్డి ,అనిల్, అవుశేటి పాండు యాదవ్, బోయపల్లి మల్లారెడ్డి, యాదిరెడ్డి, వైకుంటం, నరేందర్ రెడ్డి, నాగయ్య పాల్గొన్నారు.

ఘనంగా వైస్ ఎంపీపీ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ- రామన్నపేట

స్థానిక మండల ప్రజాపరిషత్ వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్ జన్మదిన వేడుకలను బుధవారం మండల కేంద్రంలో సన్నిహితుల మధ్య ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, సూర్య ప్రభంజనం ఎడిటర్ ఎటెల్లి శ్రీనివాస్, ప్రెస్ క్లబ్ మాజీ మండల అధ్యక్షులు కొండ మల్లేష్ గౌడ్, బీఆర్ఎస్ మండల నాయకులు గోదాసు పృథ్వీరాజ్, పార్టీ మండల నాయకులు యదాసు యాదయ్య బీఎస్పీ మండల అధ్యక్షులు మేడి సంతోష్ కుమార్, ఇస్కిల్ల మాజీ సర్పంచ్ గన్నెబోయిన విజయభాస్కర్, నీర్నేముల మాజీ సర్పంచ్ బోయిని ఆనంద్, సిపిఎం నీర్నేముల గ్రామ శాఖ కార్యదర్శి బండ జగన్మోహన్ రెడ్డి, మునిపంపుల విద్యా కమిటీ చైర్మన్ ఏలూరు రవి, టౌన్ వార్డు సభ్యులు గాదె నరేందర్, తదితరులు శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సన్నిహితులు మేడి ముకుంద, వేముల సైదులు, నకిరేకంటి నరసింహ, గంటేపాక శివ, గూనిరాజు, సతీష్, మేకల జలంధర్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం

నవ తెలంగాణ -ఆలేరుటౌన్

రేషన్ డీలర్స్ కమిషన్ క్వింటలుకు 70రూపాయలు నుండి 140కి పెంచాలని, రేషన్ డీలర్స్ కి హెల్త్ కార్డు లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించడంతో ,
ఆలేరు పట్టణంలో బుధవారం ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో సివిల్ సప్లై గోదాం వద్ద పాలాభిషేకం నిర్వహించారు. రేషన్ డీలర్స్ చనిపోతే వారి స్థానం లో, కుటుంబ సభ్యులకు డీలర్ షిప్ ఇవ్వాలని నిర్ణయం తీసుకుందని, నిర్ణయల పట్ల రేషన్ డీలర్స్ హార్ష%శీ% వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుల శంకర్, మండలం అధ్యక్షులు రోషయ్య డీలర్స్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

యాదవుల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కృషి

నవతెలంగాణ-చండూరు

యాదవుల ఆర్థిక అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం తగిన కృషి చేస్తుందని ఎంపీపీ పల్లె కళ్యాణి అన్నారు. బుధవారం గట్టుప్పల్ లో 11 యూనిట్ల గొర్రెలను ఆమె పంపిణీ చేసి మాట్లాడారు. ప్రభుత్వ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి వెంకటేశం, వెటర్నరీ డాక్టర్ బాలకృష్ణ, తెరట్పల్లి ఎం పిటిసి గొరిగె సత్తయ్య, సర్పంచు ఈడెం రోజా, బీర్ఎస్ నాయకులు కైలాసం, కడెం సత్తయ్య లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్త జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-చిట్యాలటౌన్

బీఆర్ఎస్ సోషల్ మీడియా మండల అధ్యక్షులు ఆవుల ఆనంద్ యాదవ్ పుట్టినరోజు వేడుకలు బుధవారం నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తో కలిసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటి రెడ్డి చిన్న వెంకట్ రెడ్డి, సింగల్ విండో వైస్ చైర్మన్ మెండే సైదులు,గ్రంధాలయం చైర్మన్ దాసరి నర్సింహా, సింగల్ విండో డైరెక్టర్ జగిని బిక్షం రెడ్డి, జిట్టా చంద్రకాంత్, గంట శ్రీనివాస్ రెడ్డి ,యూత్ అధ్యక్షులు చిత్రగంటి ప్రవీణ్,గండమల్ల శంకర్, జిట్టా శేఖర్, మొహమ్మద్ యాసిన్, యూవ చైతన్య యూత్ సభ్యులు పాశం నవీన్, ఉడుగు నరేందర్,అక్కెనపల్లి నవీన్, పోకూరి జగన్ పాల్గొన్నారు.

ఘనంగా కోమటిరెడ్డి లక్ష్మి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-చండూరు

మునుగోడు మాజీ ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సతీమణి, కోమటి రెడ్డి సుశీలమ్మ పౌండేషన్ చైర్మన్ శ్రీమతి కోమటి రెడ్డి లక్ష్మి జన్మ దిన వేడుకలు బిజెపి పార్టీ, చండూరు మండల అధ్యక్షుడు కొరిమి ఓంకారం అధ్యక్షతన కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. అనంతరం చౌరస్తాలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ లు పల్లె వెంకన్న, వనజ విష్ణువర్ధన్ రెడ్డి, సర్పంచ్ లు మేకల వెంకన్న, సాపిడి రాములు,అబ్బనబోయిన లింగయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకన్న, కౌన్సిలర్లు గుంటి వెంకటేశం, అనంత మంగమ్మ గిరిధర్, పట్టణ అధ్యక్షుడు అన్నేపర్తి యాదగిరి, కొత్త పాటి సతీష్ కోడి శ్రీనివాసులు, గంట సత్యం, భూత రాజ్ ఆంజనేయులు పాల్గొన్నారు.

గృహలక్ష్మి దరఖాస్తు గడువు పెంచాలి

నవతెలంగాణ-నార్కట్పల్లి

గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు ఈ నెల 10 వ తేది వరకు ప్రభుత్వం ప్రకటించిందని, గడువు తేదీని మరో 15 రోజులు పొడిగించాలని వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . బుధవారం మండల కేంద్రంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గృహలక్ష్మి దరఖాస్తు గడువు 10వ తేది తో మూడు రోజులు మాత్రమే గడువు ఇవ్వడంతో లబ్దిదారులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, దరఖాస్తుకు ధ్రువీకరణ పత్రాలు జత చేయడంతో సమకూర్చుకోవడానికి సమయం పడుతుందని, ఈ నెల చివరి వరకు దరఖాస్తు గడువును పెంచాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లబ్ధిదారుల ఎంపిక గ్రామపంచాయతీ ద్వారా పారదర్శకంగా నిర్వహించాలని అర్హులైన ప్రతి ఒక్కరికి గృహలక్ష్మి పథకం వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మాజీ మండల కార్యదర్శి గాలి నరసింహ, కొప్పు శ్రవణ్ ,దండు రవి, అశోక్, శివ తదితరులు పాల్గొన్నారు.

ఎంజీయూ విభాగాల నూతన అధిపతుల నియామకం

నవతెలంగాణ-నార్కట్పల్లి

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం విభాగాల నూతన అధిపతుల నియామకం చేస్తూ రిజిస్టర్ ఆచార్య తుమ్మ కృష్ణారావు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.విశ్వవిద్యాలయంలోని బిజినెస్ మేనేజ్మెంట్ విభాగంలో ఆచార్య బి సరిత స్థానంలో నూతన బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ గా డాక్టర్ మిరియాల రమేష్ ను నియమించారు. అలానే కామర్స్ విభాగంలో బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ గా పాలకమండలి సభ్యురాలు డాక్టర్ కౌతా శ్రీదేవిని కొనసాగిస్తూ రిజిస్ట్రార్ ఉత్తర్వులు జారీ చేశారు.ఇంజనీరింగ్ కళాశాలలోని ఈసీఈ విభాగ అధిపతిగా ఏ అవినాష్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. తమ సహచర అధ్యాపకుల నియామకం పట్ల కళాశాలల ప్రిన్సిపాల్, అధ్యాపకులు బోధనేతర సిబ్బంది వారికి శుభాకాంక్షలు తెలిపారు.

ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతులు నిల్

నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్

విద్యా సంవత్సరం ప్రారంభమై సుమారు రెండు నెలలు కావొస్తున్నా పాఠశాలల విద్యార్థులకు పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు,యూనిఫామ్స్ అందించలేదని ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు నల్లబెల్లి జగదీష్ విమర్శించారు.ఈ విషయమై ఆ సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.పాఠశాలల్లో స్వీపర్,అటెండర్,పారిశుధ్య కార్మికులు లేకపోవడంతో పాఠశాలలు అపరిశుభ్రంగా మారాయన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు చెరుకుపల్లి గోపి,బి.మనోజ్, సంపత్, శివ తదితరులు పాల్గొన్నారు.

హమాలీ కూతురు ఎస్సైగా ఎంపిక

నవతెలంగాణ-నార్కట్పల్లి



మండలంలోని అమ్మనబోలు గ్రామానికి చెందిన హమాలీ పని చేసుకుంటూ ఖమ్మం జిల్లాకు వలస వెళ్లిన మిడిదొడ్డి రాజయ్య కూతురు మిడిదొడ్డి మనిషా మహిళల ఓపెన్ కేటగిరీలో 400 మార్కులకు గాను 245 మార్కులు సాధించి తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన పోలీస్ నియామక ఫలితాలలో సివిల్ ఎస్సైగా ఎంపికైంది. తండ్రి హమాలీ పని చేస్తుండగా తల్లి ఇండ్లలో రోజువారి కూలిగా పనిచేస్తూ జీవన సాగిస్తుంటారు. వీరి కష్టాన్ని గుర్తించిన మనిషా చిన్నతనం నుంచే చదువులో రాణించాలని జీవితంలో తనకంటూ ఒక లక్ష్యం ఉండాలని సమాజానికి ఆదర్శంగా ఉండాలని కోరుకుంటూ ఎన్ సి సి విభాగంలో శిక్షణ పొంది నిజాం కళాశాలలో పీజీ ఎం కామ్ చదువుతూ ఎస్సై పోటీ పరీక్షలకు సిద్ధమై విజయం సాధించింది. ఈ సందర్భంగా మనిషా మాట్లాడుతూ తాను చదువుకోవడానికి తల్లిదండ్రులు నిత్యం కష్టపడ్డారని వారి కష్టాన్ని వృధా కాకుండా తనకంటూ ప్రత్యేక స్థానాన్ని దక్కించుకోవడమే తమ లక్ష్యం అని పేర్కొన్నారు . అమ్మాయిలు ఉంటే కేవలం వంటింటికి పరిమితం కావడం కాదని తమకంటూ ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకొని ఆ దిశగా కృషియాలని సూచించారు. పదవ తరగతిలో 9.3 జిపిఏ తో పాసై ఇంటర్మీడియట్ వరంగల్ తెలంగాణ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల లో సిఇసి విభాగంలో 949 మార్కులు సాధించి డిగ్రీ హైదరాబాద్ ఉమెన్స్ కోటి కాలేజీలో బీకాం పూర్తి చేసినట్లు చెప్పారు. ప్రస్తుతం వచ్చిన ఎస్ఐ ఉద్యోగంతోనే సరిపెట్టుకోకుండా గ్రూప్ వన్ పరీక్షల్లో సైతం రాణిస్తానని ధీమా వ్యక్తం చేశారు.

ఎమ్మెల్యేకు సన్మానం

నవతెలంగాణ-దేవరకొండ

రేషన్ డీలర్లు చిరకాలంగా ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించిన సందర్భంగా బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ను రేషన్ డీలర్లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూరేషన్ డీలర్లకు చెల్లించే కమిషన్ ను క్వింటాల్ కు 70 రూపాయల నుంచి 140 రూపాయలకు పెంచుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమన్నారు. అన్నారు. డీలర్లకు ఆరోగ్య భీమా సదుపాయం, ఆరోగ్య శ్రీ కార్డుల జారీకి ఆమోదం, అంత్యక్రియల ఖర్చుల చెల్లింపు వంటి వివిధ డిమాండ్లకు ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్లు గన్నెబొయిన మల్లేష్యాదవ్,గోగికర్ సురేష్,గుర్రం నిరంజన్,శ్రీనివాస్,శంకర్నాయక్,తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు పేద ప్రజలకు ఆసరా

నవతెలంగాణ-దేవరకొండ

కల్యాణలక్ష్మి షాదీముబారక్ పథకాలు పేద ప్రజలకు ఆసరా అని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చింతపల్లి మండలానికి చెందిన 140మందికి రూ.1.40కోట్ల కల్యాణలక్ష్మి చెక్కులను,చీరలను ఎమ్మెల్యే లబ్దిదారులకు అందజేసి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కంకణాల ప్రవీణవెంకట్రెడ్డి, దొంతం చంద్రశేఖర్రెడ్డి,రైతుబంధు మండలఅధ్యక్షుడు ఉజ్జిని విద్యాసాగర్ రావు,సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు గున్రెడ్డి శ్రీనివాస్రెడ్డి, ఉజ్జిని నరేందర్రావు,దళితబంధు జిల్లా సభ్యులు మాస భాస్కర్,వింజమూరి రవి, ఎంపీటీసీ శ్వేతా,కుంభం శ్రీశైలం, దండెకార్ లలితమోహన్,ఉడత అక్రమ్యాదవ్,కొండూరు శ్రీనివాస్,పొగాకు శ్రీశైలం,బాదేపల్లి పులిరాజుగౌడ్,బొడ్డుపల్లి కృష్ణ,శిమర్ల శ్రీను పాల్గొన్నారు.

12వరకు దరఖాస్తులు స్వీకరిస్తాం

నవతెలంగాణ-పాలకవీడు

మండలంలో గృహలక్ష్మి పథకానికి అర్హులైన వారు ఈనెల 12వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తహసీల్దార్ శ్రీదేవి తెలిపారు.బుధవారం ఆమె స్వయంగా కొన్ని దరఖాస్తులను స్వీకరించారు.తదుపరి గృహనిర్మాణ స్థలపరిశీలనకు తామే వస్తామన్నారు.కార్యాలయంలో తొలి రోజు 40కు పైగా దరఖాస్తులు వచ్చాయన్నారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులను గుర్తిస్తామని, మధ్యవర్తులను, దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు.

బాధ్యతతో చదివి హక్కులకై పోరాడాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

బాధ్యతతో చదివి హక్కులకై పోరాడాలని ఆదివాస అధికార రాష్ట్రీయ మంచ్ కేంద్ర నాయకులు రవినాయక్ అన్నారు.అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవ సందర్భంగా మండలంలోని అవంతిపురం గిరిజన బాలుర గురుకుల పాఠశాలలో జరిగిన సెమినార్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆదివాసి విద్యార్థులందరూ బాధ్యతాయుతంగా చదివి పాలకులు నిర్లక్ష్యం చేస్తున్న హక్కుల సాధన కోసం జరిగే ఉద్యమాలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈరోజు భారతదేశంలో గిరిజన రిజర్వేషన్లపై దాడి, గిరిజన తెగల మధ్య దాడులు పాలకులు ప్రోత్సహిస్తూ తెగల మధ్య చిచ్చురాజేస్తున్నారని పేర్కొన్నారు.గురుకుల ప్రిన్సిపాల్ సుధాకర్ మాట్లాడుతూ గిరిజన విద్యార్థులందరూ విద్యను బాగా అభ్యసించి ఉన్నత స్థానాలు చేరుకోవాలని కోరారు. ఈ సంవత్సరం గురుకుల కళాశాలలో 8 ఐఐటి సీట్లు వచ్చాయని అదే స్ఫూర్తితో విద్యార్థులతో బాగా కష్టపడి చదవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ముజుబుద్దీన్, సక్రునాయక్,మంగానాయక్, రవినాయక్, ఉపేందర్,రవికిరణ్, నాగయ్య, రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు

నవతెలంగాణ -నకిరేకల్

యూత్ కాంగ్రెస్ 63వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని నియోజకవర్గ అధ్యక్షుడు గుండా జలంధర్ రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు వేదాసు శ్రీధర్, డాక్టర్ నలగాటి ప్రసన్న రాజ్ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

మీసేవ నెట్సెంటర్లో బారులు తీరిన జనం

నవతెలంగాణ-చండూరు

తెలంగాణ ప్రభుత్వం గృహలక్ష్మి పథకానికి దరఖాస్తులు చేసుకోమని చెప్పడంతో ఎక్కువ మహిళల లబ్దిదారులు దరఖాస్తు చేసుకుంటున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పేదలకు ఇంటి నిర్మాణాలకు ఎలాంటి ఆర్థిక సహాయం చేయకపోవటంతో ప్రజలల్లో నిరాశా నెలకొన్నది. ఎట్టకేలకు ప్రభుత్వం ఖాళీ స్థలం ఉన్నవారు ఇల్లు నిర్మించుకుంటే గృహలక్ష్మి పథకం ద్వారా మూడు లక్షలు ఇస్తామని ప్రకటించడంతో ఆశావహులు దరఖాస్తు చేసుకోవటానికి మీ సేవ కేంద్రాల వద్ద, నెట్ సెంటర్ల కు పరుగులు పెడుతున్నారు. దరఖాస్తు తోపాటు కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు జాతచేయాల్సి ఉండటంతో వాటి కోసం మీ సేవా కేంద్రాల వద్ద మంగళ, బుధ, రోజుల్లో దరఖాస్తు దారులు బారులు తీరారు. ప్రభుత్వం ఇచ్చిన మూడు రోజుల గడువు రేపటితో ముగియనున్నది.ప్రభుత్వం ఇచ్చిన మూడు రోజుల గడువు సరిపోదని దరఖాస్తు చేసుకోవడానికి మరికొద్ది రోజులు గడువు పెంచాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

గృహలక్ష్మి పథకం స్కీం గడువు పెంచాలి

సీపీఐ(ఎం) మండల సహాయ కార్యదర్శి జిల్లిపోతుల ధనంజయ గౌడ్....

గృహలక్ష్మి పథకం దరఖాస్తుల స్వీకరణ గడువును పొడిగించాలని అన్నారు. 9 సంవత్సరాల నుండి కొత్త రేషన్ కార్డులు ఇవ్వకపోవడం, కులం ఆదాయం సర్టిఫికెట్స్ కోసం తహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగిన రెవెన్యూ సిబ్బంది కొరతతో సర్టిఫికెట్స్ పొందటంలో దూరమైన జాప్యం జరుగుతున్నందున దరఖాస్తుదారులకు గృహలక్ష్మి పథకం గడువును నెల రోజులు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

రెండవ ఏఎన్ఎంలు బతుకమ్మలతో నిరసన

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

రాష్ట్రంలో పనిచేస్తున్న రెండోవ ఏఎన్ఎం లను రెగ్యులర్ చేయాలని ఏఐటియుసి ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని డిఎంహెచ్ఓ కార్యాలయం ముందు బతుకమ్మలు ఆడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ గత 16 సంవత్సరాలుగా పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎం లను నేటికీ పర్మినెంట్ చేయకపోవడం విచారకరమని అన్నారు. రెండవ ఏఎన్ఎం ల బాధలు రాష్ట్ర ముఖ్యమంత్రి అర్థం చేసుకొని వెంటనే వారిని పర్మనెంట్ చేయాలని దేవేందర్ రెడ్డి కోరారు. కరోనాలో ప్రాణాలు పణంగా పెట్టి పనిచేసిన ఏఎన్ఎం ల గురించి రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కానీ రెండవ ఏఎన్ఎంలకు అది అమలుకావటం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సెకండ్ ఏఎన్ఎంల సంఘం జిల్లా నాయకులు సరళ,బి. నాగమణి, వసంత, వి. ఉమారాణి, వై. శోభా రాణీ, జే. లలిత, సులోచన,పద్మ,ఎం. పార్వతి, జీ. పుష్ప, చంద్రకళ, అండమ్మ ఏఐటీయూసీ డివిజన్ కార్యదర్శి వి. లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ హైవే 65ను విస్తరించాలి

• ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్

నవతెలంగాణ-నార్కట్పల్లి

జాతీయ రహదారి 65లో భాగంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని మల్కాపూర్ నుంచి రామాపురం వరకు ఉన్న 150 కిలోమీటర్ల మేర రహదారి నీ .మల్కాపూర్ నుండి రామాపురం ఎక్స్ రోడ్డు వరకు రోడ్డును 6 లేన్లకు విస్తరించాలని.. దీనికి కావాల్సిన భూమి కూడా అందుబాటులో ఉందని కేంద్ర మంత్రి గడ్కరీకి బుధవారం ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ కోరారు పోచంపల్లి ఎక్స్ రోడ్ వద్ద ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేయాలని విజ్ఞప్తి చేశారు జాతీయ రహదారి 65 ఏర్పాటై 11 ఏళ్లు పూర్తయిన ఆ రోడ్డు గుండా ఉన్న గ్రామాల వెంట సర్వీస్ రోడ్లు, డ్రైనేజీలు, అండర్ పాస్ లు మంజూరు కాలేద.ని . దీంతో అనేక ప్రమాదాలు జరుగుతున్నందున పోలీసులు బ్లాక్ స్పాట్ గా గుర్తించారనీ వివరించారు చౌటుప్పల్, గుండ్రంపల్లి, పెద్ద కాపర్తి, చిట్యాల, కట్టంగూర్, టేకుమట్ల, ముకుందాపురం, ఆకుపాముల, కొమరబండ ఎక్స్ రోడ్ జంక్షన్, రామాపురం ఎక్స్ రోడ్ జంక్షన్లు ఉన్నాయి అని చెప్పారు.సూర్యాపేట పట్టణంలోని పలు జంక్షన్లలో అండర్ పాస్ లు మంజూరైనా ఇంకా పనులు ప్రారంభించలేదు.. వీలైనంత త్వరగా పనులు ప్రారంభించి పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు ప్రమాదాలు జరగకుండా, ట్రాఫిక్ అంతరాయాలు లేకుండా, ప్రయాణ సమయాన్ని తగ్గించడానికి ఇప్పటికే ఉన్న 4 లైన్ల రోడ్లను 6 లేన్ రొడ్లుగా విస్తరించాలని గడ్కరీకి కోరిన ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ రాష్ట్ర రహదారులైన కొండమల్లేపల్లి - నల్గొండ , హైదరాబాద్ - నాగార్జున సాగర్ రోడ్ లను నల్గొండ వద్ద జాతీయ రహదారి -167, 565 రహదారుల మధ్య భారత్ మాల స్కీమ్ లో భాగంగా అనుసంధానం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఎన్హెచ్-163పై వంగపల్లిలో ఫ్లైఓవర్ బ్రిడ్జి ఇప్పటికే మంజూరైనా పనులు ముందుకు సాగడం లేదు.. ఆ పనులు వేగవంతం చేసేలా సంబంధిత అధికారులను ఆదేశించాలని విజ్ఞప్తి చూశారు.జాతీయ రహదారి- 167లోని సీతారామపురం, చిలుకూరు, ముకుందాపురం, నేరేడుచర్ల, అప్పన్నపేట గ్రామ రహదారులను 4 లేన్లుగా మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.